THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Forty Eight day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 20th July, 1974.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker Sri P. Ranga Reddy, in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### POLAVARAM PROJECT ON GODAVARI

820—

* 3697 Q.—Sri P.V. Ramana (Anakapalli):—Will hon. the Chief Minister be pleased to state. 8-30 a. m.

(a) whether the Government have received a memorandam dated 11-1-72 by Sri M. R. Apparao, MLA President, Polavaram Project Committee and some other Legislators, about Polavaram Project on River Godavari; and

(b) if so, the action taken thereon?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthi Naidu) deputised for the Chief Minister:—

(a) Yes, Sir. Memorandum from Sri M.R. Apparao, M.L.A. and others was received in July 1972.

(b) The Chief Engineer (Major Irrigation and Genral) has since been requested to proceed with the preliminary investigation of the construction of Polavaram Barrage Project and submit a detailed plan and estimate.

శ్రీ పి. వి. రమణ :—ప్రభుత్వమే మొత్తంగా టేకప్ చేయాలంటె సాధ్యం కాదేమోనన్న అనుమానంతో మెమోరాండంలో భూస్వాములు కోఆపరేటివ్ సొసైటీలు ఫారమ్ అయి డబ్బు సమకూర్చి మేము కూడా సహకరిస్తామని, ప్రభుత్వం కూడా సహకరించాలని సూచించారు. దానిని దృష్టిలో వుంచుకుని గవర్నమెంటు పాలసి డెసిషన్ తీసుకున్నదా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:—ఏ పాలసి డెసిషన్ తీసుకోవాలన్నా ముందు గోదావరి వాటర్ డిస్‌ప్యూట్ సెటిల్ కావాలి. ఆ ఎవార్డ్ వచ్చిన తరువాత depending upon the availability of the water taking up of new schemes will arise.

శ్రీ పి. వి. రమణ :—అది ఫైనల్‌గా తీసుకోవలసిందనుకోండి. ఇదివరకటి రామపాదసాగర్ లేకుండా పోయింది. అది అంతకన్న తక్కువ ప్రాజెక్టు,

* An asterisk before the name indicates corrections by the Member.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఎలాగూ వెడుతుంది. ఓపెన్ ఛానల్ పెట్టి దానిని, దీనిని క్లబ్ చేసి తీసుకు వెళ్లటానికి వీలు అవుతుందేమో పరిశీలిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—పోలవరం బ్యారేజ్ ప్రిలిమినరి ఇన్వెస్టిగేషన్ చేయించడానికి డివిజన్ శాంక్షన్ చేస్తున్నాము. రీసెంట్‌గా ఆర్డర్స్ ఇస్యూ చేశాము. వుయ్ ఆర్ టేకింగ్ స్టెప్స్ ఫర్ ఇన్వెస్టిగేషన్. స్టీల్ ప్లాంటుకు దీనికి ముడి పెట్టితే ఎలా ? దానికోసం దీనిని ఆపితే లాభం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ఇంతకుముందు కొంతరామమూర్తిగారు ఇన్వెస్టిగేట్ చేయించారు. రామపాదసాగర్ అని పేరు పెట్టారు. కొన్ని కారణాలవల్ల అది ఆగిపోయింది. ఇప్పుడు ఇన్వెస్టిగేట్ చేస్తామని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన పాలసి ప్రకటనకు భిన్నంగా ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. 80 పర్సెంట్ ఆఫ్ గోదావరి నీరు సముద్రంలోకి పోతున్నది. దానిని సద్వినియోగం చేసుకోటానికి ప్లాన్స్ వేస్తున్నామని, ఈ హౌస్‌లో, బయట అనేసార్లు చెప్పడం జరుగుతున్నది వాటర్ డిస్‌ప్యూట్ లేకుండానే మనకు చాలా వాటర్ రావలసి వుంది. ఒక్క రామపాదసాగరే కాదు. రెండు మూడు ప్రాజెక్టులు కట్టుకోవచ్చు. డిస్‌ప్యూట్ వున్నప్పటికీ మన షేర్ ఆఫ్ వాటర్ అంత వుంది. ఈ విషయంలో రైతాంగం కూడా సహాయం చేస్తామని అంటున్నారు. ప్రభుత్వం డిస్‌ప్యూట్ అని చూడకుండా ప్రాజెక్టు కట్టటానికి ప్లాన్స్ ప్రిపేర్ చేసి కేంద్ర ప్రభుత్వ పర్మిషన్ తీసుకోటానికి తక్షణం ప్రయత్నిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ప్రిలిమినరి ఇన్వెస్టిగేషన్ టేకప్ చేశాము. ఇప్పుడు వున్న నీరు ఎంత అనేది ప్రశ్న కాదు. మనకు వున్న వాటర్ ఉపయోగించి, రైతుల సహకారంతో చేయగానే ప్రిలిమినరి ఇన్వెస్టిగేషన్ చేయించడం జరుగుతున్నది, మేము స్వతంగా చేసుకొంటాము. నాకు వాటర్ ఎవైలిబిలిటి వుందని చెప్పినా దానికి సెంట్రల్ వాటర్ పవర్ కమీషన్ వారి క్లియరెన్స్ కావాలి అది లేకపోతే మాకు ఎవైలిబిలిటి వున్నప్పటికీ వుయ్ కెనాట్ స్టార్ట్ ది ప్రాజెక్టు. Alr.ady we have instructed the Engineers to take up prelim'nary investigations.

శ్రీ సుబ్బారావు :—ఇది చాలా ప్రధానమైన ప్రాజెక్టు. ప్రకాశంగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కోటి రూపాయలు కేటాయించి ఇన్వెస్టిగేట్ చేయించారు. అక్కడ కొన్ని భవనాలు కట్టారు ఇప్పుడు ఆ భవనాలు ఎందుకూ పనికి రాకుండా వున్నాయి. విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు నీరు సప్లయి కావడమేగాక 40 వేల ఎకరాలు సాగవుతుందని చెప్పారు. రైతులు ముందుకు వస్తున్నారు. డిస్‌ప్యూట్ సంగతి ఎలా వున్నా వెంటనే చర్య తీసుకొని కేంద్రానికి సిఫార్సు చేసే అవకాశం వున్నదా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—తీసికొనే చర్య తీసుకొంటున్నాము. ప్రిలిమినరి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నాము. సి. డబ్లియు. పి. సి. క్లియరెన్స్ వుండాలి. మైనర్ ఇరిగేషన్ అయినా కాస్త పెద్ద ఎస్టిమేషన్ వుంటే సి.డబ్లియు.పి.సి, వారి క్లియరెన్స్ కావాలి,

శ్రీ సి.వి.కె. రావు (కాకినాడ):—ప్రతి మంత్రి వచ్చినప్పుడూ ఇన్వెస్టిగేషన్ ప్రారంభం అవుతుందా? 22 సంవత్సరాల క్రితం ఈ ప్రాజెక్టు గురించి ప్రాథమికంగా తెలుపబడింది. డిస్‌ప్యూట్ అనే సాకు చెప్పి ఎగవేసే బదులు దానిని త్వరగా పరిష్కరించకూడదా? ఎగ్జిక్యూషన్‌కు ఎంతకాలం పడుతుంది?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—అప్పుడు టేకప్ చేసింది రామపాద సాగర్ ప్రాజెక్టు. దానిలో నేను ఉద్యోగం కూడా చేశాను డిస్‌ప్యూట్ వుంది. ఆర్థిక సమస్యలు వున్నాయి. వాటిని అధిగమించి చేయడానికే ముఖ్యమంత్రిగారు ఆర్డర్ వేశారు. ఇన్వెస్టిగేషన్ టేకప్ చేస్తున్నాము.

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల):—పోలవరం ప్రాజెక్టు కడితే గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు ఇవ్వటానికి, కృష్ణలో మిగిలిన నీటిని శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా రాయలసీమ కరువుప్రాంతాలకు ఇవ్వటానికి వీలుంటుందనేది వుంది. మనకు 80 పర్సంటు వాటర్ వుంటుందనుకొన్నప్పుడు డిస్‌ప్యూట్‌ను త్వరగా పరిష్కరించటానికి కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెచ్చి దీని నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటారా? డిస్‌ప్యూట్‌ను పరిష్కరించటానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—మొన్న నేను వెళ్ళి ఇరిగేషన్ అండ్ పవర్ మినిష్టర్స్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాను. పంత్‌గారితో మాట్లాడాము. ఎవార్డ్ ఇచ్చేంతవరకూ, డిస్‌ప్యూట్ సెటిల్ అయ్యేంతవరకూ వెయిట్ చేయడం కంటే న్యూ స్కీమ్స్ టేకప్ చేయడం మంచిదని, మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితో మాట్లాడాము. పాసిబిలిటి వుంటే డిస్‌ప్యూట్ లేకుండా కాంప్రొమైజింగ్ మెథడ్స్‌తో ఎవాల్వ్ చేసుకోవాలనుకున్నాము. వుయ్ ఆర్ ట్రైయ్యింగ్ ఫర్ ఇట్. కమిట్‌మెంట్ అనేది వుండకూడదు. తొందరపడి ఏదైనా చేస్తే మన కేస్ వీక్ అవుతుంది. మన ప్రయత్నం మనం చేస్తున్నాము. ప్రిలిమినరి ఇన్వెస్టిగేషన్ టేకప్ చేయడం జరిగింది. మనకు వున్న అవకాశాన్ని బట్టి తొందరగా చేయాలనే ప్రభుత్వ సంకల్పం వైట్ ఎల్ఫెంటుగా వున్న నాగార్జునసాగర్‌ను పూర్తి చేసి ఈ స్కీమును పూర్తిచేయాలని ప్రభుత్వానికి వుంది.

శ్రీ యం. నాగిరెడ్డి :—డిస్‌ప్యూట్ తేలలేదని అంటున్నారు. డిస్‌ప్యూట్ తేలలేదు కాబట్టి కట్టే పరిస్థితిలో లేమని అంటే మహారాష్ట్ర ఏ ప్రాజెక్టు కట్టటం లేదా? మధ్యప్రదేశ్ వారు ఏమీ చేయడం లేదా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు .—వారుకూడా చేయడానికి వీలులేదు. ఎవార్డ్‌కోసం చూడడం కంటే కాంప్రొమైజ్ అయి నిర్ణయించుకోవాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. వుయ్ ఆర్ ట్రైయింగ్ ఫర్ ఇట్.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం—2) :—ఒకసారి రామపాదసాగర్‌కు ఎస్టిమేషన్ తయారుచేసిన తరువాత తిరిగి ఎస్టిమేట్స్ తయారుచేయడంలో అర్థం లేదు. హౌస్‌ను కన్‌ఫ్యూజ్ చేయడానికి, ఏదో స్కీము తెస్తున్నామని ప్రజలకు

చెప్పటానికి తిరిగి ఎస్టిమేట్ చేయిస్తున్నారా ? సముద్రంలోకి పోయే 80 పర్సంట్ ఆఫ్ వాటర్‌ని ఇతర విధాల ఉపయోగించుకోటానికి ప్రభుత్వం పూనుకుంటున్నదా ? రామపాదసాగర్, పోలవరం రెండూ ఒకటే అయినప్పుడు అలా పూనుకొంటే వెంటనే ఆ స్కీమును అమలులో పెట్టటానికి ఎందుకు పూనుకోదు ? అందుచేత యిప్పుడున్న పరిస్థితులలో 80 పర్సంటు ఆఫ్ వాటర్‌ను మనము
8.40 a. m. వుపయోగించుకోడానికి హక్కు వుంది. కేంద్రము ఒప్పుకోడానికి ఏ విధమైన అభ్యంతరం పెట్టదు, అది మన వత్తిడి మీద ఆధారపడి వుంటుంది. ఆ రకంగా వత్తిడి తెచ్చి యీ ప్రాజక్టుకు కావలసిన ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— రామపాదసాగరు ప్రాజక్టు విషయములో ఎందుకు ఛేంజ్ చేయవలసి వచ్చిందంటే దానికి టెక్నికల్ ఢిఫికల్టీస్ వున్నవి. రామపాదసాగరు యిన్వెస్టిగేట్ ఆయి ఎస్టిమేట్స్ తయారు అయిన తరువాత ఫౌండేషన్ సాయిల్ మంచిది గాదని, ఆనకట్ట కంటే రిజర్వాయరు కంటే బ్యారేజి స్కీము టేకప్ చేయడం మంచిదని సి.డబ్ల్యుపి.సి. వారుసలహా యివ్వడం జరిగింది ఆ రెండింటిని ఆధారము చేసుకొని పోలవరం బ్యారేజి ఫిక్స్ చేయాలని నిర్ణయం అయింది. అది చేసేటప్పటికీ బెనిఫిట్స్, యింతకంటే ఎక్కువ వుంటాయి. 20 సంవత్సరాల క్రితం చేసిన ఎస్టిమేట్స్,దానిలో టెక్నికల్ ఢిఫికల్టీస్ వున్నాయి గాబట్టి మళ్లీ ఫైనలైజ్ చేయడానికి యిన్వెస్టిగేషన్ చేయవలసిన అవసరం వుంది. 80 పర్సంటు ఎవలెబుల్ వాటర్ వుపయోగించడమా లేదా అంటే వుపయోగించాలనే సదుద్దేశం వుంది. ప్రభుత్వానికి దురుద్దేశం వుండదు ఆర్థిక పరిస్థితి అయితేనేమి. సిడబ్ల్యు.పి.సి. క్లియరెన్స్ అయితేనేమి ఆటంకాలు వున్నవి: అయినప్పటికి మనకు ఎంతవరకు అవకాశము వుంటే అంతవరకు చేయాలని వుందని మనవి చేశాను.

## UTILISATION OF WATER FROM PALAR RIVER

821—

* 3784 Q.–Sri D. Venkatesam (Kuppam):—Will hon. the Chief Minister be pleased to state:

(a) the areas through which the 'Palar' river flows in Chittoor district; and

(b) whether there are any proposals before the Government to relax the conditions laid down in G.O. Ms. No. 992 P.W D. dated, 9-4-56 and also G.O.Ms. No. 549 P W.D. dated 14-3-73 for utilising the water available in Palar river?

Sri V. Krishnamurthy Naidu:

(a) The Palar river flows through Palamaneru and Kuppam taluks of Chittoor district.

(b) Yes, Sir.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, పలమనేరు కుప్పం తాలూకాలలో యీ నది పారుతుందని చెబుతున్నారు. ఆ నదిలో యిప్పుడు లభ్యం అయ్యే నీరు ఎంత ? ఆ నీరు ఎన్ని ఎకరాల సాగుకు సరిపోతుంది ? ప్రస్తుతం సాగు చేస్తున్నటువంటి విస్తీర్ణం ఎంత ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అధ్యక్షా, ఇప్పుడు నదిలో ఎవేలబుల్‌గా వున్న వాటర్ 3695.82 యం సి ఎఫ్‌టి. అవి నాలుగు బేసిన్స్, పాలారు మైనరు బేసిన్‌లో 59.32 యం. సి. ఎఫ్‌టి. భీమ 533.98, అవి గాక కౌండిన్య రివరు వుంది. అది 580 41, యీ మూడింటిలో నీరు వున్నప్పటికి యిరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అయ్యే అవకాశం లేదు, హిల్ ఏరియా కాబట్టి. కొన్ని మైనరు బేసిన్‌లో మాత్రము 2522 11 సి. ఎఫ్‌టి వుంది, దానిని ఆధారము చేసుకొని డీటేల్స్ తీసుకురావాలి. దానివల్ల మనకు 12610 ఎకరాలు ఎక్స్‌ట్రా రావడానికి అవకాశం వుండెను, పది వేలు మినిమైజ్ చేసి ప్రివియస్‌గా వున్నటువంటి రిస్ట్రిక్షన్స్ అయితేనేమి మదరాసు ప్రభుత్వముతో అప్పుడున్న రిస్ట్రిక్షన్స్‌ను ఆధారము చేసుకొని ఒక డీటేల్డ్ రిపోర్టు సబ్మిట్ చేయమని మీడియం ఇరిగేషన్ ఛీఫ్ యింజనీరుకు ఆర్డర్సు వేయడం జరిగింది. we are waiting for that report.

శ్రీ డి. వెంకటేశం :— పాలారు నది ఎక్కడ పారుతుంది అంటే కౌండిన్య నదివరకు తీసుకుపోయారు. పైగా మదరాసు స్టేటుతో అగ్రిమెంటు అన్నారు, అదేమి లేదు. ఇట్ యీజ్ ప్యూర్లీ ఛీఫ్ యింజనీరు, యిరిగేషన్, ఎ. పి. హైదరాబాదు డివిజన్ యొక్క ఆర్డర్సు తప్ప మరేమి గాదు. పాలారు రివరులో అక్కడ వున్నటువంటి ఆయకట్టుగాకుండా ఎక్స్‌ట్రా 5500 ఎకరాలకు నీరు పారించవచ్చని ఆర్డర్సు యిచ్చారు. ఆ ఆర్డర్సు రిలాక్స్ చేయాలి. The entire quarter is flowing as waste to Madras State from our State· I request the Government to relax the Rules.

మిస్టరు స్పీకరు :—యస్ అన్నారు దానికి...

శ్రీ డి. వెంకటేశం :—రిలాక్స్ చేశారనుకోండి. డిటేల్డ్ యిన్వెస్టిగేషన్ అన్నారు. There is no inter-State agreement on this water. If so, I request the Hon. Minister to kindly place the agreement on the Table of the House. Just now you are pleased to inform us that there is an inter-State agreement.

Sri V. Krishnamurthy Naidu :—I did not say.

Sri D. Venkatesham :—But there is no inter-State agreement. Does the Government propose to arrest the entire water and give it for irrigation purpose.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఇంటర్ స్టేటు అగ్రిమెంటు అని నేను ఎప్పుడు చెప్పాను. కాంపోజిట్ మదరాసు స్టేటులో కొన్ని రిలాక్సేషన్స్ వచ్చినవి టైము టు టైము. 1933 లో ఒకటి చేశారు. 63 లో . . చేశారు. 55 లో ఒకటి చేశారు. 5500 ఎకరాలకు మొట్టమొదట పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి రిలాక్స్ చేసుకోవడం, దాని తరువాత మళ్లీ ఎ... వుండవచ్చు. నేను చెప్పినటువంటిది, కొన్ని స్కీమ్సు యిన్వెస్టిగేషన్‌లో వున్నవి, యిన్వెస్టిగేషన్ అయిపోయి ఎగ్జిక్యూషన్‌లో కొన్ని వున్నవి. కొన్ని ఫీజిబుల్ కాక నిలబడిపోయినవి. 5500 ఎకరాలకు పూర్తిగా నీరు యిచ్చే స్కీము టేకప్ చేస్తున్నాం. అది గాక మొత్తం నీరు అంతటిని వుపయోగించుకోడానికి యీ మూడు బేసిన్స్ గురించి చెప్పాను. 5500 ఎకరాలకు పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటున్నది.

శ్రీ డి. వెంకటేశం :— 3692 యం. సి. ఎఫ్ టి. వాటర్ ఎవేలబుల్ అన్నారు దానిలో యుటిలైజ్ చేసే వాటర్ ఎంత అంటే వేరే ఫిగర్స్ యిచ్చారు. మొత్తము వాటర్ వుపయోగించుకోడానికి ప్రభుత్వం యోచన చేస్తుందన్నారు. నా అన్ స్టార్డ్ క్వశ్చన్ 3510 కి ఆన్సర్ యిస్తూ due to deficit yield at sub basin of Palar basin, no ayacut can be proposed అని చెప్పారు. అలాంటప్పుడు ఏ స్టేటుమెంటు నమ్మాలో తెలియడం లేదు. ఎవేలబుల్ వాటరును తగు విధంగా వుపయోగించడానికి స్కీమ్సు తయారు చేయడానికి ప్రభుత్వం యోచిస్తుందా ?

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు : — దేనిని నమ్మాలంటే అన్నింటిని నమ్మాలి. మూడు జి. ఓ లు 1931 లో యిచ్చిన జి. ఓ. కంప్లీటు రిస్ట్రిక్ట్ చేసింది. అందులో చెప్పిందేమంటే No new irrigation works should be constructed in the Palar basin అన్నారు. No extension of existing works should be under taken with the object of increasing the water impounded or drawn up by them. No dry land in Palar basin should be transferred to and registered as wet. No single crop wet land be registered as double crop wet. అది ఫస్టు కాంపోజిట్ స్టేటులో యిచ్చినటువంటిది. రెండవ సారి దానిని రిలాక్స్ చేస్తూ 1948 లో యిచ్చినటువంటిది Permission given for sinking of tube wells or irrigate dry lands in the basin. Extending irrigation to dry land after favourable north east monsoon. It is only for a period of five years. ఆ తరువాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత దానిని టైము టు టైము ఎక్స్టెండు చేస్తూ వచ్చారు ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత కంటిన్యూస్ గా వుండడానిని పర్మనెంట్ గా రిలాక్స్ చేశారు. ఆ తరువాత ఎరైజ్ అయిన విషయాలు చెప్పాను. కంప్లీటు హిస్టరీ నా వద్ద వున్నది. దేనిని నమ్మాలంటే మూడింటిని నమ్మాలి. నమ్మకపోతే ఎట్లా?

శ్రీ డి. వెంకటేశం :—జి. ఓ. 549 ది. 14-3-73 విషయం ఏమిటి ? దాని కండిషన్స్ తెలియజేయండి.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—అవి అన్ని అయిన తరువాత Ultimately based on the recommendation of the Collector, Chittoor a Special Chief Engineer, Irrigation was ..Temporary relaxation of Rules continued in G. O. Ms. No. 992, P.W.D. dated 9-4-1956. They were made permanent in G. O. Ms. No. 549, P.W.D. dated 14-3-1963, Sir.

### Plantation of Grass at Bhoopalpally

822—

*3451 (O) Q.-Sri Santosh Chakravarthy (Mulug):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether any plantation of grass was done at Bhoopalpally (V) Parkal taluk, Warangal district by the Forest department;

(b) if so, what is the extent and the investment made;

(c) what is the return so far from the sales of grass; and

(d) is this being sold to the public locally?

The Minister for Endowments (Sri S. Suryanarayana Raju):— deputised for the Chief Minister.

(a) Yes, Sir.

(b) About 19 Hectares, on which roughly Rs. 21,465/- were spent on clearance of site and fencing etc.

(c) & d.) The grass is not being sold to public. The hay collected is being supplied to the Centralised Semen Collection Centre, Warangal, the rate for which is yet to be fixed.

(ఎ). అవునండి.

(బి). సుమారు 19 హెక్టార్ల స్థలము బాగు చేయడం కంచె వేయడం మొదలైన వాటిమీద 21,465 రూపాయలు ఖర్చు పెట్టబడింది.

(సి) అండ్ (డి). గడ్డి ప్రజలకు అమ్మడం లేదు. వరంగల్‌లోని కేంద్రీకృత వీర్య సేకరణ కేంద్రానికి విత్తనం ఎండి గడ్డి సరఫరా చేయబడుతున్నది. దానికి రేటు యింకా నిర్ణయించబడలేదు. పోతే యీ సంవత్సరము విత్తనం తీసుకున్న తరువాత ఎండు గడ్డి నిరుడు సంవత్సరం యిచ్చారు యిప్పటి నుండి మూడు కోతలు కోసి ఆ గడ్డి మళ్లీ ఆ కేంద్రానికీ యివ్వడానికి నిర్ణయించారు.

శ్రీ సంతోష చక్రవర్తి:—అధ్యక్షా, గడ్డిని మంగనూరు పాల కేంద్రానికి అమ్ముతున్నారు అక్కడి నుండి ఎంత ఆదాయం వచ్చింది? ఏ ఏ సంవత్సరం ఎంత ఆదాయం వచ్చింది.

*శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—1973లో వేశారు. 74వ సంవత్సరము డిశంబరు జనవరిలో విత్తనాలు తీసుకున్నారు. ఆ సంవత్సరం ఎండు గడ్డి 11 టన్నులు అయింది టన్ను 130 రూపాయల చొప్పున యిచ్చారు. ఈ సంవత్సరము నుండి 8, 9 సంవత్సరాలు పండుతుంది. ఇటువంటి విత్తనం అవసరం లేదు. సంవత్సరానికి మూడు కోతల పడుతవి. ఈ గడ్డి ప్రత్యేకంగా పశు సంరక్షణకు యిస్తే, 50 శాతం వారికి సప్లయి అవుతుందనే వుద్దేశముతో మరి 7, 8 సంవత్సరాలు భూసార సంరక్షణకు తేమకొరకు యీ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి.

* శ్రీ జి. కోటయ్య (చీరాల):—యీ గడ్డిలో అనేక రకాలున్నాయి. నేపియర్ గ్రాస్, గినియా గ్రాస్, కంట్రీగ్రాస్ —వీటిలో ఏరకముకు చెందిన గడ్డి అది? 8-50 a. m.

శ్రీ యస్. సూర్యనారాయణ రాజు:—ఆ రకాలు ఏమీ కాదు. సింక్రియా సెంక్రిస్ సిలియా యూరిన్.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (గూడూరు):—ప్రజలకు అమ్మడం లేదన్నారు యీ గడ్డి పశువులకు కాని అమ్ముతున్నారా? అంతగడ్డి వీర్య కేంద్రములవద్దనే అమ్ముతున్నారా?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు:—గడ్డి పశువులకోసమే అమ్మతారు. పాల కేంద్రాలున్నాయి. వీర్యసప్లయి కేంద్రాలుకూడా ఉన్నాయి. యీ గడ్డి డిపార్టుమెంటుకు సప్లయి చేస్తారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఈ గడ్డి మూడు రకాలు కాదని నాలుగవ రకము చెప్పారు ఆ గడ్డిలో ఉన్న విటమినులు ఏమిటి ? ఎంతవరకూ వీర్యము ఉత్పత్తి అవుతోంది ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—ఎండుగడ్డిలో చాలా సారం ఉంది. విటమినుల సంగతి నాకూ తెలియదు వారికి తెలియదు ఆ గడ్డికంటె యీ గడ్డిలో సారము ఎక్కువగా ఉందని ప్రత్యేకంగా యీ సంవత్సరం విత్తనాలకు ఖర్చుచేసి విత్తనాలు పంపించారు. ఇంకా ఎక్కువ సప్లయికి ప్రయత్నాలు చేస్తున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—యీ గడ్డి తింటే ఎక్కువగా వీర్యం అభివృద్ధి అవడానికి వీలున్నదంటారా ?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు :—మామూలు గడ్డిలో 25 శాతం ఉంటే యీ గడ్డిలో 50 శాతం విటమినులు ఉన్నాయి

శ్రీ యం. నాగిరెడ్డి :—19 హెక్టారులలో పెంచారు. 21 వేల రూ.లు ఖర్చు చేశారు అన్నారు ఈ గడ్డికి ధర నిర్ణయించలేదంటున్నారు. యీ కేంద్రీకృత ʼరం కేంద్రముకు సప్లయి చేస్తున్నారన్నారు. ఎంత బీజోత్పత్తి జరిగింది ?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు :—వేరే ప్రశ్న వేయాలండి. 11 టన్నులు అయితె టన్ను 130 రూ.లు ఉంది. ఇప్పటికి ప్రతి సంవత్సరము 5,500 రూ.లు కు మంజూరు ఉంది భూమిని బాగుచేయడం మొదలయినవాటికి ఖర్చు అవుతుంది

శ్రీ సంతోష చక్రవర్తి :—గడ్డి ఉత్పత్తి చేసే స్థలాలు కేంద్రాలకు 50 మైళ్ళ దూరములో ఉన్నందువలన లారి చార్జీలు ఎక్కువగా అవుతున్నాయి. బొల్లారాయిచెరువు దగ్గర అయితె సదుపాయముగా ఉంటుంది అక్కడ ఉత్పత్తి చేసేట్లుగా చూస్తారా ?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు :— యీ ప్రశ్నకు సంబంధంలేదు. ప్రత్యేకంగా భూమిని తీసుకుని యీ విత్తనాలు పెంచాలని ఉంది ట్రయిబల్సుకు ఇతరులకు అక్కడక్కడ ఇస్తున్నారు.

శ్రీ బి రామశర్మ (దేవరకొండ) :—ఈ విత్తనాలు ప్రతి జిల్లాకు తాలూకాకు సప్లయి చేస్తారా ?

శ్రీ యస్ సూర్యనారాయణరాజు :—యీ విత్తనాలు తయారుచేసిన తరువాత కావాలంటే అప్పుడు పంపించవచ్చు. యీ విత్తనాలు వేసి మూడు కోతలలో గడ్డి తేవచ్చు.

*శ్రీ యస్. వెంకటయ్య (కొడంగల్) :—యీ విత్తనాలు ప్రజలకు ఇచ్చి దానిద్వారా యీ విత్తనాల ఉత్పత్తి అభివృద్ధిచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు :—ఆలోచించాలి.

శ్రీ సి.వి.కె రావు :—రాజా సాగి సూర్యనారాయణరాజు గారికి యీ ఖడ్డి పోర్టుఫోలియో వచ్చి ఎంతకాలమయింది ?

శ్రీ యస్. సూర్యనారాయణరాజు :—ఇది ఫారెస్టు పోర్టుఫోలియో.

FIXATION OF RENTALS FOR FISHING IN TANKS, PONDS ETC.

823—

* 3981 Q.—Sri Y. Satyanarayana (Kamareddy):—Will hon. the Chief Minister be pleased to state:

(a) the manner in which the leases or rentals are being fixed in the case of fishermen for fishing in tanks, ponds, rivers and reservoirs in our state;

(b) whether the Fisheries Department is putting fish seeds in tanks when they are given on lease or rentals or whether they are fixed without putting seeds;

(c) whether the system of lease or rentals is uniform throughout the State or whether there are different systems; if so, whether any proposal is under consideration of the Government to introduce uniform system;

(d) whether different systems of lease or rentals are being followed for tanks in village panchayats, Municipalities and P. W. D. Officers to fishermen for fishing or whether uniform system is followed;

(e) whether the Government have issued any order to the effect that tanks and ponds under the Management of Village Panchayats and Municipalities are to be given on lease for a period of five or three years to Fishing Co-operative Societies; and

(f) if so, whether the same is being implemented, if not, whether the Government is making any arrangements for its implementation ?

The Minister for Education (Sri M. V. Krishna Rao) deputised for the Chief Minister:—A Statement is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

Except in the case of tanks, ponds and reservoirs etc., vested in Gram Panchayats under Section 85 of the A. P. Gram Panchayats Act, 1964, uniform procedure is being adopted in leasing out tanks, ponds and reservoirs etc., vested in Fisheries Department or in other departments of Government. The leases or rentals are fixed by the Collector of the District, in consultation with Fisheries Department in the case of Government water sources, other than those vested in Fisheries Department, in which case rentals are fixed by the Director of Fisheries. The rentals are fixed taking into account not only the average Revenue realised during the previous five years but also all other relevant circumstances such as combination of bidders, or irregular practices which might have affected the rental in the previous years, natural

fishery of the water source. development of fishery by the department during the relevant period etc. While following this procedure for leasing out fishing rights for a period of 3 years at a time, preference is given to the Fishermen Co-operative Societies the Harijans Co-operative Societies and other Co-operative Socities whose profession is fishing, in the order of that priority and after them only, the claims of others will be considered. The lesses are being supplied with the fish seed by the fisheries Department on the payment of cost.

The orders so far issued either by the Fisheries Department or by the Panchayat Raj Department do not cover the leasing out of tanks, ponds etc., vested in panchayats under section 85 of the Gram Panchayats Act, 1964. In G. O. Ms. No. 525, Panchayat Raj Department dated 20-6 1967, Panchayat Raj Department no doubt issued Rules for leasing out rights of fishing by Panchayats but those orders cover only the tanks transferred to Panchayats by the Government under Section 65 (1) of the A. P. Gram Panchayat Act and they do not cover the tanks owned by or vested in Panchayats under Section 85 (1) of the Act. When some Fishermen Co-operative Societies approached the High Court for staying the auctions of a Gram Panchayat for leasing out fishing in a tank vested in that Panchayat, the High Court held that as per the provisions of Section 85 of the Act, the Panchayat has not the right to lease out fishing in its tank. The question as to whether the Gram Panchayat Act can be amended to give preference to Fishermen Co-operatives in leasing the tanks vested in a Panchayat is under the consideration of Government.

శ్రీ వై. సత్యనారాయణ: - టాంక్సులో ఫిష్ విత్తనాలు లేకుండా రెంటు ఎక్కువ పెంచే ఏర్పాటు చేశారు. ఎట్లాగ పెంచుతారు?

శ్రీ యం. వి. కృష్ణారావు:—ఈ చెరువులు ఎవరివో వారు విత్తనాలు తయారుచేసి ఫిషరీస్ డిపార్టుమెంటుకు సప్లయి చేస్తారు. పంచాయితీవారు డబ్బు కడితే విత్తనాలు యిస్తారు.

Sri Morris (Nominated) :—Mr. Speaker Sir, please allow me a supplementary on this question. May I ask Sir, whether the Government is aware of the fact that certain water reservoirs like tanks, canals from which fish are caught are in polluted condition and as such the fish caught in these tanks are being contaminated with germs such as calfis, calta, candis and what not and thereby cause danger to the consumers. What steps are taken to protec the people Sir?

శ్రీ యం. వి. కృష్ణారావు:—లోకల్‌గా వున్న పంచాయితీవారు జరమ్స్ కనుక ఉంటే చర్యలు తీసుకుంటారు.

శ్రీ వై. సత్యనారాయణ:—గ్రామ పంచాయితీ టాంక్సు ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీకి యివ్వాలని జి ఓ ఉంది. ఆక్టులో ప్రొవిజను లేనందువలన కోర్టుకు వెడుతున్నారు. కాని 1971 లో ఎమెండుమెంటుకు డ్రాఫ్ట్ ఫ్రూఫ్స్ చేశారు ఇంకా ఫైనలు కాలేదు.

శ్రీ యం. వి. కృష్ణారావు :—పంచాయితీ వారు మాకు హక్కు కావాలంటున్నారు. ఫిషరీస్ వారు మాకుహక్కు కావాలంటున్నారు. అంతా పరిశీలిస్తున్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—పంచాయితీలకు హక్కు ఉండడం అన్యాయం. కేవలం డబ్బు లేకుండా గ్రామాలలో వారు మినిమం ఆక్షను వేసి తీసుకుంటున్నారు కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు ఎందుకు యివ్వరాదు ? ఒక జి.ఓ. కూడా ఉంది.

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రయారిటి యివ్వాలని ఉంది.

శ్రీ యం. నాగిరెడ్డి :—ఇప్పుడు పంచాయితీ చట్టం ప్రకారంగా తోపులు, చెరువులు, కుంటలు, నదులు మొదలయినవి ఆక్టులో ఉన్నాయి. సాగరులాంటి ప్రాంతాలలో చెరువులు అవి లేకుండానే సాగుచేస్తారు. హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చారు. ఈ అనామలీస్ అన్నీ పోవడానికి అవసరమయిన చెరువులు ఉంచి మిగతా వాటి విషయంలో ఏమి చేస్తారు ? చట్టమును సవరించి ఫిషర్‌మన్ రైటు కాపాడడానికి ఏమి చేస్తారు ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—అవన్నీ పరిశీలించి అవసరమయిన ఏర్పాట్లు చేస్తారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ ఫిషర్‌మన్ కో-ఆపరేటివ్ సొసైటీలలో ఫిషర్‌మన్‌కు సదుపాయాలు ఉంటాయి. వారికి రైట్సుకూడ ఉంటాయి కాబట్టి యిది కో-ఆపరేటివ్స్‌కు యిస్తారా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :—ఈ ఫిషరీస్‌కు సంబంధించి టాంక్సుకు వారికి సంబంధం ఉంది. కో-ఆపరేటివ్‌కు బదిలీచేస్తే రెవిన్యూవారు పంచాయితీవారు అడుగుతారు. అవన్నీ చూడాలి.

శ్రీ వంకా సత్యనారాయణ :—పదెనిమిది సంవత్సరాలనుంచి పంచాయితీలకు అధికారం యిచ్చారు. జి.ఓ. లో ఫిషరీస్‌కు యిచ్చారు. హైకోర్టువారు స్క్వాష్ చేశారు. తెలంగాణాలో కాలువలు ఏమీ లేవు. వారికి వృత్తి పోయింది. అలాంటప్పుడు వారి రైటు కాపాడడానికి ఏమి చేస్తారు ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—పరిశీలన చేయకుండా అమెండుమెంటు ఎట్లా తీసుకోస్తాము ? ఇది పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో ఉన్నది. ఫిషరీసు డిపార్టుమెంటువారు చేయాలని అంటున్నారు. పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు వారు పరిశీలనచేసిన తరువాత ఫైనల్ యాక్షను తీసుకుంటాము. 9.00 a.m.

శ్రీ వంకా సత్యనారాయణ :—పరిశీలన అంటే ఎన్ని సంవత్సరాలు తీసుకుంటారు ?

మిస్టర్ స్పీకర్ :—నీవు చెప్పావు కదా 6 సంవత్సరాలని. ఇప్పటికి 5 సంవత్సరాలు అయింది. ఇంకొక సంవత్సరం.

(నవ్వులు)

శ్రీ పి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— ఈ చెరువులు 3 రకాలుగా ఉన్నాయి. మంచినీటి చెరువులు పంచాయతీల క్రింద ఉన్నాయి. ఇరిగేషన్ చెరువులు మైనర్ ఇరిగేషను టాంక్సు, మేజర్ ఇరిగేషన్ టాంక్సు పి. డబ్ల్యు.డి క్రింద ఉన్నటువంటివి, పంచాయతీ క్రింద ఉన్నటువంటివి ఉన్నాయి. వీటిలో కాన్‌ఫ్లిక్టింగు ఇంటరెస్ట్సు ఉన్నాయి ఇప్పుడు నీరు పొలాలకు కావాలి పొలాలకు నీరు తక్కువగా ఉన్నప్పుడు ఫిషర్‌మెన్ చొరబడి బురదచేసే పరిస్థితి ఉన్నది కాబట్టి కేర్‌ఫుల్‌గా కోఆర్డినేటింగు ప్రొసీజరు కావాలి. కాబట్టి గవర్నమెంటువారు ఆలోచించి కోఆర్డినేటు చేస్తూ ఫిషర్‌మెన్స్ బెనిఫిట్‌ను సేఫ్‌గార్డు చేస్తూ వ్యవహారం చేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—కాన్‌ఫ్లిక్టింగు ఇంటరెస్ట్సు ఉన్నాయి కాబట్టే అమెండుమెంటు కొంచెము ఆలస్యం అవుతున్నది.

శ్రీ ఎ. అప్పన్నదొర (విజయనగరము) :—పంచాయతీలకు, మునిసిపాలిటీలకు ఇది ఒక సోర్సు ఆఫ్ ఇన్‌కం అని చెప్పి ఈ టాంకులను కోఆపరేటివ్ సొసైటీలకు కాకుండా ఆక్షను పెట్టి ఇవ్వాలని ప్రభుత్వం ఒక జి. ఓ. ఇచ్చినట్లు నాకు జ్ఞాపకం. దానిని గురించి మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :—ప్రిఫరెన్సు ఫిషరీసు సొసైటీలకు ఇమ్మన్నాము. కాని ఇన్‌కం తీసి ఇవ్వడం లేదు.

శ్రీ వై. సత్యనారాయణ :—ఈ మత్స్య శాఖవారు ఫిష్ సీడ్సు తీసుకొని వెళ్ళి టాంకులలో వేస్తున్నారా ?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—అడిగిన వారికి ఇస్తున్నారు.

శ్రీ వై. సత్యనారాయణ :—లేదండి.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, వీరి సమాధానంలో The leases or rentals are fixed by the Collectors in consultation with the Fisheries Department అన్నారు. మామూలుగా పి. డబ్ల్యు. డి టాంక్సు కూడా కన్‌సల్టేషన్ ఆఫ్ ది కలెక్టర్ అంటున్నారు. ఫిషరీసు డిపార్టుమెంటు కాని పంచాయతీ కాని అక్కడ ఫిష్‌సీడ్సు వేయడం లేదు. ఇవి వేయకుండానే టాంక్సు డ్రై అవ్ అయిపోతే ఫిషర్ మెన్ సొసైటీవాళ్లు ఇవ్వడంలేదు. అలాంటి పరిస్థితులలో తప్పనిసరిగా చేప విత్తనాలను ప్రతి టాంకులో వేసే విధానాన్ని ప్రభుత్వం యోచిస్తుందా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—టాంక్సులో కాని రిజర్వాయర్సులో కాని ఎవరికి హక్కు ఉందో వారు అందులో పెంచవలసిన బాధ్యత ఉన్నది. అందులో ఎక్కువ చేపలు ఉంటే వారికి ఎక్కువ ఇన్‌కం వస్తుంది. వారు పెంచుకొనడానికి ప్రయత్నం చేయాలి. ఫిష్ సీడ్సు మాత్రం ఫిషరీసు డిపార్టుమెంటు సప్లయి చేయాలి.

## LOAN SANCTIONED TO THE HYDERABAD FISHERMEN'S CENTRAL CO-OPERATIVE SOCIETY

824—

*4240 (Y) Q—Sri Y. Sathyanarayana :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the amount of loan sanctioned to the Hyderabad Fishermen's Central Co-operative Society under different heads during 1963 to 1967 ;

(b) whether there was any order for the supply of fishery requisites on subsidy loans to the fishermen belonging to Telangana Region, if so, whether the subsidy admissible on the above was passed on to the Telangana Fishermen ;

(c) if not, to whom it has passed on and who are responsible for the same ;

(d) whether any irregular practice was noticed and enquiry conducted ;

(e) the action taken against the officials responsible ; and

(f) whether the enquiry report will be placed on the Table of the House ?

Sri M. V. Krishna Rao :—(a) Rs. 4,53,000 Comprising Rs. 3.23 lakhs Fisheries requisites and Rs. 1.30 lakhs as working capital.

(b), (c), (d), (e) and (f) :—Orders were issued for supply of fishery requisite on subsidy basis ; but in some cases, the Society sold Nylon Yarn on subsidy basis to persons beyond the area of operations of the Hyderabad Fishermen Central Co-operative Society Ltd., Hyderabad, (Viz., the districts of Telangana). The irregularities pointed out by the Cooperative Sub-Registrar (Fisheries) in his report in regard to the sale of Nylon yarn on Subsidy basis have been referred to the Deputy Registrar of Cooperative Societies (Fisheries) for enquiry u/s. 51 of the Act, among other items, referred to him. The enquiry is under progress. After completion of enquiry and scrutiny of the findings of the enquiry officer, necessary action against the officials responsible will be taken.

శ్రీ వై. సత్యనారాయణ :—అధ్యక్షా, సబ్సిడీపై నైలాన్ దారం పర్చేజి చేసి తెలంగాణా ఫిషర్ మెన్‌కు ఇవ్వాలని 4 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. దానిమీద వచ్చే అమౌంటు మేము అయితే ఇవ్వడం జరిగింది కాని డిపార్టుమెంటు ద్వారా మాకు తిరిగి సబ్సిడీ అమౌంటు రాలేదు. అది రావడానికి మంత్రిగారు ఏమైనా చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— సొసైటీకి రావలసి ఉంటే పరిశీలన చేస్తాము.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఇప్పుడు హైదరాబాద్ ఫిషరీస్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ తరపున పట్టినటువంటి చేపలను అమ్మకం చేయకుండా ఎండ

పెట్టుకొని చెడిపోయినాయని చెప్పి కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు ప్రభుత్వానికి కంప్లయింట్సు వచ్చాయా? వస్తే దానిమీద ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు — నైలాన్ దారం గురించి కంప్లయింటు వచ్చినది దాని మీద ఎంక్వయిరీ జరుగుతున్నది

శ్రీ ఎమ్ నాగిరెడ్డి :— ప్రభుత్వానికి దేనిపై కంప్లయింటు ఇచ్చారు?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :— నైలాన్ దారంలో వచ్చింది. సబ్సిడీ అవుట్ ఆఫ్ ది పరియాం ఇచ్చారని, ఇండివిడ్యువల్సుకు కూడా ఇచ్చారని కంప్లయింటు ఇచ్చారు ఇండివిడ్యువల్సులో కూడా రశీదులు సరిగా లేవని వస్తే అది ఎంక్వయిరీ చేస్తున్నారు.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :— బెస్తవారే కాకుండా ఇతర జాతులవారు కూడా ఈ చేపలు పట్టే వృత్తిగా ఉన్నారు. వారు కూడా ఈ ఫిషర్ మెన్ సొసైటీలలో చేరవచ్చా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు — వారి వృత్తి అయి ఉంటే కన్సిడర్ చేస్తారు

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :— ఆంధ్ర ప్రాంతంలో కూడా బెస్తవారు చాలా బీద పరిస్థితులలో ఉన్నారు కాబట్టి ఈ స్కీమును ఆంధ్ర ప్రాంతంలో ఇంప్లిమెంటు చేస్తారా?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు — అక్కడ ఒక సొసైటీ ఉన్నది. అది ఆంధ్ర ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ. దానికి కూడా సబ్సిడీ ఇస్తున్నాము.

శ్రీ సి. వి. కె రావు — ఈ ఫిషర్ మెన్ నోరు లేనివారు కాబట్టి వారికి ఇవ్వవలసినటువంటి సదుపాయాలన్నీ దుర్వినియోగం అవుతున్నాయని కదా కంప్లయింట్సు వచ్చినటువంటిది ఈ సందర్భంలో 4 1/2 లక్షలు సక్రమంగా ముట్టాయో లేదో అని ప్రభుత్వం విచారణ జరుపుతుందా?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు :— ఇందులో మొత్తం అంతా ఎంక్వయిరీ చేస్తారు. ఎంక్వయిరీలో పూర్తి వివరాలన్నీ బయటకు వస్తాయి.

## SMALL FARMERS DEVELOPMENT AGENCY IN SRIKAKULAM DISTRICT

825—

* 4549 Q.—Sri P. Sreeramamurthy :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the number and names of taluks in Srikakulam district included in 'Small Famers Development Agency' (SFDA);

(b) is there any proposal to include the other taluks in the district which are regularly affected by drought in the above scheme; and

(c) if so when ?

Sri M. V. Krishna Rao :—(a) Sir, 5 taluks.

(1) Srikakulam.

(2) Cheepurupalli.

(3) Parvathipuram.

(4) Salur ; and

(5) Bobbili.

(b) Yes, Sir.

(c) The Government of India have since agreed to extend the area of operation to cover the entire district in their letter dated 15-6-1974. The extension of the area will take immediate effect,

## SMALL FARMERS DEVELOPMENT AGENCY FOR ALL TALUKS OF SRIKAKULAM DISTRICT

826—

*3682 Q.— Sri K. A. N. Bhukta;— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to extend the area of operation of the Small Farmers Development Agency to all taluks of Srikakulam district;

(b) if so, from what date;

(c) if not, the reasons therefor: and

(d) what is the amount released to the S.F. D. A. for the year 1973-74 and the amount proposed to be released for 1974 75 if the scheme is extended to all the remaining taluks?

Sri M. V. Krishna Rao :—

(a) Yes, Sir.

(b) The Government of India agreed to extend the area of operation to cover the entire district in their letter dated 15-6 1974. The extension of the area will take immediate effect.

(c) Does not arise.

(d) (i) for 1973-74 Rs. 18.00 lakhs were released to the Agency.

(ii) The amount proposed to be released for 1974 75 will be based on the proposals of the Agency and they are awaited

శ్రీ పి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, మొత్తం జిల్లాలో ఉన్నటువంటి మిగతా తాలూకాలకు కూడా విస్తరింప చేస్తామని అన్నారు. చాలా సంతోషము. క్రిందటి సంవత్సరం 18 లక్షలలో ఎంతడబ్బు ఉండిపోయింది? ఏఏ తాలూకాలలో ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు : 18 లక్షలు మాత్రం రిలీజు చేయడం జరిగింది. మీరు అడిగిన డిటేయిల్సు ఇప్పుడు నాదగ్గర లేవు. 89 వేల మందికి ఈ సహాయం చేయడం జరిగింది.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :— అధ్యక్షా, ఈ స్మాల్ ఫార్మర్సు డెవలప్ మెంటు ఏజన్సీ సెంట్రల్ గవర్నమెంటు ఏజన్సీయా? స్టేట్ గవర్నమెంటుకు దీనితో ఏమైనా ప్రమేయం ఉందా? ఈ ఎస్. ఎఫ్. డి.ఎ ఆఫీసరు ఎవరికి సబార్డినేటు? స్టేట్ గవర్నమెంటుకా లేక సెంట్రల్ గవర్నమెంటుకా? ఇతని డెటు డె యాక్టివిటీసు గైడెన్సు ఎవరు చేస్తున్నారు? గొల్లలకు లోన్సు ఇచ్చి ఆ తాలుకాలో గొర్రెలను కొనవద్దు 100 మైళ్ళ వరకు పోయి కొనండని చెబుతున్నారు. అందుచేత గొర్రె ఖరీదు 50 రు. లు అయితే ఖర్చు 10 రు. లు వాళ్లను భరించమని శ్రీకాకుళంలో ఉండే ఎస్. ఎఫ్. డి.ఎ ఆఫీసరుగారు బలవంతం చేస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— ఈ స్కీము గవర్నమెంటు ఆఫ్ ఇండియాది. దీనికి వారు పూర్తిగా సహాయం చేస్తున్నారు సన్నకారు రైతుల, పేద రైతుల, వ్యవసాయ కూలీల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత అఖిలభారత గ్రామీణ సమీక్ష సంఘం వారు పరపతి ఏర్పాట్లను మెరుగు పరచడానికి చేసిన సూచనల మీద ఇది ఏర్పాటు చేసారు. ఇందులో రెండు కార్యక్రమాలు ఉన్నాయి సన్నకారు రైతుల అభివృద్ధి నిమిత్తం ఒకటి, పేద రైతుల, వ్యవసాయ కూలీల నిమిత్తం మరొకటి. శ్రీకాకుళంలో ఏర్పాటు చేసినది సన్నకారు రైతుల అభివృద్ధి నిమిత్తం ఏర్పాటు చేసినది. వారి భూములను మెరుగుపరచడానికి వారికి కావలసిన సహాయం చేయడం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం మొదలైన వాటి నిమిత్తం సన్నకారు రైతులకు సహాయం చేయడం ముఖ్యోద్దేశం. అయితే కలెక్టరు ఆధ్వర్యాన ఒక ఏజన్సీకూడా అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంప్లిమెంటేషనులో సెంట్రల్ గవర్నమెంటుకు స్టేట్ గవర్నమెంటు సహకారం చేస్తుంది. బ్యాంకులనుంచి కూడా డబ్బు తీసుకొని వీరికి యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—స్మాల్ ఫార్మర్సు డెవలప్ మెంటు అంటే వాళ్లకు బ్యాంకులద్వారా అప్పులు యివ్వడమేనా? ఇరిగేషను ఫెసిలిటీసు, వెల్సు కనస్ట్రక్షను యిలాంటి వాటికి పెర్మనెంటుగా ఉపయోగపడేవాటికి సబ్సిడీగా యిచ్చి చేస్తున్నారా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—లాండు డెవలప్ మెంటుకు బావుల త్రవ్వకం. కమ్యూనిటీ వెల్సు, విద్యుత్ మోటార్సు, ఆయిల్ ఇంజన్సు, పంపింగు స్కీమ్సు కూడా వున్నాయి

శ్రీ ఎన్. వెంకయ్య :— మంత్రిగారు యిది కేంద్ర ప్రభుత్వం స్కీము అని చెప్పారు. ఏ ప్రాతిపదికపై యీ ప్రాంతాన్ని సెలక్టు చేశారు? రాష్ట్రంలో యింకా చాలా వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి. వాటన్నింటిని గురించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారా? లేకపోతే దానికి కారణం ఏమిటి?

శ్రీ ఎం వి కృష్ణారావు :—అక్కడ వున్నటువంటి వ్యవసాయ కూలీల, సన్నకారు రైతుల యొక్క బ్యాక్ వర్డునెస్, పరిస్థితులను పరిశీలన చేసిన తరువాత దీనిని చేశారు శ్రీకాకుళం, కడప, నల్గొండ జిల్లాలు సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీ క్రింద చేశారు. పేద రైతుల, వ్యవసాయ కూలీల ఏజన్సీల క్రింద నల్గొండ, విశాఖపట్టణం జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— ఈ సన్నకారు రైతుల పథకం శ్రీకాకుళం, నల్గొండ, కడప జిల్లాలలో వుందని చెప్పారు. ఆ జిల్లాలలో వుండే కొన్ని తాలూకాలకు మాత్రమే అమలు జరుపుతున్నారు. కాబట్టి మిగతా తాలూకాలను కూడా యీ పథకంలో చేర్చడానికి ఆలోచిస్తారా ;

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— శ్రీకాకుళం జిల్లా కలెక్టరు, అక్కడ వున్నటువంటి ప్రతినిధులు విస్తరింప జేయాలని కోరారు. దానిమీద గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాయడం జరిగింది. వారు అంగీకరించడం జరిగింది. అట్లాగే యితర జిల్లాలలో కూడా అక్కడ వున్నటువంటి పరిస్థితులనుబట్టి పరిశీలన చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— శ్రీకాకుళం జిల్లాలలో మిగతా తాలూకాలకు కూడా విస్తరింప చేయడం జరిగిందని అన్నారు. మొత్తం 11 తాలూకాలలో కూడా విస్తరింప చేస్తారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు:— మొత్తం డిస్ట్రిక్టు అంతా విస్తరింప జేస్తాము.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :— ఈ ఏజన్సీ ఫంక్షనింగులో ఆఫీసర్సును కలిస్తే పీపుల్సుకు రెస్పాన్సు యిచ్చేటటువంటి యాటిట్యూడ్సు కనిపించలేదు. ఇంప్లిమెంటు చేసే అధికారం స్టేటు గవర్నమెంటుది అంటున్నారు. స్టేట్ గవర్నమెంటు యీ విషయంలో సబార్డినేటుగా వుండి యీ ఇన్‌స్ట్రక్షన్సును కారీ అవుట్ చేసే పాలసీ వున్నదా లేదా ? లేకపోతే అటువంటి పాలసీ ఏర్పాటు చేసేటటువంటి ప్రయత్నం తక్షణమే చేస్తారా ? లేకపోతే కలెక్టరుకు ఆయన సబార్డినేటా ? శ్రీకాకుళం జిల్లాలో ఆయన కూర్చొని ఇండిపెండెంటుగా తనకు తోచినట్లుగా ఇంప్లిమెంటు చేయడమా ? లేకపోతే స్టేటుగవర్నమెంటుకు ఏమైనా అధికారం వుందా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— ఇంప్లిమెంటు చేయడం స్టేటు గవర్నమెంటు. అందుచేత అక్కడ కలెక్టరు అధ్యక్షతన ఏజన్సీ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ లోటుపాట్లు వుంటే సభ్యులు చెప్పండి. వాటిని రెక్టిఫై చేస్తాము.

### DEVELOPMENT OF COFFEE PLANTATIONS

827—

*3449 (A) Q.— Sri Nallapareddi Srinivasul Reddi:- Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government of Andhra Pradesh has proposed an allocation of two crores of rupees in the draft Fifth Five Year Plan for development of coffee plantations in tribal areas in ten thousand acres:

(b) whether it is a fact that the working group of the Plannin Commission has cut down the provision to ten lakhs of rupees;

(c) what are the reasons for the cut,

(d) what is the opinion given by the Research Evaluation Committee appointed by the Coffee Board regarding the suitability and future of growing coffee crop in Andhra Pradesh; and

(e) how much of amount, the Andhra Pradesh is expecting out of the adhoc grant of eight crores of rupees said to have been alloted by the Centre for development of coffee plantation in non-traditional states like Andhra Pradesh?

The Minister for social welfare (Sri B. Sriramamurthy) deputised for the Chief Minister :—(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The Central working group constituted by the Planning Commission observed that the past experience with such plantation showed that the condition of the tribals did not improve as they remained as Wage earners only. It further observed that in view of low productivity and poor quality even the Coffee Board had not considered the plantations as viable generally. At the insistance of the State Government, however, the Planning Commission ultimately agreed to provide for Rs. 10 lakhs during the V Plan to develop coffee plantations owned by the tribals.

(d) The report of the Research Evaluation Committee has not yet been released by the Coffee Board.

(e) Government have no information about allotment of Rs. 8 crores by the Central Government.

9-01 a. m. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రు. 8 కోట్లను గురించి ఇన్‌ఫర్మేషను లేదంటున్నారు. కేంద్ర ప్రభుత్వం 8 కోట్ల రూపాయలు అన్ని రాష్ట్రాల నాన్ ట్రెడిషనల్ ఏరియాసులో ఇవ్వడానికి సిద్ధపడినప్పుడు మీరు ఎందుకు మాకు ఇవ్వమని అడగలేదు ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇది కాఫీ ప్లాన్‌టేషను పెంచడానికి సంబంధించినటువంటి విషయం. ఇది ట్రెడిషనల్ ఏరియాలోనే కాక నాన్ ట్రెడిషనల్ ఏరియాలోకూడా డబ్బు కేటాయిస్తున్నారన్నది. మొత్తం ఎంత అన్నది ఇదమిద్ధంగా తెలియదు. అందులో మాకు వాటా కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—కాఫీ మండలి నియమించిన పరిశోధనా సమీక్షా సంఘము ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ తోటల అభివృద్ధికి బ్రహ్మాండమైన అవకాశాలు ఉన్నాయని, సాయిల్ సూట్ అవుతుందని ప్రకటించి ఉన్నారు. ఆ రిపోర్టు మీరు ఎందుకు అడిగి తెప్పించుకోకూడదు ? కాఫీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషి ఏమిటి ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—వారు చెప్పింది నిజమే. మన రాష్ట్రంలో అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసే ప్రయత్నం గట్టిగా చేయవలసి ఉన్నది. చేస్తున్నాముకూడా. ఇవాల్యుయేషను

కమిటీ రిపోర్టు దాదాపు 5,6 మాసాల క్రితం కాఫీ బోర్డుకు సబ్‌మిట్ చేసారు వారు పబ్లిష్ చేయడం లేదు. ఇవాల్యుయేషను కమిటీవారు మన రాష్ట్రానికి అక్టోబరులో వచ్చారు అప్పుడు ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులు చెప్పడం జరిగింది. రిపోర్టు పబ్లిష్ అయినతరువాత మనం చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ వి. బి. తిరుమలయ్య :—అధ్యక్షా వచ్చేటటువంటి అవకాశాలు ఉన్నాయంటున్నారు. వస్తే రాష్ట్రం అంతా నెలకొల్పుతారా ?

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :— కాఫీ ప్లాన్‌టేషను వేయడానికి అనువైన అన్ని ప్రాంతాలకు ఇది వర్తిస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఇప్పుడు మంత్రిగారు అన్ని ఒప్పుకుంటున్నారు. గ్రాంటుకోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి తెచ్చుకోనే దానికి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయినట్లు ఇందులోనే కనిపిస్తున్నది. 5వ పంచవర్ష ప్రణాళికలో 2 కోట్ల రూపాయలు అడిగితే 10 లక్షలు మాత్రమే ప్రొవైడ్ చేశారు 8 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఇస్తుందనే విషయం రాష్ట్ర ప్రభుత్వానికి అసలు తెలియదు. ఇవాల్యుయేషను కమిటి రిపోర్టులో ఆంధ్ర ప్రదేశ్‌లో బ్రహ్మాండమైన అవకాశాలు ఉన్నాయని చెబితే ఆ రిపోర్టు ఇంతవరకు తెప్పించుకొనడానికి ప్రయత్నం చేయలేదు కనీసం కాఫీ బోర్డుకు కూడా వ్రాయలేదు. కేవలం గిరిజన ప్రాంతాలలోనే కాకుండా అనేక చోట్ల అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ పంటను నిర్లక్ష్యం చేస్తున్నది. వెంటనే దీనిమీద ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—అశ్రద్ధ ఏమీ లేదు. ఇప్పుడు ఇవాల్యుయేషను రిపోర్టు అంటే మనవిచేసాను. వారు ఆ రిపోర్టు ఇంకా పబ్లిష్ చేయలేదు. అది పబ్లిష్ చేసిన తరువాత మనకు కాపీ వస్తుంది. ఆ కమిటీ స్టేజిలో చెప్పడానికి వీలు అయిన అన్ని విషయాలు చెప్పడం జరిగింది. వారు ఈ రాష్ట్రానికి వచ్చారు. 2 కోట్ల రూపాయలు కావాలని మనం అడిగాము. వారు 10 లక్షల రూపాయలు మాత్రమే 5వ పంచవర్ష ప్రణాళికలో చేర్చడం జరిగింది. ఇది చాలదని ఇంకా ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నాము. కొన్ని ప్రత్యేకమైన పథకాలు తయారు చేసి అవి కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇప్పుడు ఇంకా వారి దగ్గర పెండింగుగా ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు గిరిజన కార్పొరేషను కొన్ని స్కీమ్సు పంపించడం జరిగింది. ప్రత్యేకించి 5 వేల ఎకరాలలో కాఫీ ప్లాన్‌టేషను పెంచడం కోసంగాను కేంద్ర ప్రభుత్వం అధికంగా అదనపు మొత్తాలను ఇవ్వాలని చెప్పి ఒక స్కీము ఫారమ్యులేటు చేసి పంపిస్తున్నాము. ఫారెస్టు డిపార్టుమెంటు వారు వేరే కొన్ని స్కీములు తయారు చేసారు. అవి కూడా పంపిస్తున్నాము. ఆగ లేదు, ప్రయత్నం జరుగుతున్నది. డెఫిసిట్ ప్రాజక్టు ప్లాన్సు కూడా వారిని అడుగుతున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఫారెస్టు డిపార్టుమెంటు కొన్ని ప్రపో 9-20 a.m.
జల్స్ తయారుచేసింది. గిరిజన సంక్షేమ శాఖ కొన్ని ప్రపోజల్స్ తయారుచేసింది

అంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఫారెస్ట్ డిపార్టుమెంటు పంపించిన ప్రపోజల్స్ ఏమిటి? గిరిజనశాఖ తయారుచేసి పంపించిన ప్రపోజల్స్ ఎమిటి?

Sri B. Sriramamurthy :—Another scheme to plant atleast 5,000 acres of forest land with coffee plantations is in the project formulation stage with the Girijan Co-operative Corporation. The scheme when finalised will be sent to the Government of India. ఇది ప్రెపరేషన్ స్టేజిలో ఉన్నాని చెప్పాను. Similarly, the Chief Conservator of Forests has submitted proposals for raising coffee plantations to the extent of 240 hectares of land and this is subject to availability of funds. ఈ రకంగా కొన్ని గవర్నమెంటుకు పంపించటం జరిగింది. అయితే ఒక్కొక్క పథకం వివరాలు రావాలంటే వేరే ప్రశ్న వేస్తే చెప్పగలుగుతాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో తయారవుతున్న కాఫీ ఇతర రాష్ట్రాలలో, తమిళనాడు, కేరళ, అస్సాములలో తయారు అయ్యే కాఫీ కంటె క్వాలిటీలో ఏ మాత్రం తీసిపోవటంలేదు. కాని, కాఫీ బోర్డు వారు మన గవర్నమెంటు ప్రిపేర్ చేసి పంపించిన ప్రతి స్కీమును-వెస్టెడ్ ఇంటరెస్ట్‌లో—ఇక్కడ తయారవుతున్న కాఫీ మంచి క్వాలిటీ కాదని చెప్పి-అడ్డుతగిలి దెబ్బ కొడుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా? తెలిస్తే ఏమి చర్య తీసుకొంటున్నారు?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎవరు దెబ్బకొట్టారన్నది నేను చెప్పలేను గాని-ఇక్కడ తయారైన కాఫీ ఇన్‌ఫీరియర్ క్వాలిటీ అని, ఇక్కడ ఫర్టిలిటీ ప్రొడక్టివిటీ తక్కువ అనే అభిప్రాయంతో కాఫీబోర్డువారు ఉన్నమాట నిజమేకాని వారు కండక్ట్ చేసిన డిమాన్‌స్ట్రేషన్ ఫారమ్స్‌లో ఎక్స్‌పరిమెంట్ చేసినప్పుడు మంచి ఫలితాలే వచ్చిన ఉదంతాలు ఉన్నవి. అది కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి-ఇన్‌ఫీరియర్ వెరైటీ అనే పద్ధతి మీద విరమించవద్దని చెప్పటం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇక్కడ తయారైన కాఫీ ఇన్‌ఫీరియర్ క్వాలిటీఅని కాఫీబోర్డువారి అభిప్రాయమని మంత్రిగారే చెబుతున్నారు. దీనినిబట్టి ఎవరు దెబ్బకొడుతున్నారో తెలుస్తుంది. స్పష్టంగా కాఫీ బోర్డు ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ తోటలు పెరగనివ్వకుండా అడ్డుతగులుతున్నదని మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిందా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—క్వాలిటీకి సంబంధించినంతవరకు హైక్వాలిటీ ఉన్నదని వారు డిమానిస్ట్రేట్ చేసిన ఫారమ్స్‌లోనే బయటపడింది. కాఫీబోర్డు మన రాష్ట్రంలో చేస్తున్న ప్రయత్నం చాలదని నేను అనుకొంటున్నాను. వారు ఇంకా హెచ్చు ప్రయత్నం చేయటానికి యీ ప్రభుత్వం కృషిచేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. దాస్ (సత్యవేడు):—కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో అరకు వేలీ స్కీము తీసుకొన్నారు. కాఫీ ప్లాంటేషన్ జరుగుతున్నది. అట్లాగే రాష్ట్రంలో కాఫీ ప్లాంటేషన్‌కు ఎక్కడెక్కడ అనుకూలమైన ప్రదేశమో సర్వేచేసిందా?

ఈ అరకువేలీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న స్కీముకు వారు ఇచ్చిన సహాయం కాకుండా మన రాష్ట్రప్రభుత్వం ఏమైనా డబ్బు కేటాయించి ఆ స్కీముకు సహాయ పడుతున్నదా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—కాఫీ ప్లాంటేషన్‌కు వివిధ పథకాలు గురించి చెప్పాను. గిరిజన ఏరియాకు సంబంధించి గిరిజన కార్పొరేషన్ 5 వేల ఎకరాల ప్రాజెక్టు ఫార్ములేషన్ స్టేజ్‌లో ఉన్నది. అది మొత్తం గిరిజన ఏరియాకు సంబంధించిన స్కీము. 3 వేల ఎకరాలు రంపా ఏజన్సీ ఈస్టుగోదావరిజిల్లాలో ఒక పథకం తయారుచేస్తున్నారు. అలాగే సిలోన్ రిపాట్రియేట్స్ నిమిత్తం ఒక పథకం ఉన్నది. కాఫీ ప్లాంటేషన్ అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో-యీ మూడు రకాల అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నవి.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) : —ఆ కాఫీబోర్డులో ఆంధ్ర ప్రదేశ్ రిప్రజెంటెటివ్ ఎవరయినా ఉన్నారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—నాకు ఐడియాలేదు. ఇదివరకు అంకినీడుగారు ఉన్నారు. ఇపుడు ఉన్నారో లేదో తెలియదు.

FILM SHOOTING ON NAUBAT PAHAD

828—

* 4270 Q.—Smt. J. Eshwari Bai (Yella Reddy) :—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether permission was obtained by the Film Producers to shoot pictures on the Naubat Pahad and also the main thorough fares;

(b) the charges collected for the shooting on the main thorough fares of the twin cities; and

(c) whether the police authorities are having power to close down the main streets without notice and thereby cause hardship to the people ?

The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu):—(a) Permission was obtained from the Municipal Corporation of Hyderabad for Naubat Pahad.

(b) A certain amount is collected by the Police Department for making bandobasth arrangements during the shooting of the films on thorough-fares from the concerned producers of the film.

(c) No.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఫిలిమ్ షూటింగ్ చేసేటప్పుడు రోడ్స్ క్లోజ్ చేస్తే పబ్లిక్‌కు చాలా ఇన్‌కన్వీనియంట్‌గా ఉంది. నేను ఒకసారి సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ మీటింగ్‌కు వస్తున్నప్పుడు అరగంట కింగ్స్‌వే రోడ్ క్లోజ్ చేశారు. రాణిగంజ్‌నుంచి వెళ్ళమన్నారు. ఇదివరకు నైజామ్ టైమ్‌లో కూడ ఎప్పుడూ రోడ్స్ క్లోజ్ చేయటమన్నది లేదు. ఫిలిమ్ షూటింగ్‌అప్పుడు - రోడ్స్ క్లోజ్ చేసే అథారిటీ పోలీసువారికి ఉన్నదా ?

Sri Challa Subbarayudu :—The Collector is the competent authority. By notification, he can do so and it should be published in the newspapers. But for the city, under Sec. 21, 22 of the Hyderabad Police Code, the Commissioner of Police is empowered to direct the traffic and divert on account of huge crowd collecting there. The roads were not closed.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ట్యాంక్‌బండ్‌కు కింగ్స్‌వేనుండి పోవటానికి ఎలులేదు, రాణీగంజ్‌నుండి వెళ్ళాలి—కింగ్స్‌వే రోడ్ క్లోజ్ చేశాము. మా: పోలీసు డిపారుమెంటునుండి ఆర్డర్ ఉంది—అని అక్కడ పోలీసువారు చెప్పటం జరిగింది. పోలీసు డిపార్టుమెంట్ ఒక రోడ్ క్లోజ్ చేయటానికి ఆర్డర్ ఇష్యూ చేయవచ్చునా? ఆ అధికారం దానికి ఉన్నదా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—రోడ్ క్లోజ్ చేయలేదు ట్రాఫిక్ డైవర్ట్ చేయటం జరిగింది.

Smt. J Eswari Bai :—The road was blocked, Sir.

Mr. Speaker:—What the Minister is saying is the road was not closed by the traffic was diverted through some other route. That is what he is saying.

శ్రీమతి జె. ఈశ్వరీభాయి :—అధ్యక్షా, పెట్రోలు దొరకకుండా ఉన్న యీ రోజుల్లో అక్కడ రోడ్ క్లోజ్ చేసి. ఎస్.ఐ., సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు అక్కడ అటూ, ఇటూ చక్కర్లు కొడుతూ తిరిగారు. అక్కడ రోడ్ క్లోజ్ అయితే—అటు వంద కార్లు, ఇటు వంద కార్లు నిలబడిపోయాయి. అక్కడ వారు పోలీస్ డాగ్స్ లాగ పనిచేయటానికి ప్రభుత్వం అధికారం ఇచ్చారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—అక్కడ జనం కూడినపుడు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయటానికి అది అవసరము.

9-30 a.m. Sri Ch. Parasurama Naidu: –The sense of the question has to be properly understood. Public road has been closed and all the people were asked to go in other way. Closing of the road by the Commissioner is authorised for specific purpose and not for this purpose of enabling a private authority to shoot a film and it is a right of every citizen to use the public road. So, this is violation of law. Will the Minister give consideration to the matter and see that police did not grant permission arbitrarily for occasions like this?

Sri Challa Subbarayudu :—The question of giving pemission for shooting the film is already over. At the time of film shooting, naturally to maintain law and order and control the crowds, road was closed and the trafic was diverted.

Sri Ch· Parasurama Naidu:—It is a mis-statement by the Minister.

Mr. Speaker:—You should not get into cross-examination. you have asked the information and he has given the reply.

Sri Ch. Parasuramanaidu —According to his statement, crowds were there and for the purpose of controlling them, the road was closed and traffic was diverted and the police were preventing the people from coming that way. He is defending the action and instead of having indifferent attitude, the Minister should come forward with more plain and frank statement. So. I request the Hon'ble Minister to apply his mind and understand and appreciate our view.

శ్రీ చల్లా సుబ్బారాయుడు .—చెప్పాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—క్రౌడ్ అయిపోయిందికాబట్టి రోడ్ డైవర్షన్ చేసి పోవాలని అన్నారని మంత్రిగారు చెప్పారు. టాంక్‌బండ్‌పైన ఎక్కడికి పోవటానికి వీలు లేదుగదా? అరగంటపైన ఆపివేశారు అక్కడనే పోలీసు స్టేషన్ యున్నది. ఇటు 100 కార్లు, అటు వంద కార్లు ట్రక్స్ ఆపివేయబడ్డాయి. ఈ విధంగా ట్రాఫిక్‌ను ఆపవచ్చునా? అదికూడ రెండు గంటలు, మూడు గంటలు సమయంలో జరిగింది.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఇందాక చెప్పాను.

శ్రీ డి. వెంకటేశం :—గౌరవ సభ్యురాలు చెప్పినది—టాంక్‌బండ్‌పైన ఫిలిం తీసేటప్పుడు కొన్ని గంటలుపైన ట్రాఫిక్ బంద్ అయింది. వేరే డైవర్షన్ రోడ్ లేదు గదా? అటువంటప్పుడు పబ్లిక్ ఇన్‌కన్వీనియన్స్ గురించి ఆలోచించిందా? అటువంటి ఆర్డర్స్ యివ్వకుండా ఆలోచిస్తుందా? At least in future, whether the Government would consider my suggestion not to inconvenience the public ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—రోడ్ కంప్లీట్‌గా క్లోజ్ చేస్తే కలెక్టరు దానికి కాంపిటెంట్ అథారిటీ నోటిఫై చేయాలి పేపర్‌లో పబ్లిష్ చేయాలి. షూట్ చేస్తూ పోతే అన్ ఎక్స్‌పెక్టెడ్‌గా క్రౌడ్ గాదర్ అవుతుంది. ఇటువంటి వాటి విషయంలో తప్పకుండా యికముందు చర్య తీసుకుంటాము.

## PERSONS SENT BY EMPLOYMENT EXCHANGE FOR APPOINTMENT IN BHARAT HEAVY PLATES AND VESSELS AT VISAKHAPATNAM

829—

* 4014 Q.—Sri P. Sanyasi Rao :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) the trade-wise number of persons sent by Employment Exchange in 1973 for appointment in Bharat Heavy Plates and Vessels at Visakhapatnam ;

(b) the number of them that have been selected for interview and the number of candidates who have not been called for interview ;

(c) whether it is a fact that the management has taken some candidates on their own accord by ignoring those sent by the employment exchange : and

(d) if so, the action taken by the Government when the candidates sent by the Employment Exchange have been ignored?

The Minister for Labour (Sri L. Laxman Das):—(a) A statement is placed on the Table of the House.

(b) 1286 candidates were called for interview and 1761 were not called for interview.

(c) Yes, Sir.

(d) No action is contemplated under the provisions of the Employment Exchanges (Compulsory Notification of vacancies) Act, 1951 against the company for having appointed some candidates without the media of the Employment Exchanges.

STATEMENT VIDE CLAUSE (a)

| Sl. No. | Trade | Number of Candidates sent by the Employment Exchange during the year 1973. |
|---|---|---|
| 1. | Junior Draftsman Tools Design. | 10 |
| 2. | Female Nurse | 10 |
| 3. | Accountants | 33 |
| 4. | Junior Draftsman (Electrical) | 15 |
| 5. | Junior Draftsman (Instrumentation) | 14 |
| 6. | Chargeman | 82 |
| 7. | Telephone Operator | 14 |
| 8. | Junior Planner | 58 |
| 9. | Scientific Assistants | 59 |
| 10. | Junior Craftsman | 10 |
| 11. | Draftsman Piping | 82 |
| 12. | Tracer | 5 |
| 13. | Time Keeper | 122 |
| 14. | Junior Steno | 9 |
| 15. | L. D. Clerk | 204 |
| 16. | Field Assistant | 12 |
| 17. | Laboratory Attender | 10 |
| 18. | Cook-cum-bearer | 10 |
| 19. | Sweeper | 50 |
| 20. | Fire Fighter | 29 |
| 21. | Fire Engine Driver | 28 |
| 22. | Cleaner | 1 |
| 23. | Messenger | 80 |
| 24. | Security Guard | 127 |
| 25. | Male Nursing Orderly | 6 |
| 26. | Electrician | 149 |
| 27. | Machinist | 116 |
| 28. | EOT Crane Operator | 30 |
| 29. | Welder | 420 |
| 30. | Fitter (Assembly) | 438 |
| 31. | Mechanical Fitter | 25 |
| 32. | Slinger/Rigger | 167 |
| 33. | Maker/Layout man | 25 |
| 34. | Gas Cutter | 70 |
| 35. | Fitter Apprentice | 32 |
| 36. | Welder Apprentice | 35 |
| 37. | Blacksmith Apprentice | 6 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 38. | Carpenter | 24 |
| 39. | Mason | 40 |
| 40. | Grinder-cum-chipper | 70 |
| 41. | Blacksmith | 48 |
| 42. | Turner | 192 |
| 43. | Tool Maker | 24 |
| 44. | Auto Electrician | 7 |
| 45. | Vehicle Mechanic | 3 |
| 46. | Fitter (Electrical) | 19 |
| 47. | Electrician (Motor Winder) | 10 |
| 48. | Shot Blasting Operator | 5 |
| 49. | Electrician (Electronic Control) | 10 |
| | Total | 3,047 |

శ్రీ పి. సన్యాసిరావు :—మొత్తం 3,047 మందిని పంపారు. ఎంప్లాయిమెంట్ నుంచి కొంతమందిని పిలిచారు. కొంతమందిని మానివేశారు. కొంతమందిని పంపి కొంతమందిని మానివేసేటప్పుడు ఎందుకు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ దానిమీద సరైన యాక్షన్ తీసుకోవాలి?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—3,047 మందిలో 1285 మందిని పిలిచారు, దీనిపై వెంటనే మేము ఢిల్లీ ప్రభుత్వానికి వ్రాశాము. స్ట్రిక్ట్‌గా ఫాలో కమ్మని ఢిల్లీ ప్రభుత్వ యిన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి, మళ్లీ మేము వ్రాసేటప్పుడు వారు, యిటువంటి యిరెగ్యులారిటీస్ ఉండేటప్పుడు పర్సనల్ ఆఫీసర్స్ అందరిని పిలవండి అన్నారు. నేను కొద్ది రోజులలో పర్సనల్ ఆఫీసర్స్‌ను పిలిచి యిటువంటి యిరెగ్యులారిటీస్ కమిట్ కాకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తాము. లేనప్పుడు ఈ యాక్ట్‌ను అమెండ్ చేసుకోకపోతే చిక్కులు ఉన్నాయి. ఇటువంటివి ఎన్ని యిరెగ్యులారిటీస్ జరుగుతున్నాయో యిన్‌ఫర్మేషన్ అడిగాము.

శ్రీ పి. సన్యాసిరావు :—అన్యాయం జరిగిందని మంత్రిగారు చెప్పారు. 1973 లో అన్యాయం జరిగింది అని మంత్రిగారు గుర్తించిన తరువాత యిప్పుడు 1974 ఆగస్టులో మంత్రిగారు పిలిపిస్తారు. దేనికి మీరు పిలిచేది ?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—1974 లో ఈ కరెస్‌పాండెన్స్ ఆరంభించాము 1973 లో వారికి తెలుసు. వెంటనే యాక్షన్ తీసుకోలేదు. మేము వ్రాసిన తరువాత సెంట్రల్ గవర్నమెంట్ నుంచి మొన్ననే లెటర్ వచ్చినది. ఆ లెటర్‌ను ఆధారం చేసుకొని పర్సనల్ ఆఫీసర్స్‌ను పిలిచి యింటువంటి అన్యాయాలు జరుగకుండా స్ట్రిక్ట్‌గా ఫాలో కావాలని దీనికి సంబంధించిన మినిస్ట్రీ యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు. కాని యాక్ట్‌లో లూప్‌హోల్స్ ఉండడం వల్ల యిటువంటిది చేస్తున్నారేమో? అటువంటిది లేకుండా ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. నరసయ్య (పాలకొండ) :—విశాఖపట్టణం జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ద్వారానే భర్తీ చేస్తున్నారా? స్టేట్ లెవెల్‌లో ఉండే వారికి కూడ జిల్లా మొత్తంలో తీసుకొని అప్పాయింట్ చేస్తున్నారా? హరిజనులకు రిజర్వేషన్స్ భర్తీ చేస్తున్నారా లేదా?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—విశాఖపట్టణం జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ నుంచే పిలిచారు. ఈ రిజర్వేషన్స్ సక్రమంగా లేదని వ్రాయడం జరిగింది.

శ్రీ సి దాస్ :—ఒక విశాఖపట్టణం నుంచే డిఫరెంట్ కాటగరిలో ఎక్స్చేంజ్ నుంచి కాల్ ఫర్ చేశాము అన్నారు రాష్ట్రం మొత్తం మీద ప్రతి జిల్లాలో ఉండే డిఫరెంట్ కాటగరిలో పిలిపించారా? అట్లా పిలిపించకపోతే యికముందు అయినా పిలిపించే అవకాశాన్ని యిస్తారా?

శ్రీ ఎల్ లక్ష్మణదాస్ :—ఇప్పుడున్న ఎరేంజ్ మెంట్ ప్రకారం ఆ జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ నుంచే తీసుకోవడం జరుగుతున్నది. లోకల్ అనేది 7 జోన్స్ చేసుకున్నాము. అది ఫైనలైజ్ అయిన తరువాత వాటిమీద మనం మార్పుకోవలసిన అవసరం ఉంటే మార్పుకుందాము.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డి (వాయిల్‌పాడు) :—బైట రాష్ట్రం నుంచి వచ్చినవారికి యిక్కడ ఉద్యోగాలు యిస్తున్నట్లగా తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. అటువంటి దానికి కారణాలు అయిన పర్సనల్ అఫీసర్స్‌ను ఆ ప్రాంతం వారినే పెట్టేదానికి ప్రయత్నం చేస్తారా? అవుట్‌సైడ్ ది స్టేట్ పర్సనల్ ఆఫీసర్స్ పెట్ట కూడదు. స్టేట్‌లో ఉండే వారినే అప్పాయింట్ చేస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :—అవుట్‌సైడర్స్‌ను అలా చేయవద్దని చెప్పడం సాధ్యం కాదు కాని 500 రూపాయల తక్కువ ఉన్న వారిని స్టేట్‌లో ఉన్న ఆంధ్రులకే లోకల్ పీపుల్‌నే తీసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వం చెప్పినది, స్ట్రిక్ట్‌గా ఆ కార్యక్రమం గురించి ఆలోచన చేస్తున్నాము. అవుట్‌సైడర్స్‌ను తీసుకువచ్చి ఏర్పాటు చేసేటప్పుడు వీటిపై కూడ కట్టుదిట్టాలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నాము.

9.40 a m. శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :—నా ప్రశ్న అమరనాథరెడ్డిగారు కొంత వేశారు. యిప్పుడు యీ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజెస్ ద్వారా యితర రాష్ట్రాలవారి పేర్లు పంపించకుండా సరియైన కట్టుదిట్టాలు చేస్తారా? పర్సనల్ ఆఫీసర్సు యిక్కడ వుండడంవల్ల, వారి ఎడ్రెసెస్ యిచ్చి, యిక్కడి నుండి పంపిస్తున్నారు ఆ విధంగా యితర రాష్ట్రాలవారి పేర్లు వెడుతున్నవి. అందువలన, యితర రాష్ట్రాలవారి పేర్లు వెళ్ళకుండా చేయడానికి తగు కట్టుదిట్టాలు చేస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :— యిప్పుడు ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజెస్‌లో లోకల్‌గా వున్నవారి కేరాఫ్ ఎడ్రెసులతో రిజిస్ట్రేషన్సు జరుగుతున్నవి దాని గురించి, ఏ విధంగా కట్టుదిట్టాలు చేయాలని పరిశీలన చేస్తున్నాం. ఒకసారి రిజిస్టర్ అయితే అతను లోకల్-మాన్ అయిపోతున్నాడు, రిజిస్ట్రేషన్ దగ్గరే ఎటువంటి కట్టుదిట్టాలు, ఏ విధంగా చేయాలనేది ఆలోచిస్తున్నాం.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— యిప్పుడు మంత్రిగారు చెప్పిన దానినిబట్టి — విశాఖపట్నం ఎక్ఛేంజ్‌లో రిజిస్టర్ అయినవారికి మాత్రమే

ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లుగా చెప్పారు. కాని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికంతటికీ సంబంధించినటువంటిది. రాష్ట్రమంతటా యాజిటేషన్ చేసి సంపాదించుకున్నట్టిది. అదిగాని, హెవీ ప్లేట్స్‌గాని యింకొకటిగాని, రాష్ట్రంలోనివారందరికీ అవకాశం వుండేట్లు అన్ని ఎక్ఛేంజెస్ నుండి పేర్లు పంపించి రిక్రూట్ చేసేట్లు చూస్తారా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—యింతవరకు ఆలోచన లేదుగాని, యిప్పుడు సభ్యులు చెప్పిన విషయం, అది ఎంతవరకు సాధ్యమౌతుందో పరిశీలన చేస్తాం.

శ్రీ యం. నాగిరెడ్డి :— యిప్పుడు మన రాష్ట్రంలో పరిశ్రమలు తక్కువ, నిరుద్యోగం ఎక్కువ అయిన పరిస్థితి వున్నది. గత మంత్రివర్గంయొక్క సమావేశంలో యిప్పుడు ముఖ్యమంత్రిగా వున్నవారు అప్పుడు పరిశ్రమల మంత్రిగా వున్నప్పుడు — యీ లోకల్‌గా వుండేవారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని అనడం, అసెంబ్లీలో స్టేట్‌మెంట్ కూడా చేయడం జరిగింది. హైలీ టెక్నికల్లీ క్వాలిఫైడ్ అయిలేను, మన వద్ద అటువంటి వారు లేకపోతేను తప్ప, మన ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నవారికే యిచ్చేటట్లు చూస్తామని వారు చెప్పడం జరిగింది. కాని, యితరులే ఎక్కువగా పోతున్నట్లు కనబడుతున్నది. యిప్పటికైనా ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజెస్ ద్వారా లోకల్ పీపుల్ మాత్రమే వెళ్ళేటట్లుగా స్టాట్యుటరీ ప్రొవిజన్ వుండేట్లు, లోకల్ పీపుల్‌కే ఉద్యోగావకాశాలు మన పరిశ్రమలలో వచ్చేట్లు, తీసుకువస్తారా ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :-యీ ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజెస్‌కు సంబంధించి యీ యాక్టును, కొంచెం, అమెండు చేయవలసిన అవసరమున్నది. ప్రస్తుతం యితరులు బయటినుంచి వచ్చే అవకాశం ఎక్కువగా వున్నట్లు కన్పిస్తున్నది కాబట్టి, ఈ విషయమై మనం చాలా స్ట్రాంగుగా సెంట్రల్ గవర్నమెంటుకు రిప్రజెంట్ చేశాము. రేపు ప్రొద్దున్న పర్సనల్ ఆఫీసర్స్ మీటింగు పెట్టబోతున్నాను. వారితో ఆలోచన చేయడం జరుగుతుంది. ఇటువంటి ఆటంకాలు వున్నాయి కాబట్టి యాక్టు అమెండు చేయవలసిన అవసరం వున్నదని గమనిస్తున్నాము. దానిని గురించి పరిశీలన చేస్తున్నాము.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :-ఇండస్ట్రీస్ వున్నచోట లోకల్ పీపుల్‌కు, ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజెస్ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారన్నారు. దీనివలన, ఇండస్ట్రీస్ లేని జిల్లాలలోనివారికి ఎక్ఛేంజెస్‌ద్వారా అటువంటి అవకాశాలు లేకుండా పోతున్నాయి. అటువంటప్పుడు ఇప్పుడు ఇండస్ట్రీస్ లేని ఆయా జిల్లాలలో ఇండస్ట్రీస్ వెనువెంటనే ఏర్పాటుచేసి యీ సమస్యను పరిష్కరిద్దామనుకుంటున్నారా; లేక వీరిని ఆ ఇండస్ట్రియల్ ఏరియాస్‌కు తరలించడం ద్వారా పరిష్కరిద్దామనుకుంటున్నారా ? ప్రభుత్వం దీనిని గురించి ఏమి ఆలోచిస్తున్నది ? ఇండస్ట్రీస్ లేని జిల్లాలలో వారికి ఉద్యోగావకాశాలు ఏ విధంగా కల్పించాలనుకుంటున్నారు ?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—వారు చెప్పింది చాలా ముఖ్యమైన విషయం. దానిని గురించి కూడా చాలా పరిశీలన చేయాలి

శ్రీ సి.వి.కె రావు :—మూడు వేలమందిలో 1200 మందిని తీసుకున్నారని చెబుతున్నారు. దీనిలో, ఏ ఏ డిస్ట్రిక్ట్సునుంచి ఎంతమందిని తీసుకున్నారు? విశాఖపట్నం నుంచి ఎంతమందిని తీసుకున్నారు? ఆ ఫిగర్సు వున్నాయా?. రెండవది—జూనియర్ డ్రాఫ్ట్స్‌మన్ పదిమంది ఎప్లయ్ చేశారన్నారు; అందులో ఎంతమందిని తీసుకున్నారు? ఫిమేల్ నర్సెస్ పదిమంది అన్నారు; ఎంతమందిని తీసుకున్నారు? ఎకౌంటెంట్స్ 30 మంది అన్నారు; అందులో ఎంతమందిని తీసుకున్నారు?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—3047 మందిని పంపితే, ఇంటర్వ్యూకు పిలిచినది 1236 మంది. అందులో 338 మందిని ఎప్పాయింట్ చేశారు. వీరు ఎవరు? ఎక్కడ నుంచి వచ్చారు! ఈ రాష్ట్రం వారేనా? అని ఎక్ఛేంజ్ వారిని అడిగాము. ఆ ఫోగట్టా వచ్చిన వెంటనే తెలియజేస్తాను.

శ్రీ సి.వి.కె రావు :—ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనిపై హాఫెనవర్ డిస్కషన్ ఎలవ్ చేయాలి. పాలసి ఆఫ్ ది గవర్నమెంట్ ఇన్‌వాల్వ అయివున్నదిందులో

Mr. Speaker :—We will consider

* Sri Syed Hasan (Charminar) :—Earlier priority was shown to the Cardholders Even that one family and one job is not done. What are the special reasons for that?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— ఈ వన్‌జాబ్ ఫర్ ఎన్ ఫామిలీ అనేది కూడా ఇప్పుడు వున్నది. దీనిలో కొన్ని అవకతవకలు జరుగుతున్నవని, దొంగ సర్టిఫికేట్స్ వస్తున్నవని అన్నారు వాటిగురించి కూడా మేము ఎంప్లాయ్‌మెంటు ఎక్ఛేంజ్‌ను అడిగాము, ఎన్ని పేర్లు అటువంటివి వున్నాయని, ఇప్పుడు ఎప్పాయింట్ అయిన వారిలో కూడా ఎంతమంది వారి ఫామిలీలో వారు జాబ్స్‌లో వున్నవారు వున్నారు? ఆ విషయం కూడా తెలుసుకోవడానికి అడిగాము.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల):— ఇందాక వారు చెప్పిన సమాధానములో యిది విశాఖపట్నం జిల్లాకే పరిమితమైనట్లు, రాష్ట్రం మొత్తానికి సంబంధించి చేయడానికి పరిశీలిస్తామని అన్నారు. దీనిలో పరిశీలన ఏమిటి? మాకు అర్థంకావడంలేదు. లోకల్ అనే పదం వాడారు. వారు పొరబాటు అభిప్రాయంలో ఏమైనా వున్నారేమోనని నేను వారిని ప్రశ్న అడుగుతున్నాను. ఇప్పుడు మనకు చెప్పిన లోకల్ నిర్వచనానికి, యీ యిండస్ట్రీస్‌లో జరిగే అప్పాయింట్‌మెంట్సుకు సంబంధంలేదనే విషయం ప్రభుత్వం గుర్తిస్తున్నదా? రెండవది— ఇటువంటి స్టేట్ మొత్తానికి సంబంధించిన ఇండస్ట్రీస్‌లో ఉద్యోగావకాశాలు వచ్చినప్పుడు స్టేట్ మొత్తం మీదవున్న అన్ని ఎక్ఛేంజెస్ నుంచి పిలిపించడానికి— పరిశీలన కాదు, ఆలోచన కాదు, ఒక ఖచ్చితమైన హామీ యిస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— లోకల్ అనేది— అది వేరు. సిక్స్‌పాయింట్ ఫార్ములా సందర్భంగా ఆ లోకల్ అన్నది వేరు: ఇప్పటివరకు జరుగుతున్న దేమిటంటే—ఏ జిల్లాలో ఇండస్ట్రీ వుంటే ఆ జిల్లా ఎక్స్‌ఛేంజ్ నుంచి పంపిస్తున్నారు. మొత్తం రాష్ట్రంలోని వారందరి గురించి, ఇండస్ట్రీస్ లేని జిల్లాలలోని వారిగురించి గౌరవసభ్యులు సూచించారు. కొన్ని జిల్లాలలో ఇండస్ట్రీస్ లేవు. వారికి ఏ విధంగా ఉద్యోగావకాశాలు కల్పించాలి; యివన్నీ పునఃపరిశీలన చెయ్యాలి; అన్ని ఎక్స్‌ఛేంజెస్ నుంచి పంపించాలా; ఏ రేషియోలో పంపించాలనే యీవిషయాలన్నీ ఆలోచించాలి.

శ్రీ కోన ప్రభాకరరావు:— పునఃపరిశీలన అంటే— ఆ పరిశ్రమ ఏ జిల్లాలో వుంటే ఆ జిల్లాలో వారినే పిలవాలని ఇప్పుడు గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్స్ ఏమైనా వున్నాయా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— ఇప్పుడు ఆ ఎక్స్‌ఛేంజ్ నుంచే పంపిస్తున్నారు.

శ్రీ యం. బాగారెడ్డి:— మంత్రిగారు, ఇప్పుడున్న ఎంప్లాయ్‌మెంటు యాక్టులో యిబ్బంది వుంది కాబట్టి దానిని అమెండు చేయాలని అన్నారు. ఆ అమెండుమెంటు యీ సెషన్‌లోగానే తెచ్చే అవకాశాలున్నాయా? రెండవది— మనం ఆ డిస్ట్రిక్టు, యీ డిస్ట్రిక్టు అని చూస్తున్నాంగాని, పెద్ద ఇండస్ట్రీలో చూసినట్లయితే, బయటివారే ఎక్కువగా వున్నారు. కాబట్టి అటువంటి యిబ్బంది ప్రభుత్వానికి వుంటే ఆ అమెండుమెంటు యీ సెషన్‌లోనే తీసుకువస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— మనం యీ అమెండుమెంటు తీసుకురావడానికి అవకాశంలేదు. ఇది గవర్నమెంటాఫ్ ఇండియా యాక్టు.

శ్రీ ఎ. అప్పన్నదొర:— హైదరాబాదులో వున్నటువంటి సెంట్రల్లీ స్పాన్సర్డు ఇండస్ట్రీస్‌లో కూడా పిలిపించే అవకాశం, ఈ విషయంలో, పరిశీలిస్తారా?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:— ఇప్పుడు నేను అదే చెప్పాను. ఇండస్ట్రీస్ వున్నచోట అక్కడ వున్నవారే బెనిఫిట్ పొందుతున్నారు కాబట్టి, ఇది అందరికీ వర్తించేటట్లుగా, ఇండస్ట్రీస్ లేని జిల్లాలకుకూడా వర్తించేటట్లుగా చేయడం గురించి ఆలోచించడం మంచిదని అనిపిస్తున్నది

శ్రీ డి. వెంకటేశం:— వైజాగ్, హైదరాబాదు జిల్లాలలో యీ యిండస్ట్రీస్ వుండడంవల్ల— people who have registered in the districts, because of the local definition, those are not benefited. But the people in particular districts and registered are benefited. It is a burning problem, because the people registered in other districts are not getting the benefit. Will the Government fix a date to make necessary arrangements for this purpose.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—ఆ డేట్ ఇప్పుడు ఫిక్స్ చేయడం సాధ్యంకాదు.

Mr. Speaker:- Questions and Answers are over.

## WRITTEN ANSWER TO QUESTION

### NATIONAL HIGHWAYS PASSING THROUGH MUNICIPAL LIMITS IN THE STATE

4350 (Starred)Q.— Sri Nimmala Ramulu —Will the hon. Minister for Public Works be pleased to state :

(a) what are the National Highways which pass through the Municipal limits in our State;

(b) whether these roads are maintained by the Government of India ; and

(c) if not, the reasons therefor ?

A.—

(a) National Highway Nos. 4, 5, 7, 9 and 43.

(b) & (c) The portions of National Highways which pass through the Municipal limits having a population of 20,000 or more are not classified as National Highways. Therefore such portions of National Highways are not maintained with the funds of the Government of India. The portions of National Highways passing through towns having a population of less than 20,000 are being maintained with the funds of the Government of India.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re; FORCIBLE COLLECTION OF SURVEY CHARGES FROM RYOTS.

9-50 a.m. శ్రీ బి రామశర్మ:— అధ్యక్షా, నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకాలో ఆంధ్ర పద్ధతి సర్వే జరిపిన సందర్భంలో 4 లక్షల 30 వేల 361 రూపాయల 5౦ పైసలు చార్జెస్ పేరుతో రైతుల మీద వేస్తున్నారు. ప్రభుత్వం తరువాత యీ సర్వేను రద్దు కూడా చేసింది మిగతా జిల్లాలలో, యితర తాలూకాలలో యీ సర్వే జరపబడలేదు. అక్కడ రాళ్లు వేయడానికి కూడా ఏర్పాట్లు జరగలేదు సర్వే చార్జస్ పేరుతో నాలుగు లక్షల రూపాయలు రైతుల నుంచి వసూలు చేయాలని దారుణంగా ఒత్తిడి చేయడం, పశువులను జప్తు చేయడం, యిండ్లలో చొరబడి బిందెలు జప్తుచేయడం వంటివి చేస్తూ తీవ్రమైన అలజడి కలుగచేస్తున్నారు. సర్వేయే రద్దు చేసినప్పుడు రైతుల మీద యీ విధంగా యీ చార్జస్ వసూలుచేయడం సరైనది కాదు. కాబట్టి యీ సర్వే చార్జీలను పూర్తిగా రద్దుచేయాలని కోరుతున్నాను.

Sri M. V. Krishna Rao :—Sir, The Survey and Boundaries Act, 1923 which was applicable to the Andhra Region, was extended to the Telangana Region with effect from 1-8-1959. The Government ordered the resurvey of the entire Telangana Region under D & O (Diagnal and Offset) System. Accordingly, the resurvey under D & O System was taken up in Ramannapet Taluk of Nalgonda District under the Survey and Boundaries Act, 1923 and the Rules framed there under. According to the above provisions of the Act, the cost, if any, of the labour employed and of the Survey marks used in any survey notified under Section 5 of the Act, shall be

determined and apportioned in the prescribed manner among the persons who have any interest in the land or in the boundaries of which the survey has been ordered and shall be recoverable from such persons as an arrear of land Revenue. The Survey marks used and labour employed shall be supplied in the first instance at the cost of the Government. The total charges advanced for any Government village or part there of, shall be apportioned on the lands Surveyed in proportion to the area thereof in the manner prescribed.

According to the rules under the S & B Act, 1923, the rate per acre for the recovery of the cost of Survey marks and hired labour may be worked out when a substantial area has been Surveyed in a Taluk and provisional demands can be issued to the ryots concerned. Final demand will have to be worked out after all the villages in the Taluk are surveyed completely. The rules, therefore, provide for the recovery of the charges without waiting for implementation of the resurvey records which will only be done after all the formalities such as hearing of land complaints etc. are completed and final notification under Section 13 of the S & B Act, is issued. In the present case, No. VI Survey Party, Vijayawada (now defunct) conducted the Survey Operations in Ramannapet Taluk of Nalgonda District, utilising the Temporary Advance sanctioned by Government from time to time towards the cost of hired labour & Survey Stones. After working out cost rates, which were approved by the Board, the Assistant Director of that Survey Party, sent the demand statements (village wise) amounting to Rs. 5,39,740-71 to the Collector, Nalgonda for collection of ryot's share for demarcation charges which inculude cost of Survey Stones planted and cost of labour employed from the concerned Pattadars. Out of this provisional demand an amount of Rs. 844.650 only has been collected so far, leaving a balance of Rs. 5,38,896-06. The Collector, Nalgonda, was requested to collect this amount as the areas are heavy and long pending. Thus the collection of Survey charges from the ryots which was done under the provisions of S & B Act, is legal.

As regards demarcation of fields with Survey Marks (Stones) there is difference between the Telangana System of Survey and the D & O System of Survey under the S & B Act, 1923. Under the S & B Act and the Rules framed there under, fixing of Survey Marks (Stones) is necessary only at Trijunctions of Survey Fields and bends of Poramboke fields or subdivisions; Traverse Stations and bends to minor circuit fields etc. There is need under the said rules, to fix stones at each of the bends of a boundary between Patta fields.

Eventhough Government have since suspended the operation relating to resurvey of the Villages in the Telangana Region under the D & O System, the recovery of the cost of Survey Marks from the ryots concerned cannot be waived as the same is lawfully due to the Government who under take the operation advancing large sums of money.

The Survey operations already conducted will be finalised in accordance with the Survey & Boundaries Act in due course and this process cannot hold up the recovery of the dues from the ryots concerned.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, సర్వే చేసినప్పుడు రాళ్ళుకూడా వేయలేదు. చేసిన సర్వే అంతా సస్పెండ్ చేశారు. అటువంటప్పుడు— రాళ్లు వేయకుండా, డీమార్కేషను లేకుండా, ఏమీలేకుండా 5 లక్షల రూపాయలు రైతుల నుంచి వసూలుచేయడంలో ఔచిత్యం ఏమివున్నది?

శ్రీ ఎం. వి. కృష్ణారావు:— సర్వే చేశారు, రాళ్ళు కూడా వేశారు. తెలంగాణా రూల్సు ప్రకారం సర్వే వేరు, ఇప్పుడు చేసిన సర్వే వేరు. ఆ సర్వేలో ఎక్కడ బెండ్స్ వుంటే అక్కడ రాళ్ళు వుండేవి, యిప్పుడు బౌండరీస్‌ను బట్టి రాళ్లు వేయడం జరిగింది. వేసిన రాళ్లకు, లేబరుకు, గవర్నమెంటు ఎడ్వాన్సు చేసిన డబ్బు మాత్రమే యిప్పుడు రికవర్ చేయడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENT TO A. P. AGRICULTURAL LANDS (PROHIBITION OF ALIENATION) RULES, 1972 (G. O. MS. NO. 410, REVENUE, DT. 27-4-74)

Sri M. V. Krishna Rao :—Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Agricultural Lands (Prohibition of Alienation) Rules, 1972 issued with G. O. Ms. No. 410, Revenue dated 27-4-1974 and published at page 1 of the Rules Supplement to Part II Extraordinary of the Andhra Pradesh Gazette dated 30th May, 1974 as required under Section 8 (2) of the Andhra Pradesh Agricultural Lands (Prohibition of Alienation) Act, 1972.

### AMENDMENT TO RULE 39 OF THE RULES FOR THE SUPPLY AND DISTRIBUTION OF STAMPS

Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table a copy of the amendment issued to Rule 39 of the Rules for the supply and distribution of stamps approved in Government Memo. No. 283-/U2/72-7, dated 26-1-1974 and published at page 411 of Part II of Andhra Pradesh Gazette dated 14th March, 1974 as required under section 75-A (2) of the Indian Stamp Act.

Mr. Speaker :—Papers laid on the Table.

Sri K. Ramanadham :—This is an important Rule. Of course. it relates to the Act. As regards the ommission of a Clause can the Minister explain what has been omitted and what is the object. In the case of an amendment to the Act, it has been the practice here to place both the amended Act and original section. Here whenever it is placed on the Table without any explanation and without anything, we are not able to understand what is dropped and what is the purport of it. Can the Minister explain what has been dropped?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—డిటేయిల్స్ కావాలంటే తరువాత ఇస్తాము.

శ్రీ కె. రామనాథం :—ఇందులో ఒక రూలు వదిలేశారు. ఇది వ్యవసాయ భూముల అమ్మకాలను నిషేధించే రూల్సుకు సంబంధించినది. అదేమిటో సభ్యులకే తెలియకపోతే ఇక ప్రజలకు ఏమి తెలుస్తుంది? This relates to the prohibition of alienation of agricultural lands.

Sri Vanka Satyanarayana :— Sir, this is an amendment to the Andhra Pradesh Agricultural Lands (Prohibition of Alienation) Rules, 1972. The amendment is : ' In rule 3 of the said rules, clause (a) shall be omitted and clauses (b) and (c) shall be relettered as clauses (a) and (b) respectively" అని వ్రాశారు యిందులో. ఏమిటి తీసేస్తున్నారు? ఏమి తీసేస్తున్నారో, ఏమి యాడ్ చేస్తున్నారో వివరం లేకుండా యిట్లా ముసుగులో పెట్టడం న్యాయం కాదు. చేయవలసిన కీడు తెలిసో, తెలియకో మొన్న చేసేశారు. ఆ యాక్టు యొక్క స్పిరిటునే దెబ్బ కొట్టే ప్రయత్నం చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—వివరాలు కావాలంటే తరువాత సబ్‌మిట్ చేస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మాకు కొన్ని అనుమానాలు వచ్చాయి. దానిని ఎక్స్‌ప్లెయిన్ చేయాలి.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇక్కడ సభవారికి తెలియకుండా టేబిలుపై పెట్టడం మంచిది కాదు.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :—కంపారిటీ స్టడీకి ఒరిజినల్ పెట్టండి.

Mr. Speaker :—He said he would give information. If you want, you can get the clarification tomorrow.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇక్కడ మేము అడిగిన తరువాత క్లారిఫికేషన్ అనే పద్ధతి కాదు. టేబిలుపై పెట్టేటప్పుడు క్లియర్‌గా లేకపోతే ఎట్లా? సమాచారం మీవద్ద ఉండాలి కదా. గ్రంథాలు తెచ్చుకుని మేము చూడాలా? ఏ క్లాజు ఒమిట్ చేశారో మంత్రిగారికైనా తెలియాలి కదా.

Mr. Speaker :—You please consider the difficulty of the Chair. After the papers are laid on the Table, I have gone to the next item. That also is over. Then you come to the first item and then discussion is going on. You should have been alert to ask immediately the papers were put. Let me also read out the procedure at the leying stage. "Only questions about delay in laying the paper or its constitutional validity, etc., may be raised. Questions which seek information regarding that paper are not permitted and no discussion on its merits can be held." Please bear this in mind. You can certainly ask for information.

శ్రీ వి శ్రీకృష్ణ :—నేను ప్రొసీజరు విషయమై మాట్లాడుతున్నాను ఇక్కడ పేపర్లు పెడతారు. ప్రశ్నలకు పెద్ద జవాబులున్నప్పుడు పెడతారు అన్నీ చూచుకోవాలంటే చిక్కుగా ఉంటున్నది. కనీసం మంత్రిగారికైనా ఏది డెలిట్ చేసారో తెలియాలి కదా. ఆ సమాచారం ఇవ్వడానికి ఎందుకు ప్రయత్నం చేయరు ?

మిస్టర్ స్పీకర్ :—వాళ్ళు ఇవ్వాలి, మీరు తెలుసుకోవాలి తప్పు లేదు. అవసరం కూడా ఉంది మనకు కావలసింది సమాచారం కదా. Why not we give time so that he will explain and it will be useful to the House.

శ్రీ సి వి కె.రావు —పేపర్లు ఊరికే చదువుతున్నారు తప్ప సారంశం తెలుసుకోవడం లేదు. 1973 లోనివి 1974 లో పెడుతున్నారు. ఆరు నెలల క్రితానివి ఇప్పుడు పెడుతున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రేపు ఎక్స్‌ప్లెయిన్ చేయవచ్చు దానిని గురించి కాదు నేను చెప్పేది. ప్రొసీజర్ మీద తమ డైరెక్షన్ కావాలి, సభ వారికి తెలియక మంత్రిగారికి తెలియక టేబుల్‌పై పెట్టామంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—ఇక్కడ పెట్టేవి ముందు రోజే మీకు వస్తున్నాయి కదా.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇక్కడ టేబిలుపై పెడతారు

Mr. Speaker :—I will go into the matter. Let proceed to the next item.

## VOTING OF DEMANDS FOR 1974-75

Demand No. XLIII—Mines and Minerals
Demand No. XLI—Industries
Demand No. XLII—Village and Small Industries

శ్రీ కె. వి. కేశవులు (సిరిపూర్) :—అధ్యక్షా, సభ వారి ముందున్న పరిశ్రమల డిమాండును యథాతథంగా బలపరచడానికి నేను ఇక్కడ నిలబడ్డాను.

(Mr. Deputy Speaker in the Chair)

పరిశ్రమలనేవి మూడు ప్రాతిపదికలపై నిర్మాణం చేసుకోవలసి ఉంటుంది. ప్రొడక్షన్, ఎంప్లాయిమెంట్, ఎక్స్‌పోర్ట్స్. ఉత్పత్తి గురించి చెప్పేటప్పుడు ముడి పదార్థాలనేవి ప్రధాన పాత్ర వహిస్తాయి. ముడి పదార్థాలనేవి మూడు విధాలుగా ఉంటాయి స్థానికంగా లభ్యమయేవి. మన దేశంలో లభ్యమయేవి, దిగుమతి అవసరం అయేవి. దిగుమతి చేసుకునే వాటి విషయం వదిలివేస్తే, స్థానికంగా లభ్యమయేవాటి గురించి, దేశంలో లభ్యమయే వాటి గురించి చెప్పుకోవలసి ఉంటుంది దేశంలో దొరికే ఉక్కు, ఇనుము వంటివి రాష్ట్ర ప్రభుత్వం సంపాదించవలసిన అవసరం ఉంది వాటిని తెప్పించి డిస్ట్రిబ్యూట్ చేస్తుంటారు. తెప్పించేటప్పుడు చాలా మందగొడిగా మామూలు మనిషి చేసే ప్రయత్నంకూడా చేయకుండా బాధ్యతారహితంగా చేస్తుంటారు. ఆ విధంగా మనం కొన్ని వేల టన్నులు పోగొట్టుకున్నాం. ఆ విధంగానే కాకుండా, స్టీలు

ఇనుము షీట్లు, రాడ్స్ తెచ్చుకునేటప్పుడు ప్రత్యేకంగా ఒక సీనియర్ ఆఫీసరును కలకత్తాలోనో ప్రిస్టీలు మినిస్ట్రీ వద్దనో ప్రయత్నం చేసేందుకు, పైరవీలు చేయడానికి పెట్టాలని మనవిచేస్తున్నాను చిన్న పరిశ్రమలకు రా మెటీరియల్స్ డిస్ట్రిబ్యూట్ చేయడానికి డైరెక్టరేటులో మాస్టర్ లిస్ట్ తయారు చేసారు. అది ఒక విచిత్రమైన వలయం. అవసరమైనప్పుడు ముడి పదార్థాలు దొరకవు. అవసరం లేనప్పుడు అవసరం లేనిది దొరుకుతుంది దానిని పుచ్చుకోకపోవడమో, మరొకరికి వదలిపెట్టడమో, పుచ్చుకుని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకోడమో చేయడం జరుగుతోంది. కనుక డిస్ట్రిబ్యూషన్ సక్రమమైన పద్ధతిలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. స్థానికంగా దొరికేవి వెదురు, తోళ్లు, ఐరన్ ఓర్, చెరుకు, ప్రత్తి వంటివి ఉన్నాయి. ప్రత్తికి సంబంధించి మనకు ఇంకా నూలు మిల్లులు రావాలి. మనకుండే వెదుళ్ళపై ఆధారపడి రెండు పేపరు మిల్సు ఉన్నాయి. అవి కాకుండా కర్నూలులో ఒకటి, ఇంకా 6-7 మినీ పేపరు మిల్సు పెట్టుకుంటున్నాం, ఐతే వాటికి అవసరమైనంత ఫారెస్టు ప్రొడ్యూస్ ఉందా అనే ఆలోచన అవసరం. అంతేకాక ప్రొడ్యూస్ ఉన్న చోట, దొరికే చోటనే పెడుతున్నారా, లేక మరొక చోట పెడుతున్నారా అనే ఆలోచన ప్లానింగ్‌లో ఉన్నట్లులేదు. క్రొత్త పరిశ్రమ పెట్టేటప్పుడు ఇది వరకే ఉన్న పరిశ్రమ ఎక్స్‌పాన్షన్‌కు కార్యక్రమాలున్నాయా అనేది కూడా ఆలోచించాలి. సిర్పూర్ పేపర్ మిల్సు చూస్తే 4,000 టన్నుల ప్రొడక్షన్ వుంది. 10.10 a. m.
ఎక్స్‌టెన్షన్ 2,000 పెంచబోతున్నారు. నాలుగు మాసాలలో. లక్ష టన్నులు బాంబూ కావాలి. ఆదిలాబాదులో సరిపోదు. ఖమ్మం నుంచి వస్తుంది. ఇంకా 40-50 వేల టన్నులు అవసరం వుంది. వేరేచోట మిల్లులు పెట్టుకుంటే దాని గతి ఏమి కావాలి ? పెట్టుబడి ఏమికావాలి, ఎక్స్‌టెన్షన్ ఏమి కావాలని ఆలోచించవలసిన అవసరం వుంది. అందుచేత రా మెటీరియల్స్ ఆధారం చేసుకుని దాని మీద ప్లానింగు చేయాలి కాని మనం చాలా ఆత్రుతతో ప్లానింగు చేసి రా మెటీరియల్ లేదని బాధ పడితే తరువాత లాభం లేదు. సిర్పూర్ పేపరు మిల్సుకి 30,000 టన్నులు టింబరు కావాలని బాంబూ అవసరం లేదని మనవి చేసుకుంటే ఆ ఫైలు యింకా పెండింగుగానే వుంది. వేయి ఎకరాలో రెండువేల ఎకరాలో లీజుకి యిస్తే మా బాంబూ ప్రొడక్షను మేమే చేసుకుంటాం అని ఫారెస్టు డిపార్టుమెంటును అడిగితే ససేమిరా ఫారెస్టు డిపార్టుమెంటు ఏమీ మాట్లాడడం లేదు ఎంతవరకు రా మెటీరియల్ గురించి సమర్థవంతమైన పాలసీ ఎడాప్ట్ చేయమో అంతవరకు యిండస్ట్రీస్ బాగుపడదని రా మెటీరియల్ సందర్భంలో మచ్చుకు మనవి చేస్తున్నాను. మనం హయ్యస్ట్ ప్రయారిటీ ఎక్స్‌పోర్ట్సుకి యివ్వాలి. ఎక్స్‌పోర్ట్సు విషయంలో మనం భారతదేశం మొత్తంలో చాలా వెనుకబడి వున్నాం. మన దేశం 72 కోట్ల రూపాయలు ఎక్స్‌పోర్టు చేశారు, దానిలో మన వెత్తనం ఏమిటి ? ఎక్స్‌పోర్టు డైరెక్టొరేటు ఏమి పని చేయడంలేదు. ఎబాలిష్ చేస్తున్నామన్నారు. సంతోషం. ఎస్. టి. సి. వారైనా ఏమిచేస్తున్నారు ? ఇంత వరకు ఏ విధముగా చేస్తున్నదీ ఆర్గనైజేషన్ లేదు. అందుచేత ఎక్స్‌పోర్టును బాగా పటిష్టం చేయడానికి కొన్నాళ్లు ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోను హైదరాబాదులో

పెట్టించాలని సరీన్‌గారు వున్నప్పుడు ప్రోపోజు చేశాను. ఆ లెటరు ముట్టిందని సమాధానంకూడా రాలేదు. శాంతా క్రజ్‌ను బొంబే ఫ్రీజోను చేసింది కాండ్లాను ఫ్రీజోనుగా ఏర్పాటుచేశారు ఆటువంటి జోను ఏర్పాటుచేస్తే ఫారిన్ ఎక్స్చేంజి ఆంధ్రప్రదేశ్‌కు సంపాదించడానికి నెయిబరింగ్ స్టేట్సు నుంచి వచ్చిన కమోడిటీస్‌ను ఎక్స్‌పోర్టు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ సలహా చెప్పినప్పటికి ప్రభుత్వం పెడచెవిని పెట్టింది దీని గురించి మంత్రిగారు సమాధానం చెప్పాలని ప్రార్థిస్తున్నాను రెండు సంవత్సరాలనుంచి వారి దగ్గర పడి ఉంది. రా మెటీరియల్స్ మాట వచ్చినప్పుడు ఆదిలాబాదు జిల్లా ఫుల్ ఆఫ్ ఫారెస్టు, కలప ఉంది బాంబూ ఉంది అక్కడ ఎక్స్‌పాన్షను జరగాలి, అక్కడ ప్లయిపుడ్ ఫ్యాక్టరీ, మినీ పేపరు ఫ్యాక్టరీ కావాలి. నల్లగొండ జిల్లాలో ఫారెస్టు లేదు అక్కడ మిని పేపరు ఫ్యాక్టరీ యిస్తున్నప్పుడు ఆదిలాబాదుకు మరి రెండు ఫ్యాక్టరీలు ఎందుకు యివ్వకూడదు? ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ డిసెంట్రలైజేషన్ జరగాలి. ఇండస్ట్రీస్ యిన్ఫ్రాస్ట్రక్టరు కార్పొరేషను ప్రభుత్వం పెట్టింది. డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్ బదులు మరొక ఐ ఎ. ఎస్. ఆఫీసరు కూర్చున్నారు తప్ప అంతకు మించి మార్పు లేదు, మన రాష్ట్రంలో అన్ని ఇండస్ట్రియల్ ఎస్టేట్సును డీసెంట్రలైజు చేయాలి. వాటికి ఆటోనమస్ స్టేటస్ యిచ్చి కోఆపరేటివ్ ద్వారా కంపెనీలా క్రింద ఆటోనమో యిచ్చి మీ ఆఫీసరును ఒకరిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా పెట్టి లోకల్ ఎలిమెంటును బాధ్యతతో వినియోగించకపోతే హైదరాబాదులో కూర్చుని ఆర్డర్సు పాసు చేయడం ఎవరికైనా యూనిట్ కావాలంటే యిక్కడికి వచ్చి వి పి రామారావు చుట్టూ తిరగేటట్లు చేయడం మంచిది కాదు ఆ జిల్లాలో అతని డోరు ముందర అన్నీ జరగాలి. అతడు హైదరాబాదు రావలసిన కర్మ పట్ట కూడదు, డీసెంట్రలైజు చేయాలని కోరుతున్నాను. ఈ డిపార్టుమెంటును రీ ఆర్గ నైజు చేయాలి అని కోరుతున్నాను. ఎందుచేతనంటే జిల్లానుంచి ప్రొపోజలు వస్తే డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్‌కు అసిస్టెంటు డైరెక్టరు ద్వారా పోవడం అక్కడ నుంచి అసిస్టెంటు శక్రటరీ ద్వారా శక్రటరీ ద్వారా మంత్రిగారి దగ్గరకు పోయే సరికి ఆరు మాసాలు పడుతోంది. వేరే స్టేట్సులో ఉన్నట్లుగా డైరెక్టరుకు బదులు కమిషనర్ ఆఫ్ యిండస్ట్రీస్ పెట్టి డైరెక్టరు పోస్టును అబాలిష్ చేయాలని కోరుతున్నాను. ఈ పద్ధతి బొంబాయిలో చాలా సమర్థవంతంగా నడుస్తున్నది, కమిషనరు నుంచి నేరుగా శక్రటరీ లెవెలుకు రావాలి, సీనియరు ఆఫీసరును కమిషనర్ ఫర్ యిండస్ట్రీస్‌గా ఏర్పాటు చేయాలి. అవసరమైతే డైరెక్టొరేటును మూడు భాగాలుగా విభజించి రీజినల్ డైరెక్టర్సును అపాయింటు చేయాలి. ఇండస్ట్రీస్ డైరెక్టరు మారేజి సంతకాలుచేసే రిజిస్ట్రారుగా తయారై వారు చేతులలో ఏమీ లేకుండ పోయింది. ఫారెస్టు డిపార్టుమెంటు మీద అదుపు లేదు. ఎక్సయిజు డిపార్టుమెంటు మీద అదుపు లేదు. రైల్వేతో సంబంధం లేదు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో పలుకుబడి అసలు లేదు. అందుచేత సీనియర్ ఆఫీసరును కమీషనరుగా పెట్టి ఆయా డిపార్టుమెంట్సు డిప్యూటీస్‌ను పెట్టి ఎవరైనా యిండస్ట్రియలిస్టు 50 వేలు పెట్టుబడి పెట్టడానికి పట్టుకుని వస్తే ఒక రూఫ్ క్రిందనే పనులు జరిగేటట్లు ఏర్పాటు చేయకపోతే మన రాష్ట్రంలో యిండస్ట్రీస్ ఏర్పాటు కావని మనవిచేస్తున్నాను. ఈ రిఫార్మ్సుకైనా కనీసం ప్రభుత్వం అంగీకరించాలని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి. కళావతి (మాడుగుల) :— అధ్యక్షా, ఇండస్ట్రీస్ మినిస్టరుగారు ‌శ పెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పదలచు ్నను. మనకు స్టేట్సు మధ్య ఉన్న యింబ్యాలెన్సు పోవాలంటే రాష్ట్రం ‌్రామికంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. అన్ని రాష్ట్రాలతో ‌ కంపేరు చేస్తే పారిశ్రామికంగా చాలా వెనుకబడి ఉన్నాం. స్టేటుగవర్న ‌టు పెట్టవలసినపెట్టుబడులు పెడుతూ చేయవలసిన యింప్రూవ్ మెంట్సు ‌గానే ఉన్నారు. కాని అది సరిపోదు. అందుచేత స్టేటుగవర్నమెంటు చేయవలసిన ఏమిటంటే సెంట్రలు గవర్నమెంటు దగ్గరనుంచి వచ్చే సెంట్రల్ సెక్టారు ‌జెక్ట్సు మన రాష్ట్రంలో స్థాపించిన నాడు పారిశ్రామికంగా మన రాష్ట్రం ‌దుకుపోతుంది. మొదటి రెండు ప్రణాళికలు తీసుకుంటే సెంట్రల్ సెక్టారు ‌జెక్ట్సు క్రింద సెంట్రలు గవర్నమెంటు ఖర్చు 2,500 కోట్లు అయితే ఆంధ్ర ‌ష్ట్రం 45 కోట్లు మాత్రమే. మూడవ ప్రణాళికలో చూస్తే 1267 కోట్లు ఖర్చు ‌ితే ఆంధ్రలో 48.5 కోట్లు మాత్రమే. నాలుగవ ప్రణాళికలో కూడా ‌్యాయము జరగలేదు. అయిదవ ప్రణాళికలోనైనా న్యాయం జరగకుండా ‌తే పారిశ్రామికంగా ప్రగతి సాధించలేము. అందుచేత సెంట్రల్ సెక్టారులోని ‌జెక్ట్స ఎన్ని ఎక్కువ పెడితే అంత ముందుకు పోతాము. దాని గురించి ‌టుగవర్నమెంటు ఏమీ చేయలేదు. ఈ సందర్భంలో స్టీలు ప్లాంటుగురించి చెప్పాలి. ‌ప్పుడో స్టీలు ప్లాంటుకు పూనాదిరాయి వేశారు. వస్తుందన్నారు ఇప్పటివరకు ‌విధమైన వర్కు జరగలేదు. స్థలసేకరణ కూడా జరగలేదు. ఆ వర్కు ‌ందరగా చేయాలని కోరుతున్నాను. అది ఆందోళన తరువాత వచ్చిన ప్రాజెక్టు. ‌ని దానిగురించి ఏమీ జరగకపోవడంవల్ల ఆందోళన కలిగిస్తున్నది.

ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఆ ప్రాజెక్టుకావా ‌ంటే గోదావరి వాటరు డైవర్షను స్కీము కావాలి. దాని గురించి ఎటువంటి ‌ి చేయలేదని చెప్పడానికి సందేహించవలసిన అవసరం లేదు. గోదావరి వాటరు ‌ైవర్షను స్కీము రానంతకాలం విశాఖపట్టణం యిండస్ట్రియల్ బెల్ట్ స్టార్వ్ పోతుంది. ‌నికి కావలసిన సదుపాయాలన్నీ చేసి గోదావరి వాటరు డైవర్షను స్కీములు ‌ర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇన్వెస్టిగేషను పూర్తయినది. 14-15 కోట్లు ‌తుంది. జాప్యం చేసినకొలదీ రైజ్ ఆఫ్ ప్రయిసెస్ వల్ల ప్రాజెక్టు చాలా ఖరీదై ‌ోతుంది. అప్పుడు రెమ్యూనరేటివ్ కాదని వదిలివేయవచ్చు. స్థల సేకరణ ‌కటి, గోదావరి వాటరు డైవర్షను స్కీము రెండు, ఈ రెండు త్వరగా పూర్తి ‌ేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల పరిస్థితి చెప్పాలంటే ‌ండస్ట్రియల్ ఇండెక్స్ Production has decreased during 1973 compared to the position in 1972. Fall in production in respect of cement is 24% in respect of Vanaspathi 10% and so on. ‌దే విధముగా షుగరు ఇండెక్సు నంబరు తీసుకుంటే 69లో 311 ఉంటే 73లో 192 ఉంది. కెమికల్ ఫర్టిలైజర్సు 8811 ఉంటే అది 4447కు వచ్చింది. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుని ఆల్ రౌండ్ గ్రోత్ కోరుతున్నాము. ఈ విధముగా ఎందుకు పడిపోయాయో స్పెషల్ యిన్వెస్టిగేషను చేసి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు స్పెషల్ యింటరెస్టు తీసుకుని లోతుపాతులు చూసి పని చేయాలని కోరుతున్నాను.

పట్టణాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందినది అనుకోవడం పొరపాటు. అందుచేత పల్లెలను కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి రూరల్ ఇండస్ట్రియల్ సర్వేను వేసి ఏ పల్లెలో ఏ రామెటీరియల్సు దొరుకుతాయో పరిశీలన చేసి అక్కడ ఉన్నటువంటి గ్రామాలలో ఒక్కొక్క పరిశ్రమ పెట్టాలని కోరుతున్నాను. కొన్ని పరిశ్రమలు పెడతామనడంతోనే సరికాదు. సరియైన విధంగా ప్రాజెక్టు కూడా ప్రిపేరు చేసి ఎడ్యుకేటు చేసి పరిశ్రమలను పెట్టించే విధముగా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఇండస్ట్రీస్ పెట్టించాలని కోరుతున్నాను.

10.20 a.m. కృష్ణా, గోదావరి డెల్టా ఏరియాస్‌లో వున్న అగ్రికల్చరల్ ప్రాస్పరిటీని ఇండస్ట్రియల్ ప్రాస్పరిటీకి మార్చాలని కోరుతున్నాను. అగ్రికల్చరల్ ప్రాస్పరిటీ నుంచి వచ్చిన ధనమును హోటల్స్ మొదలైన అన్‌ప్రొడక్టివ్ స్కీమ్స్‌పైన పెట్టడము జరుగుతున్నది ప్రొడక్టివ్ స్కీమ్స్‌పైన పెడితే మన రాష్ట్రీభూ ప్రగతికి వస్తుంది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలను తీసుకొంటే కొన్ని చోట్ల ఇండస్ట్రియల్ ఎస్టేట్లను తయారుచేశారు. కొంతవరకు పనిచేస్తున్నాయి. ఇది సరిపోదు ఇంకా కొన్నిచోట్ల డెవలప్ కావాలి. మిగిలినచోట్ల కూడ స్థల సేకరణ చేసి పరిశ్రమలు పెట్టేటట్లు ఏర్పాటుచేయాలి. స్థలసేకరణతో పూరుకోనక వారికి కావలసిన ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లయి, ఫైనాన్షియల్ ఏడ్, రా మెటీరియల్, మార్కెటింగ్ ఫైసిలిటీస్ అన్నీ కలుగచేసి ఇండస్ట్రియల్ ఎస్టేట్సు నడిచేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ప్రజలచేత ఈ పరిశ్రమలను పెట్టిచాలని కోరుతున్నాను. ఇక విశాఖపట్టణము జిల్లాకు వచ్చేటప్పటికి విశాఖపట్టణములో పెద్ద పరిశ్రమలు వచ్చినవి అది వెనుకబడిన జిల్లా కాదని అన్నారు. సంతోషము. కాని స్థానిక ప్రజలకు ఉద్యోగాలు దొరకడములేదు. అక్కడి పర్ కేపిటా ఇన్‌కమ్ ఇతర జిల్లాల పర్ కేపిటా ఇన్‌కమ్‌తో పోల్చిచూసినపుడు అక్కడ చాల తక్కువగా వుందని తెలుస్తుంది అక్కడ వచ్చిన ప్రొడక్షను అక్కడి ప్రజలు అనుభవించడానికికూడా వీలులేకుండా వుంది. అక్కడ యాన్సిలరీ ఇండస్ట్రీస్ పెట్టి, ప్రాజక్టు రిపోర్టులను ప్రజలకు సరఫరా చేసి ఎక్కువ ప్రగతిని సాధించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

Sri Ch. Parasurama Naidu:—Sir, it is agreed on all sides and universally admitted that our State is very backward in the matter of industrial development. But this has degenerated into a mere platitude not being translated into necessary action, nor reflected properly in the matter of the budget allotment. After all, it is said and done in a State of 4 1/2 crores of population and with its wide resources and extent, we have a budget allotment of nearly Rs. 6 crores and odd. That shows the stupendous failure of the Government in realising the magnitude of the necessity. Sir, We have also another platitude which being often spoken for the purpose of galleries while it is not realised in practice or even sincerely sought to be implemented. That is the Village and Small Industries. You will kindly see what a small allotment is made in this budget for that essential purpose.

Now Sir, I have been always trying to impress upon this Government that our primary approach to the industry is the development of agro-industries. Agro-industries serve two purpooses,

the purpose of developing agriculture, the purpose of modernising agriculture and the purpose of industrialising agriculture and then it also makes for industries which will produce consumer goods. We are in the midst of rising prices, because of this failure of the Government to start first things first and to realise that first things should be done first. You will kindly see that even to-day we are still trying to import rigs. We are still trying to import even tubes-whatever we want for the essential purpose of installing an industry, say, for example, even pumpsets. What is the cost of a pumpset? They could have been produced in plenty and to be available. But what is the production Sir?

For example, pesticide is such an essential need as PASUPU is the need for the child, pesticide is the need for the agriculturist. Sir, it is not available. That cannot be obtained. There are various kinds. I do not think many of us are even made aware of the names of these things. Thus, the Agro-industries should have been given the top-most priority. We import tractors from Russia and those tractors having brought here at immense cost, become incapable of being worked. Sir, I know the travail, the difficulties, the pains to which the owner of a tractor in the districts of the State is put to. Whenever a tractor goes to the minor repair, the man in Srikakulam has to go either to Kakinada or Vijayawada. So these small industries and these repairing industries also will have to be provided for. Nothing of the kind has been done. The unfortunate thing is that only Rs. 6 crores are made available by my good friend Sri Basi Reddy. It should be much more.

I see, that for education Rs. 100 crores is the allotment and there is an amount of stupendous waste in the matter. Rs. 42 crores are spent. Very few teachers really attend the schools. I do not mean that we shall not spent on education but avoidable expenditure can be avoided. For example, the Arts Colleges are really not an inevitability at all They can be provided otherwise. Some means of developing funds from the other items should be found for the purpose of providing for industries and particular for agro-industries. In this we have a platitude and we go on repeating that agriculture is the backbone But that realisation, that submission was given to us long ago during the freedom movement and it is now in exercise and not in good use.

I do not like to go into the details of the matter because the time available to me is short. With regard to the Mining Industry, I have only to state one thing. Andhra Pradesh is fortunate in having a large forest area, in having a large mountain area and there are any number of minerals. A survey shall be undertaken so systematically in such a detail that every inch of the soil, i.e. every inch of the forest soil should be covered. I know that in Srikakulam District, in my taluk, in the so called Naxalite area of Gummalakshmipuram there are ever so many mines. They are not even touched or not even visited by the officers concerned. That shows that the intensity of survey is not equal to the tasks of discovering the mineral wealth of this country. Ultimately the industry is dependent upon the discovery of the mineral wealth of the country. For the development of agro-industries, go to the base find out what are the needs for industrialisation of agriculture.

The agricultural products are there. I have been submitting throughout one simple example. In my district there is 36 inches of rain and agricultural products can be easily produced without the aid of any irrigation, simply throwing seed in the rainy season.

10.30 a. m. Enormous quantities can be produced like that. I have brought tapioca cuttings from Kerala for this purpose. When I wanted one ton, they gave 100 pieces. A lot can be produced here. But, utilisation for the same for industrialisation, that know-how is not provided by anybody. Nobody is paying attention. I have addressed the Director of Agriculture some ten years back. The Director of Agriculture says that it is the job of the Director of Industries, and the Director of Industries replied to me that it is the job of the Director of Agriculture. So, nobody pays attention to it. This useful proposition has been lost in its applicability. Then cotton also can be grown. Also sugar. Sugar is now being sold at the rate of Rs. 4 per kilo in the black-market. Srikakulam district alone can produce sugarcane enough for the bringing into production twenty such sugar factories. And it is very difficult thing. The machinery is available. There are co-operative sugar factories and ever so many people are willing to instal these factories. That initiative is not taken advantage of to utilise the maximum potential that is available in various places. So, Sir, my submission is while I do not want to go into details, on the face of it, there is great failure on the part of the Government in giving adequate attention of the industrial development. The very fact that only Rs. 6 crores have been allotted is a sad reflection upon the decisions of this Cabinet in the matter of developing industry. Well, they pay any amount of lip sympathy on the platforms that industries are going to be developed. Wherever the Ministers go, there is a gift of industry without asking even an idea or shape.

(BELL)

శ్రీ పి. గోవర్ధనరెడ్డి ( మునుగోడు ) :— అధ్యక్షా, మనకు చాలా ఉత్సాహకరమైన విషయం ఏమిటంటే వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన బసిరెడ్డిగారు యిండస్ట్రీస్ డిపార్టుమెంటును హోల్డ్ చేయడం; వెనుకబడిన ప్రాంతాలలో దారిద్ర్యాన్ని ఏ విధంగా దూరం చేయాలి అనే విషయాన్ని వారు బాగా ఆలోచిస్తున్నారు. నేను పర్సనల్‌గా వారితో మాట్లాడినప్పుడు బ్యాక్‌వర్డ్ ఏరియాలను యిండస్ట్రియలైజ్ చేయాలి, అన్-ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్‌కు ప్రోత్సాహం యివ్వాలని అని చెబుతూ వుంటారు. వారు ఆ విషయాల్లో శ్రద్ధ తీసుకోవడం మన రాష్ట్ర అదృష్టమని మనవి చేస్తున్నాను.

యిక, మా ప్రాంతం విషయం చెప్పాలంటే నల్గొండ జిల్లాలో ఒక్క యిండస్ట్రీ కూడా లేదు. సూర్యాపేటలో చిన్న యిండస్ట్రియల్ ఎస్టేటు తప్ప, భువనగిరిలో ఏదో చిన్న యిండస్ట్రీ తప్ప నల్గొండ జిల్లాలో చెప్పుకోదగ్గ యిండస్ట్రీ లేదనే చెప్పాలి. నల్గొండ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో రైల్వే లైన్ లేదు. నల్గొండ జిల్లాలో తక్కువ లైన్స్ వున్నాయి. నడికూడి, బీబీనగర్ శాంక్షన్ అయింది, చేపడతామని అంటున్నారు. అప్పుడు అక్కడ ఎక్కువగా యిండస్ట్రీస్ రావడానికి అవకాశం వుంటుందని భావిస్తున్నాను. నల్గొండ, నార్కట్‌పల్లిని ఒక బెల్ట్‌గా యిండస్ట్రీస్‌ను డెవలప్ చేసే విధంగా ప్రయత్నం

చెయ్యాలి. యిండస్ట్రీస్ పెట్టటానికి లైసెన్స్ అడిగేవారిని ప్రభుత్వం ఆ ప్రాంతానికి డైవర్ట్ చేయాలని మనవి చేస్తున్నాను. అక్కడ వ్యవసాయం అభివృద్ధి కావడానికి నీటి సదుపాయాలు లేవు కేవలం యిండస్ట్రీస్ వల్లనే ఆ ప్రాంతం అభివృద్ధి కావడానికి అవకాశం వుంది. నల్గొండలో బ్రిటిష్ యాక్సిన్ కాస్టర్ కాంప్లెక్స్ యిండస్ట్రీ 12 కోట్లతో వస్తున్నది. అది ప్రైవేటు సంస్థ. అలాగే యిండస్ట్రీస్‌కు చెందిన యింజనీర్లు కాస్టర్ కాంప్లెక్స్ పెట్టటానికి లైసెన్సు పొందారు. నల్గొండ చుట్టూ పది, పదిహేను మైళ్ల దూరంలో పెట్టటానికి యిబ్బందికరంగా వుంది. నల్గొండలో నీటి సదుపాయం లేదు. నాగార్జున సాగర్ నుండి ప్రాజెక్టులకు, త్రాగటానికి నీటిని తేవాలని ప్రభుత్వం చాలా కాలం నుండి ఆలోచిస్తున్నది. కోటి రూపాయల ఎస్టిమేషన్ వుంది. ఇంతవరకూ ఎలాంటి చర్య తీసుకోలేదు. త్వరగా నీటిని తెప్పించాలని కోరుతున్నాను. బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌గా కొన్నిటిని డిక్లేర్ చేశారు. నల్గొండ పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. దానిని అందులో ఇన్‌క్లూడ్ చేయలేదు. చింతపల్లి బ్లాకు, దేవరకొండ బ్లాకు, పెదకూర బ్లాకు వున్నాయి. చింతపల్లి బ్లాకు డ్రై ఏరియా. వ్యవసాయానికి అవకాశం లేని ఏరియా. ఆ ప్రాంతాలను ఇండస్ట్రియల్‌గా బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌గా డిక్లేర్ చేయాలి. అక్కడకూడా ఇండస్ట్రీస్ వచ్చేట్లు చూడాలి. హెవీ ఇండస్ట్రీస్‌కు లైసెన్సులు ఇస్తున్నారు కాని ఇచ్చేటప్పుడు కండిషన్ పెట్టటంలేదు. దాని చుట్టుప్రక్కలే యాక్సిలరి ఇండస్ట్రీస్ పెట్టాలనే కండిషన్ వుండాలి. ఇప్పుడు బొంబాయినుండి, మద్రాసు నుండి వస్తువులు కొంటున్నారు. ఆ విధానానికి స్వస్తి చెప్పాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా వుంది. హైదరాబాద్ చుట్టు ప్రక్కల చాలా ఇండస్ట్రీస్ వున్నాయి. కాని వాటిలో పర్సనల్ ఆఫీసర్స్‌ను వేరే స్టేట్స్ నుండి తీసుకువచ్చి వేసుకుంటున్నారు. పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో మన రాష్ట్రంవారినే తీసికొనేట్లు చూడాలి. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్సుకు బ్యాంకులు సరిగా లోన్స్ ఇవ్వడం లేదు. వర్కింగ్ క్యాపిటల్ చాలాభాగం ప్రొవైడ్ చేయాలి. నిరుద్యోగులైన గ్రాడ్యుయేట్స్‌కు అది ఇబ్బందికరంగా వుంది. కేంద్రప్రభుత్వంతో మాట్లాడి క్రెడిట్ స్క్వీజ్‌ను రిలాక్స్ చేయించాలి. ఇదివరలో మన ఆర్థికమంత్రిగారు బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో ఇండస్ట్రీస్ పెడితే 8.4 పర్సంట్ లోన్ ఇస్తామని చెప్పారు. ఆ విషయం గురించి వారితో ఇండస్ట్రీస్ మినిష్టరుగారు మాట్లాడి ఆ రకమైన సహాయం చేసి బ్యాంకులద్వారా విరివిగా లోన్స్ ఇప్పించాలి. ఏ.పి.ఐ.డి.సి. వుంది. గవర్నమెంటు ఫ్యాక్టరీస్ వున్నాయి. గవర్నమెంటు డైరెక్టర్లను ఎప్పాయింట్ చేస్తున్నది. కొన్నికొన్ని కంపెనీలు ఇక్కడ వున్నప్పటికీ వారి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్స్ మద్రాసులోనో, కలకత్తాలోనో, ఢిల్లీలోనో పెట్టుకుంటున్నారు. ఈ డైరెక్టర్లను ప్లీజ్ చేయటానికి ఎంటర్‌టెయిన్ చేయటానికి ఆ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. 10.40 a.m.
దానివల్ల ఏ యిండస్ట్రీస్‌లో అయితే ప్రభుత్వ డైరెక్టర్సు వున్నారో, వారు ఆ యిండస్ట్రీస్‌లో ప్రాఫిట్స్ వస్తున్నాయా లేదా అనే విషయము కూడా పట్టించుకోవడం లేదు. అందుకని ఎవరైతే ప్రభుత్వ డైరక్టర్సు వుంటారో they should be made responsible for flourishing of the industry. ప్రభుత్వం వారిని రెస్పాన్సిబుల్ చేయాలి. ఒకవేళ ఏ విధంగాను లాసెస్ వచ్చినా

ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురాకపోతే వెంటనే వారిని పనిష్ చేయాలని యిండస్ట్రీస్ మినిస్టరుగారిని కోరుతున్నాను ఎ పి. ఐ డి సి. నుండి యాన్సిలరీ యిండస్ట్రీస్ వున్నవి ప్రభుత్వ పెట్టుబడి ప్రైవేటు పెట్టుబడితో వున్న యిండస్ట్రీస్ వున్నవి. వాటిలో ఎ పి.ఐ డి సి. నుండి ఐ. ఎ. ఎస్ ఆఫీసర్సును పెడుతున్నారు, అది మంచి పద్ధతి గాదు. అయినంతవరకు ముఖ్యమైన నాన్-అఫిషియల్సును, యిండస్ట్రియలిస్ట్సును కూడా కొంతమందిని వేస్తే టెక్నికల్ నోహౌ లభ్యం కావడానికి వీలు వుంటుంది ఆ కంపెనీలలో భాగస్వామి అయి ఏ విధంగా పని చేయాలనేది శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఏ ఆఫీసరు కూడా ఒకటి రెండు యిండస్ట్రీస్ కంటే ఎక్కువ వాటిలో డైరెక్టరుగా వుండకూడదనే పద్ధతి పెట్టాలి. అప్పుడే ఆ యిండస్ట్రీ గురించి ఎక్కువ సమయము యిచ్చి స్టడీ చేయడానికి ఆ ఆఫీసరుకు అవకాశం కలుగుతుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను ఎ పి ఐ. డి ". స్కీమ్సు వున్నవి. ముఖ్యంగా బ్యాక్‌వర్డు ఏరియాస్‌లో ఎక్కువ యిండస్ట్రీస్‌ను సెటప్ చేయడానికి ఎ పి ఐ. డి సి ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా జిప్సం బైప్రాడక్ట్సు విశాఖపట్టణములో విరివిరిగా లభ్యం అవుతాయి కోరమండల్ ఫ్యాక్టరీ గుట్టలుగా వేసింది, దానివల్ల బైప్రాడక్ట్సు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, సిమెంటు చేయడానికి అవకాశం వుంటుంది, దాని గురించి శ్రద్ధగా ఆలోచించాలని కోరుతున్నాను బ్యాక్‌వర్డు క్లాసెస్ అండ్ షెడ్యూల్డ్ క్యాస్ట్సు కార్పొరేషన్సు వున్నవి, యిండస్ట్రీస్ డిపార్టుమెంటు వున్నది, వాటిద్వారా టేలర్సుకు, వాషర్ మెన్‌కు ఫిషర్ మెన్‌కు ప్రొఫెషనల్ యిండస్ట్రీస్ ఎస్టాబ్లిష్ చేయాలని కోరుతున్నాను ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతము అయిన నల్లగొండలో ఎక్కువ యిండస్ట్రీస్ రావడానికి వీలుగా వుండే విధంగా వాటర్ ఫెసిలిటీస్ మరి ప్రభుత్వము నుండి భూమి లభ్యం చేయాలని కోరుతున్నాను. బ్రిటిష్ ఆక్సిజన్ కంపెనీ నల్లగొండలో ఫ్యాక్టరీ పెట్టాలనుకున్నప్పుడు అక్కడ వాటరు లేదు గాబట్టి వాటరు వున్న తాలూకాకు షిఫ్ట్ చేయాలని ప్రయత్నం జరుగుతున్నది. అందుకని అక్కడ వాటరు వచ్చేట్లు చూడాలి. దేవరకొండలో గ్లాసు ఫ్యాక్టరీ రావడానికి అవకాశం వుంది, పలుగురాయి వుంది, కొంత బైప్రాడక్ట్సు బయట నుండి రావడానికి వీలు వుంటుంది. దానిని వుపయోగించి గ్లాసు ఫ్యాక్టరీ వచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. దేవరకొండ చింతపల్లి బ్లాకులను యిండస్ట్రియల్ బ్యాకువర్డు ఏరియాస్‌గా ప్రకటించాలని కోరుతున్నాను. క్యాస్ట్రో కాంప్లెక్స్ నల్లగొండలో పెడుతామంటున్నారు. ఒకటి దేవరకొండలో వచ్చేట్లు చూస్తే బాగుంటుంది. బసిరెడ్డిగారి ఆధ్వర్యములో సమర్థవంతంగా యీ డిపార్టుమెంటు పని చేస్తుందని ఆశిస్తున్నాను. లైసెన్సు కొరకు అప్లికేషన్సు పెట్టినప్పుడు ఒక సిస్టం పెట్టాలి. ఒక నెలలో సాంక్షన్ అయ్యే విధంగా వుండాలి. హర్యానాలో పంజాబులో మన కమిటీ వెళ్ళినప్పుడు చూశాము. రా-మెటీరియల్ లైసెన్సు కొరకు గాని మరొక దానికొరకు గాని ఏ అప్లికేషన్ వచ్చినా ప్రభుత్వ ఆఫీసరు వెంట వుండి వెంటనే చేయిస్తాడు. కాని ఆంధ్రప్రదేశ్‌లో అట్లా జరగడం లేదు,

డితే జరుగుతున్నది. డితే తగ్గించి ఇతర ఫెసిలిటీస్ పారిశ్రామిక వేత్తలకు కల్పిస్తే యింకా ఎక్కువ యిండస్ట్రీస్ వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి చేస్తే దారిద్ర్యం అనెంప్లాయిమెంటు దూరము కావడానికి అవకాశం వుందని ఆ విధంగా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Smt. K. Prabhavathamma (Rajampet) :—Mr. Speaker, Sir, our State is identified by the Centre as one of the Industrially backward State. So, it is our responsibility to see that rapid programme of industrialisation is implemented.

For Our State, to have a place in the industrial map we must have a balanced regional development in industrial programmes. We must take into consideration the identified backward areas of the State, and due emphasis must be given providing incentives to speed up the progress of their economic development. To achive balanced regional development, we have to study various natural resources and provide means for infra-structural facilities within the areas we have adequate potencialities. During the fourth Five Years Plans we see a marked difference of *incon* gap between backward areas and advanced areas of our State. In all our plans, while considering location of Industries much importance was given to the cities and as such towns and rural areas are undeveloped. Only when we develop our backward areas to the maximum extent, we can be happy that the State has been industrilized.

The Government should give priority in supplying power, water and other facilities to the industries. The Government should also encourage new enterpreneous to start industries. Maximum help should be extended to the enterprenuours by the various industrial promotional corporations established by the Government.

The government should take into consideration the availablity of natural resources and start industries utilising these resources. Here I would like to submit, Sir that Rajampeta Taluk is rich in mineral wealth. Barytes in uniques of its kind and no where in India such quality of mineral is available. It is not only in quality but abundent inquantity. Hence I request that an industry has to be started here to utilise this raw material rather than exporting the same. It is learnt that Barrium has got a great demand in the markets of foreign countries and it will fetch considerable foreign exchange.

China clay and Iron ore are the other important minerals available in our Taluk. We have the best quality of China clay at Hastavaram, Ceramic factory may be started here. Iron ore is in plenty in Gadala and if proper road is laid connecting the mines with railway Station Orampad raw ore may be exported.

The Red Sander wood is plenty in the forests of Rajempeta Taluk. Such quality wood is found only in our Taluk and no where in the world. This is a very good foreign exchange earner. At present it is exported mainly to Japan. So we should depute experts to Japan to find out the uses of this wood and start factories here and export the finished products and earn more foreign exchange than what we earn by exporting wood.

In Rajampet vast area is under Banana cultivation. So, I request that Government to start Banana fruit powder Industry here. We can also start Banana Coir Industry, with Banana Fiber as the raw material.

Not even single Central Sector projects are started in Rayalaseema which is a backward area. I request the Government to take steps to start of the projects here. By Starting the above stated industries in our Taluk, the Government will be coming to the resque of the backward area, which is a chronically drought prone area, and also solving the employment problem.

I would like to state that Andhra Pradesh is rich in mineral wealth. But we are very slow in exploring our minerals. The Geological survey is not yet completed in our State. And in the places where geological survey is over, drilling operation is not started. Through we are rich in mineral wealth we are not able to locate the places where mineral wealth is available because of the delay in survey.

Near Akepad village in Rajampet taluk, rich copper deposits, were found in the initial survey. To know the copper resources, Government should start drilling operations. As we are short of copper, we should take such opportunities and exploit to the maximum extent. If we are able to explore the minerals and natural resources, we can start industries which can make use of these resources.

Thank you Sir.

*శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా. ముఖ్యమైన డిమాండు, పారిశ్రామిక డిమాండును గురించి మనము చర్చిస్తున్నాము. ఇక్కడ యిచ్చిన దానిలో, మంత్రివర్గము ఎ. పి. ఐ డి. సి. వారి ప్రపోజల్సు, అయిదవ ప్లానులో సాగించవలసినవాటి గురించి నిర్దుష్టమైన లక్ష్యాలు యిచ్చారు, 327 కోట్ల వ్యయముతో పనిని చేపట్టదలచుకున్నారు. అయితే యిక్కడ యిచ్చినటువంటి ప్రపోజల్సు ఏ రకంగా వున్నాయనేది చూచినప్పుడు Location of some of the projects are stopped for final technical clearance అని అన్నారు. అంటే అంగడిలో అన్ని వున్నాయి గాని అల్లుడి నోట్లో శని వుంది అన్నట్లు వుంది. మనకు డబ్బు లేదు. దొరికితే ఏమో చేపడుతాము. ఏదైనా యిండస్ట్రీ డెవలప్ కావాలంటే ప్రభుత్వం చేతిలో డబ్బు వుండాలి. రిసోర్సెస్ మొబిలైజేషన్ పేరుతో జనము మీద పన్నులు వేయడం, బ్యాంకుల చుట్టూ బికాటన చేయడం విదేశాలకు వెళ్ళి బిక్షమెత్తుకోవడం, యీ విధానాల ద్వారా మన దేశాన్ని యిండస్ట్రియలైజ్ చేస్తామనుకుంటే పొరపాటు. నిజముగా యిండస్ట్రియలైజేషన్ జరగాలంటే యీ దేశములో వున్నటువంటి విదేశీ పెట్టుబడులను, గుత్త పెట్టుబడులను ఏ రకమైన నష్టపరిహారం యివ్వకుండా జాతీయం చేయాలి. బ్యాంకులను పేరుకు మాత్రం జాతీయం చేశారు. బోలెడు డబ్బు నష్టపరిహారం క్రింద యిచ్చాము. నష్టపరిహారం లేకుండా మొత్తం బ్యాంకులను జాతీయం చేయవలసి వుంటుంది. బ్యాంకులు జాతీయం అయినప్పటికి అందులో పని చేసే వుద్యోగుల బ్యూరాక్రటిక్ మెంటాలిటీ పోలేదు, అది మార్చాలి. అదే విధంగా బ్లాక్ మార్కెటుదారుల

నుండి పెద్ద పెద్ద భూస్వాముల నుండి ధనవంతుల నుండి నిర్బంధంగా ప్రభుత్వము డబ్బు సేకరించిన నాడే ప్రభుత్వం చేతిలో డబ్బు వుంటుంది. ఏ యిండస్ట్రీ అయినా డెవలప్ చేయడానికి ఆర్థిక పునాదులు ఏర్పడుతాయి యీ పని చేసే 10.50 a.m. బాధ్యత కేంద్ర ప్రభుత్వముది అనడం మాత్రం సరికాదు. అవసరమయితే రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రప్రభుత్వము తో యీ విషయములో బలమయిన ఆందోళన చేయాలి. ఇది మొదటి విషయంగా సీరియస్‌గా మన ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మన ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలంటే మన ఇండస్ట్రీస్ పబ్లిక్ సెక్టారులోని పనిచేసే తీరుతెన్నులు చూస్తుంటె చాలా హృదయవిదారకంగా ఉంది. మేనేజిమెంటు సరిగాలేదు. సేల్సు బిజినెస్ వయిన అసలు నైపుణ్యము లేదు. మిస్‌ఎప్రాప్రియేషను ఎక్కువగా ఉంది. యీ ఇండస్ట్రీస్ బాగుంటేనేమి చెడిపోతే నేమి అనే బాధ్యతరహితమైన వైఖరిలో యీ ఆఫీసరులున్నారు. ఇక ఆంధ్ర పేపరు మిల్లు ఎవరికోదారుదత్తము చేశారు. సిరుపూరు కాగజు మిల్లు బిర్లావారికి అప్పగించారు. వారు బాగా లాభాలు గడిస్తున్నారు. సిరిపూరు పేపరు మిల్లుకు అడవి నుంచి సప్లయిచేసే బొంగుకు రెట్టింపు తీసుకెల్లుమన్నారు. తక్కువకు ధర ఇస్తూ ప్రొడక్షను ఎక్కువగా చేసుకుని మనకు తక్కువ చూపించి మిగిలిన కాగితమును బ్లాకుమార్కెటు చేస్తున్నారు. తరువాత మన నిజాం షుగరు ఫాక్టరి క్రింద ఉన్న నిఫా కన్‌ఫక్షనరి ఫాక్టరికి నష్టం వస్తోందని ప్రయివేటు సెక్టారువారికి అమ్మాలని మేనేజిమెంటు బోర్డు ఆఫ్ డైరెక్టరులు రిజల్యూషను పాస్ చేశారు. కొద్ది రోజులలో ప్రభుత్వం ఇంచు మించు అమ్మె ప్రయత్నం చేస్తారు. ప్రయివేటు సెక్టారువారికి బాగా లాభాలు వస్తున్నప్పుడు మనకు నష్టం ఎలాగ వస్తోందో అర్థంకావడంలేదు. ప్రభుత్వ స్వభావములో మార్పు రాకపోతే లాభంలేదు. లేకపోతే మనకు పబ్లిక్ సెక్టారు ఒకటికూడా మిగలదు. తరువాత ఆల్విన్ మెటల్ వర్క్సు బిర్లావారికి ఇచ్చారు. వారు చాలా కొద్దిరోజులలోనే లాభాలు గడించుకుని పనిముట్లు అన్ని బోపాలుకు చేరవేశారు. టెక్నికల్ నో హవ్ తెలుసుకుని కుర్చీలు, మేజాలు తయారుచేసే యుటిలిటి వారి మనిషితో ఒకమనిషిని పెట్టి వారితో ఒక కంపెని పెట్టి యుటిలిటి కంపెని ద్వారా సప్లయిచేస్తూ బాగా లాభాలు గడిస్తున్నారు. ఇప్పుడు పబ్లిక్ సెక్టారులో యునిట్ కు నష్టంవస్తోందని ప్రయివేటు వ్యక్తులకు అమ్మేపద్ధతి ఉండకూడదు. అలాగయితె ఇప్పుడు నిఫా కన్‌ఫక్షనరి ప్లాంటు కూడా మననుంచి పోయే ప్రమాదం ఉంది. దాని వెంబడే ఉన్న కార్బన్ డయిక్సాయిడ్ అనిమల్ ఫీడ్ ప్లాంటు కూడా అమ్మె ప్రమాదం ఉంది. కాబట్టి మంత్రిగారు ఒక స్టాండు తీసుకుని ఎట్టి పరిస్థితులలోనూ నిఫా కన్‌ఫక్షనరి ఫాక్టరిని ప్రయివేటు పోకుండా చూడాలి. తరువాత ఎడ్యుకేటెడ్ అనెంప్లాయిమెంటుకు ఇచ్చే స్కీముబిషయంలో కొన్ని చిక్కులున్నాయి. పది శాతము కాండిడేటు, పది శాతము ప్రభుత్వము 20 శాతము బాంక్సు ఇవ్వాలని ఉంది. కాని 20 వేల రూపాయల లోపుకు బాంక్సు అడ్వాన్సు చేసె వాటికి సెక్యూరిటి అవసరం లేదు అని బాంకుల హెడ్ ఆఫీసు నుంచి ఇన్‌స్ట్రక్షనులు ఉన్నాయి. కాని యీ బాంకుల బ్రాంచి మేనేజరులు 20 వేల రూపాయలకు అస్థి హామీ ఉండాలంటున్నారు. కాబట్టి

ఎవరూ తీసుకోవడం లేదు. నూటికి 99 స్కీములు వృథా అవుతున్నాయి బ్యాంకులు వారి హెడ్ ఆఫీసు ఇన్‌స్ట్రక్షనులు పాటించడం లేదు. పై వారు ఒక లాగ చెపితె క్రింది వారు మరొకరకంగా చేస్తున్నారు. ఇక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీన్ డెవలప్ చేయాలంటారు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారి ఉపన్యాసముతో ఉత్సాహం చెంది కె. రామచంద్రరావు అనే ఆయన నరసంపేటలో కొన్ని వందల రూపాయలు ఖర్చుచేసి అజంతా ప్రింటింగ్ ప్రెస్‌ను రిజిస్టరుచేసి కొటేషనులుకూడా ఇచ్చారు. కాని బాంకువారు ఒక సంవత్సరం త్రిప్పి మార్కెటు లేదని ఎగవేశారు లోను ఇవ్వడం. మార్కెటు లేదనడం కేవలం ఎగవేయడానికి చెప్పిన దొంగమాట. బాంకువారు మంత్రిగారికి ఇచ్చిన వాగ్దానాల ప్రకారంగా లోను ఇవ్వడానికి సిద్ధంగా లేరు. లోను ఎగవేయడానికి ఏవో టెక్నికల్ కారణాలు చెబుతారు. నరసంపేట తాలూకా హెడ్‌క్వార్టరు, సుమారు ఒకటిన్నర లక్షల జనాభా ఉంది. పెద్ద రాజకీయ పార్టీలున్నాయి. అక్కడ మార్కెటు లేదంటె మరి ఇంకెక్కడున్నట్లు? బాంకుల ధోరణి ఇలాగ ఉంది. మన స్కీమ్సుకు సహకరించడం లేదు. అజంతా ప్రింటింగు ప్రెస్ విషయంలో మంత్రిగారు బాంకులతో సంప్రదించి వారికి లోను అడ్వాన్సు చేయించాలని కోరుతున్నాను. తరువాత పెంబర్తిలో ఒక ఇత్తడి చేతి కళలు ఫాక్టరి ఉంది అది చేతికళల పరిశ్రమ. ఇత్తడి రేకులు సప్లయిచేయడంలో వారికి సప్లయి సరిగా చేయకుండా బ్లాకు మార్కెటులో బొంబాయిలో తెస్తున్నారు. పనివారికి పని లేకుండా ఉన్నందు వలన వారు ఏ ఎనిమిదణాలకో మూడు పావులకో పనికి పోయే క్షీణదశలో ఉన్నారు. మనకు నైజాం కాలములో జెనియార్‌జంగ్‌గార్లు ఒక మాస్టరు ప్లాను వేశారు. రామగుండం కొత్తగూడెం బెల్టును మాంచెస్టర్ ఆఫ్ ఇండియా చేయాలని కలలుకన్నారు. ఇప్పటివరకూ దాని విషయం ఎవరూ ఆలోచించలేదు. 1962లో శ్రీ సంజీవరెడ్డిగారు ఉన్నప్పుడు హాండ్ బుక్ ఆఫ్ ఇండస్ట్రీ అని ఒకటి ప్రకటించి అనేక స్కీములు పెట్టారు. మన రిసోర్‌సెస్ ఎలాగ ఉన్నాయో చెప్పారు. కాని వాటి గురించి ఎవరికి శ్రద్ధలేదు. తరువాత తెలంగాణా సబ్ కమిటి ఇండస్ట్రీలో ఉన్నవారు కొన్ని విషయాలు రికమెండు చేశారు. ఇండోనిప్పన్ ప్రెసిషన్ బేరింగు కంపెని లిమిటెడ్ గురించి రిపబ్లిక్ ఫోర్జ్ కంపెని గురించి ఆల్విన్ విషయంలో చెబుతూ ఇక్కడ స్కూటర్సు చిన్న కారులు ఉత్పత్తి చేయవచ్చు, యీ విషయములో కేంద్ర ప్రభుత్వము పయిన వత్తిడి తెచ్చి కావలసిన ఐరన్ అండ్ స్టీల్ కోటా పెంచి సప్లయిచేస్తె అభివృద్ధి చేయవచ్చు అన్నారు. యీ విషయంలో తగిన శ్రద్ధ లేదు. తరువాత బీబీనగరు నడికుడు రయిల్ మార్గంకూడా సంశోధములో పడింది. మనది నిజంగా దక్కను పీటభూమిగా ఉన్నది. హైద్రాబాదుకు 80—100 మైళ్ల దూరంలో నీటి వనరులు కాని పారిశ్రామిక అభివృద్ధి కానిలేదు. ఇప్పుడు మనం మన రిసోర్‌సెస్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రిసోర్‌సెస్ ఉపయోగించుకుని యీ దక్కను పీటభూమిని అభివృద్ధి చెయడానికి కృషిచేయాలి. వరంగల్ దగ్గర గోవిందరావు పేటలో చక్కెర ఫాక్టరి పెడుతున్నారు. కాని లైసెన్సు ఇవ్వడం లేదు. మన రాష్ట్రములో ఇండస్ట్రీస్ డెవలప్ కావాలి. నాన్ తెలుగు స్పీకింగ్ గుత్త పెట్టుబడిదారులు ఉన్నారు. వారు బిర్లాకు తాబేదారులు. వారు ఇక్కడ ఇండస్ట్రీ డెవలప్ కాకుండా కుట్రలు చేస్తున్నారు. వారికి ప్రభుత్వం

పయిన పలుకుబడి బాగా ఉంది. ప్రజల మధ్య చిచ్చుపెట్టే పనులు చేస్తున్నారు. తెలుగు ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగించడానికి వారు చిచ్చుపెట్టె నిప్పులో తమ చేతులు కాల్చుకోవద్దని హెచ్చరిస్తున్నాను. అప్రతిష్టపాలు కావద్దని కూడా చెబుతున్నాను. మన ప్రభుత్వము గుత్తపెట్టుబడిదారుల ప్రాబల్యం నుంచి బయట పడితె కాని లాభం లేదు. ముఖ్యంగా ఫారస్టు బేస్‌డ్ అగ్రికల్చరల్ బేస్‌డ్‌గా ఇండస్ట్రీస్ డెవలప్ చేస్తె ఎక్కువమందికి ఉపాధి కల్పించే మార్గం చూపిస్తె బాగుంటుంది. మనకు అనేక పనులు ఉన్నాయి. వాటిని ప్రాసెసింగు ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలి. తరువాత మనకు ముఖ్యంగా ఇండస్ట్రీ డెవలప్ కావాలంటె తగినంత నీరు విద్యుచ్ఛక్తి కావాలి. ఇప్పుడు మనకు ఇచ్చిన యీ నోటులో ముందువారు ముక్కుకు సూటిగా పోతుంటె వెనుకవారు ముచ్చెనగుంతే సాయలో పొతున్నారు. ఇరిగేషను పద్దులు పెట్టినప్పుడు లోయరు మానేరు ప్రాజెక్టు పయిన అయిదు సంవత్సరముల వరకూ పూర్తయే అవకాశం లేదన్నారు. ఇప్పుడు ఇండస్ట్రీస్ డెవలప్ చేస్తామంటున్నారు. మనకు నీరు లేకపోతే వరంగల్లులో ఏమిపెట్టి ఇండస్ట్రీ పెడతారు. ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు జరగాలంటె గోదావరి నది పయిన 20 వేల ఎకరాలకు సరిపోయే నీటి ప్రాజెక్టు పెట్టి ఎలక్ట్రిసిటి కూడా డెవలప్ చేయాలి తరువాత మానవ బలాలు లేకుండా యంత్రాలద్వారా 50 వేల మందికి పనితగ్గించి పదివేల మందితో పని అయె విధంగా చూస్తున్నారు. కాని పని పోయిన జనానికి పని కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి టి. శాంతాబాయి (గగన్‌మహల్) :— అధ్యక్షా, ఇండస్ట్రీసు 11.00 a.m.
మినిస్టరుగారు ప్రవేశపెట్టినటువంటి డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు మీద్వారా వారికి మనవిచేస్తున్నాను. ఇండస్ట్రీసు డిపార్టుమెంటు చాలా పెద్దది. మహిళలకోసం అని ఒక ఎంప్లాయిమెంటు స్కీము శ్రీ ఖాదర్ ఆలీ ఖాన్‌గారు ఇండస్ట్రీస్ డైరెక్టరుగా వున్నప్పుడు పెట్టారు. అందులో కవర్లు తయారుచేయాలి. అది మా నియోజకవర్గంలో పెట్టారు. అందుకు మేము చాలా సంతోషపడ్డాము. కాని ఒక నెల కాకుండానే ఆ స్కీము బంద్ అయింది. దానికి కావలసినటువంటి మెటీరియల్సు దొరకకుండా ఉండడం వల్ల బంద్ అయింది. అందుచేత మహిళలు పనులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణాలో వ్యవసాయం లేదు. ఈ స్కీముకు ఇచ్చినటువంటి డబ్బు చాలా తక్కువగా వుందని మనవిచేస్తున్నాను. మేము చీఫ్ మినిస్టరుగారికి వ్రాస్తే వారు డైరెక్టరుగారిని పిలిచారు. చాలామంది ఆఫీసర్సును పిలిచి అడిగారు. కాని ఏమీ కాలేదు. మహిళల స్కీములకు ఎక్కువ డబ్బు యివ్వడంలేదు. దానికి కాగితం దొరకడంలేదు. కాగితం యిస్తే మరొక వస్తువు దొరకడంలేదు. కాగితం ఎప్పుడో వస్తుందని అంటున్నారు. సిరిపూర్ పేపరుమిల్లునుంచి 25% ఇస్తున్నదని నాకు తెలిసింది. ఆ స్కీములో 600 కవర్లు తయారుచేస్తే ఒక రూపాయి యిస్తారు. పోనీ అదే చేసుకుందాము అని వారు అనుకుంటే ఇప్పుడు అదికూడా దొరకడంలేదు. కాబట్టి మహిళలకు ఎక్కువ స్కీములను పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. మహిళల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈవేళ ఇండస్ట్రీస్ ఎడిషనల్ డైరెక్టర్ శ్రీ ధర్మారెడ్డిగారితో ఫోనులో మాట్లాడినాను. మీరు ఈ స్కీము చేస్తారా లేదా లేకపోతే అసెంబ్లీలో

మాట్లాడుతానని అన్నాను. ఈనాడు ఇండస్ట్రీ ఎ అడ్మినిస్ట్రేషను చల్లగా ఉన్నది. మగవాళ్ళ ఇండస్ట్రీసులో ఎంతో లాస్ వస్తున్నది. ఈనాడు మహిళలు ఒక రూపాయి కూడా సంపాదించుకోలేకపోతున్నారు. కాబట్టి అది నవంబరులోగా చేయాలని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో నేను డైరెక్టరును, డిప్యూటీ డైరెక్టరులను కూడా కలిశాను. మేము అసెంబ్లిలో ఉండి మహిళలకు ఒక స్కీము కూడా లేకుండా చేస్తున్నాము అంటే సిగ్గుచేటు. కాబట్టి మంత్రిగారి సమాధానంలో ఈ విషయం చెప్పాలని, ఆ స్కీముకు ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈ యిండస్ట్రీస్ డిమాండులో మినిస్టరుగారు చెప్పారు. 'Industrial development is a prime mover for pulling up our economy from stagnancy, securing its rapid growth and creating large avenues of fresh employment. The Government, therefore, attach high priority to industrial development' Sir, I want to prove that the statement of the Government is an absolute white lie.

ఈ అసెంబ్లిలో ఉండే మెంబర్సుకు బాగా తెలుసు. గవర్నమెంటుకు కూడా తెలుసు. హాఫ్ ఎ మిలియన్ స్కీము గవర్నమెంటు ఆఫ్ ఇండియాది. అది యిక్కడ ఎందుకు మన ప్రభుత్వం ఇంప్లిమెంటు చేయలేదు? ఆ స్కీముపైన చర్యలు తీసుకోలేదు ఇద్దరు ఎడ్వయిజర్సును అప్పాయింటు చేశారు. ఈ ఎంప్లాయిమెంటు స్కీములో గవర్నమెంటు మంచి ఎక్స్‌పీరియన్సు 11.10 a.m. ఆఫీసర్సును వేసి డిస్ట్రిక్టువైజుగా ఎందుకు సర్వే చేయించలేదు. ఈ ఇండస్ట్రీను ఎక్కడ ఏ డిస్ట్రిక్సులో పెడితే బాగుంటుంది, ఎట్లా మేము అనెంప్లాయిమెంటు సాల్వ్ చేయాలని ఎందుకు ప్రభుత్వము ఆలోచించదని అడుగుతున్నాను. దీనివల్ల ఎంతమంది ఆఫీసర్సు యొక్క ప్రమోషన్సు పోయింది, వీళ్లను డిప్రయివ్ చేయడంవల్ల ? అంతే కాకుండా 21 డిస్ట్రిక్ట్సునుకూడ వీళ్లు డిప్రయివ్ చేశారు అంతే కాకుండా లక్షలాది ఎడ్యుకేటెడ్, అనెడ్యుకేటెడ్ కు వీళ్లు జాబ్సు యివ్వలేకపోయినారు ఇది చాలా విచారకరము. I am sorry to say rather to reveal to the August Assembly that the Central Government has withdrawn the half-a-million job scheme from its purview స్టేట్ గవర్నమెంటుకు ఏదైతే స్కీము యిచ్చిందో అది సెంట్రల్ గవర్నమెంటు దానిని విత్‌డ్రా చేసుకొంది. ఇద చాలా విచారకరమైన విషయము. ఒక ప్రక్క యీ గవర్నమెంటు దగ్గర డబ్బులేదని, ఫైనాన్షియల్ స్ట్రిన్‌జెన్సీ అంటారు. మరి కాంగ్రెస్ గవర్నమెంటు అయినప్పుడు దీనిని చేపట్టలేదు. ఇటువంటి స్కీమును మనము పెట్టకపోవడంవలన యీనాడు సెంట్రల్ గవర్నమెంటుకు కూడ మీ పైన ఏదైతే కాన్ఫిడెన్సు వుండినదో అది కూడ పోయింది. మీరు ప్రజలకు ఏమి చెప్పుతున్నారంటే మేము మీకు ఎంప్లాయిమెంటు యిస్తున్నామని, ఆ విధంగా చెప్పుతూ ప్రజలను మీరు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు యిప్పుడు వాళ్ల బడ్జెటులో ఆంధ్రప్రదేశ్ గురించినది విత్‌డ్రా చేసుకొనిన తరువాత ఏమి చేస్తారు ? కనుక యీ స్కీము విషయంలో ఏ ఆఫీసర్సు అయితే దీనిని యింప్లిమెంట్ చేయకుండా న్యాయము చేయకుండా

వున్నారో వాళ్ల పైన సీరియస్ యాక్షన్ తీసుకోవాలని, వాళ్లకు పనిష్‌మెంట్ యివ్వాలని కోరుతున్నాను. దానితో పాటు కన్‌సర్న్‌డ్ మినిస్టరు రిజైన్ చేయాలి. ఎందుకంటే యీ హాఫ్ ఎ మిలియన్ జాబ్సుకు లెక్కవేస్తే సుమారు 50 కోట్లు రూపాయలు అవుతుంది. మరి దానిని చేతులారా మనము పోగొట్టుకొన్నట్లు అయింది. కనుక యీ విషయం గురించి, మినిస్టరుగారు నేను చెప్పింది అపార్థము చేసుకోకుండా, వారి రిప్లయిలో దీనికి సమాధానము చెప్పాలి. ఇక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీసు విషయంలో, ఒకటి ఏమి జరుగుతున్నదంటే, ఇక్కడ వుండేటటువంటి ఇండస్ట్రీసు వాళ్లను ఎన్‌కరేజ్ చేయడంలేదు, బయట వాళ్లకు చేస్తారు, మద్రాసు, బొంబాయి, కలకత్తా వీళ్లకు ఏదో పర్సంటేజ్ పెట్టుకొని వాళ్లను మాత్రం ఎన్‌కరేజ్ చేస్తున్నారు. అంతే కాకుండా యీ టెండర్సు యిచ్చేటప్పుడు అర్నెస్ట్ డిపాజిట్ అది వాళ్లకు సాధ్యము కానటువంటిది. కాబట్టి యీ అర్నెస్ట్ డిపాజిట్ అనేదానిని మన గవర్నమెంటు తీసివేయాలి. చిన్న స్టేటు అయినటువంటి ఒరిస్సా వాళ్లు దానిని అబాలిష్ చేశారు. కనుక మనము కూడ చేయాలని చెప్పుతున్నాను. తరువాత యీ డిపార్టుమెంటులో ఏమైనా ఫస్ట్ ప్రయారిటీ షెడ్యూల్ కాస్టుకు యివ్వాలని వున్నది కాని 52 మంది అసిస్టెంట్ డైరెక్టర్సు వుంటే, ఒకే ఒకరు షెడ్యూల్ కాస్టువాళ్లు వున్నారు. డిప్యూటి డైరెక్టర్సు 80 మంది వుంటే అందులో ఒక్కరుకూడ షెడ్యూల్ కాస్టు వాళ్లు లేరు. అదేవిధంగా 6 మంది జాయింట్ డైరెక్టర్సు వుంటే ఒకరుకూడ షెడ్యూల్ కాస్టువాళ్లులేరు. ఆవిధంగా వీళ్లకు అన్యాయాలు జరుగుతున్నాయి. మరిషెడ్యూల్ కాస్టుకు, ట్రైబ్సుకు ఫస్ట్ ప్రయారిటీ యివ్వాలని యీ గవర్నమెంటులో మరి మినిస్టర్సు, వారితోపాటు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో డైరెక్టర్సు గాని యితర అఫిషియల్సుగాని వీళ్లందరికి యీ విధంగానే చెప్పుతూ వుంటారు. ఇదంతా వట్టిది, లిప్ సింపతీ మాత్రమే. నిజంగా షెడ్యూల్ కాస్టుకు మీ మేర్‌బానీ ఏమీ అవసరంలేదు. వాళ్లకు కాన్‌స్టిట్యూషన్ రైట్సు వున్నాయి. అవి వాళ్లకు యివ్వాలి. అంతేకాకుండా 73-74 లో 1911 మందికి ఎంప్లాయిమెంటు యిచ్చారు. ఈ సెల్ఫ్-ఎంప్లాయిమెంటు స్కీములో అందులో యిద్దరు మాత్రం షెడ్యూల్‌కాస్టువారు వున్నారు. ఇక షెడ్యూల్ ట్రైబ్సు వేరేలేదు. ఈ విధంగా వుంటున్నప్పుడు మరి వాళ్లకు మీరు ఏమి న్యాయము చేస్తున్నారని అడుగుతున్నాను. అంతేకాకుండా According to the note of the Minister for Industries, almost all the Public Sector undertakings of the State Government are running under loss. అని ఆయన నోటులో చెప్పి వున్నారు. ఎప్పుడు వీళ్లు లాస్ పోయి లాభములో వస్తారో తెలియడంలేదు. పబ్లిక్ సెక్టారు అండర్‌టేకింగ్సులో వీళ్లు గవర్నమెంటు ఆర్డర్సు యింప్లిమెంట్ చేయడంలేదు. ఎంప్లాయిమెంటులో షెడ్యూల్‌కాస్టువాళ్లకు వీళ్లు స్థానము ఇవ్వడంలేదు. అంతే కాకుండా లెదర్ ఇండస్ట్రీస్ గురించి, This industry is a biggest national industry in the country. It is next to textile industry in earning foreign exchange. It earns about 190 crores of foreign exchange annually. This industry is neglected in Andhra Pradesh. ఆంధ్ర ప్రదేశ్‌లో దీనిని నెగ్లెక్ట్ చేశారు. దానికి కారణము తెలియడంలేదు. ఈ ఇండస్ట్రీలో హైడ్సుగాని స్కిన్సుగాని ఫినిష్డ్ గూడ్సు తయారుచేస్తే మనకు

దీంట్లోనుంచి కోర్సు ఆఫ్ రుపీసు వస్తున్నాయి. ఆవిధంగానే ఈ ఇండస్ట్రీస్ విషయంలో మినిష్టరుగారు డిమాండు నోటులో డిటెయిల్సు ఏమీ ఫర్నిష్ చేయలేదు Atleast this Corporation should be headed by an experienced Scheduled Caste person, who should not be an instrument, in putting the leather industry in the industrial map of A. P. దీనిని గనుక యింప్రూవ్ చేసినట్లయితే దీంట్లో షెడ్యూల్ కాస్టుకు ఆంధ్ర ప్రదేశ్‌లో జాబ్సు దొరుకుతాయి. కనుక దీనిని పైకి తీసుకురావాలని చెప్పుతున్నాను. Not even a single non-official heading any public sector in Andhra Pradesh. ఒకరిని కూడ తీసుకోలేదు. మంత్రిగారు నోట్‌లో ఏమి చెప్పారు. తెలంగాణా అగ్రికల్చర్‌లో గాని యిండస్ట్రీస్‌లో గాని చాలా వెనుకబడి ఉన్నది కాబట్టి దీనిని ఇంప్రూవ్ చేయాలి. To make substantial progress ఈ సంవత్సరం 74-75 లో రూ. 10.50 క్రోర్సు మాత్రమే అలాట్ చేశారు. అదే విధంగా 1 క్రోర్ ప్లయివుడ్ మిల్లు, ఈస్టు గోదావరి, గురించి కూడ చేశారు. But there is no mention about newspaper project in Bhadrachalam. అక్కడ మాకు రా మెటీరియల్ చాలా దొరుకుతుంది. దాని విషయంలో కూడ ఒక మాటైనా చెప్పలేదు. సిరిపూర్ పేపర్ మిల్లు ఎక్స్‌పాన్షన్ గురించి ఒక మాట చెప్పలేదు. ఈ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీసు అవి చాలా వరకు ఆంధ్రలో ఉన్నాయి. దాని విషయంలో కూడ ఆలోచించాలని చెప్పుతున్నాను. తరువాత ఈ ఖాదీ బోర్డు చేసేది ఏమీ లేదు. మనుష్యులను కాజేస్తున్నారు. డబ్బు కాజేస్తున్నారు. ఈ వేళ దానికి చైర్మన్ గవర్నమెంటును ముంచిన వారు, లంచాలు తీసుకొనేవారు దానికి చైర్మన్‌గా ఉన్నారు. లక్షలు వాళ్లు అని వేశారు. దీనివల్ల ప్రజల డబ్బు, ప్రభుత్వ డబ్బు పూర్తిగా వేస్టు అవుతున్నది. ఈనాడు ప్రజలమీద అన్ని టాక్సులు వేసి పీడిస్తున్నారు. ప్రజలు బయట అనేక బాధలు పడుతూంటే, యిక్కడ మనము హాయిగా ఉంటున్నాము. ఎంతోమంది సరిగా అన్నము కూడ దొరకక బాధపడుతూంటే, ఈ డబ్బును దీనిద్వారా దుర్వినియోగము చేస్తున్నాము. కనుక దీనిని ఈ ఖాదీ బోర్డును అబాలిష్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. I would like to know from the Minister the amount of Industrial Trust Fund and the interest accrued thereon and in what manner was this amount being utilised so far and who is the Member of this Trust Fund? అదంతా కూడ మాకేమీ తెలియదు. ఈ విషయం కూడ మంత్రిగారు క్లియర్‌గా చెప్పాలి. Telangana needs better deal. ఏ డిపార్టుమెంటులో గాని ఒకరిద్దరు మంచి ఆఫీసర్సు ఉన్నంత మాత్రాన ఆ డిపార్టుమెంటు బాగుపడుతుందని గాదు. యిప్పుడు చాలా మంది మెంబర్సు చెప్పారు. యిప్పుడు ఈ డిపార్టుమెంట్సులో షెడ్యూల్డు క్లాస్ లేడీసుకు ఎక్కడ అవకాశము యిచ్చారని అడుగుతున్నాను. ఒక ఇండస్ట్రీ యివ్వాలంటే పది పార్లు ఫోన్ చేయాలి, పర్సనల్‌గా పోవాలి, 3, 4 నెలలు తిరిగినా కూడ ఈ లేడీసుకు, మిడిల్ క్లాస్‌కు చెందినటువంటివారికి, బయటికి రానటువంటి లేడీసు, వాళ్లను గురించి 3,4 నెలలు అడిగితే కూడ ఒక ఇండస్ట్రీ కూడ

11.20 a.m. దొరకడం లేదు. షెడ్యూల్ కాస్ట్ బాయిస్‌కు రేషన్ షాప్స్ ఇస్తామని చెబుతూఉంటారు గాని ఇవ్వటంలేదు. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ మిలియన్ జాబ్స్ స్కీము మీద

ఎందుకు తీసుకోలేదు? ఆ స్కీము ఎందుకు నెగ్లెక్ట్ చేశారు? డబ్బు లేదంటారు. మీ దగ్గర ఎప్పుడూ డబ్బు ఉండదు. మీరు కలెక్ట్ చేసిన డబ్బు అంతా ఎక్కడకు పోతున్నదో తెలియదు, డిపార్ట్‌మెంట్‌లో వకరిద్దరు సంపాదించుకొంటున్నారు, తప్ప ప్రజలకు ఏమీ మేలు జరగటంలేదు.

* శ్రీ జి. కోటయ్య:—అధ్యక్షా, 1953వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది 21 సంవత్సరాలు గడిచినవి. ఈ 21 సంవత్సరముల చరిత్ర మనం సమీక్షించుకొంటే మన రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధి చేయటములో మన గవర్నమెంట్ చాలా శీతకన్ను వేసిందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రం వ్యవసాయకంగా అభివృద్ధి అయినప్పటికి—పారిశ్రామికంగా అభివృద్ధి కావాలని నా మనవి. వ్యవసాయంలో కేవలం వ్యవసాయకూలీలకు మాత్రమే ఉపాధికి ఆధారం దొరుకుతుంది. పరిశ్రమలలో అట్లా కాదు, టెక్నీషియన్స్‌కు, క్లరికల్ స్టాఫ్‌కు, మాన్యువల్ లెబర్‌కు—కూడ ఉద్యోగ సదుపాయం కలిగే అవకాశం ఉంది. మన రాష్ట్రములో పరిశ్రమలో ఎంప్లాయిమెంటు పోటెన్షియాలిటీ ఎక్కువగా ఉంటుంది గవర్నమెంట్ యొక్క ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ చూస్తే—పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఎంత ఉన్నదో అర్థం అవుతుంది. 67వ సంవత్సరం నుండి 71వ సంవత్సరం వరకు సర్వీసు కమీషన్ లేదు. అ జిల్లాలకు కావలసిన ఉద్యోగాలను ఆ జిల్లాల కలెక్టర్ యే వేశారు. అట్లా 1967-71 వరకు 3200 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వబడినవి. 4 సం.ల‌లో 3200 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. అంటే సంవత్సరానికి మొత్తం 20 జిల్లాలలో 800 మందికి ఇచ్చారు. అంటే ఒక సంవత్సరానికి ఒక జిల్లాలో 40 మందికి మాత్రమే ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వగలిగింది. ఒక సంవత్సరానికి లక్షలమంది విద్యార్థులు పరీక్షలుపాసై వస్తున్నారు. హైస్కూల్సునుండి, కాలేజీల నుండి, యూనివర్శిటీ నుండి లక్షలాది విద్యావేత్తలు తయారై వస్తున్నారు. ఎంప్లాయిమెంట్-ఎక్స్‌చేంజ్‌లలో 5 లక్షల మంది ఉద్యోగాల కొరకు తమ పేర్లు నమోదు చేయించుకొన్నారు. మన గవర్నమెంట్ ఉద్యోగాలుఎక్కువగా ఇవ్వలేదని తెలిపోతున్నది. మన ఆంధ్ర రాష్ట్రంలో అనేక విధాలైన ఖనిజాలు, ఇనుము, రాగి, వజ్రాలు, బంగారం, సీసం, మైకా మొదలైన సంపదలు ఉన్నవి. వాటిని భూగర్భశాస్త్రజ్ఞులచేత సర్వేచేయించి ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ ఖనిజాలు ఉన్నవి—ఒక్కొక్క గనిలో ఎంత కాపర్ ఉన్నది, ఎంత లెడ్ ఉన్నదీ సర్వే చేయించి—వాటికి సంబంధించిన పరిశ్రమలు స్థాపించితే—లక్షలాది టెక్నీషియన్స్‌కు, క్లరికల్‌స్టాఫ్, మాన్యువల్ లేబర్‌కు పని కల్పించగలుగుతాము. మేము స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెడతామని, పెద్దపరిశ్రమలు పెడతామని ఎవరైన ముందుకు వస్తే ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారు-స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారిని సవాలక్ష ప్రశ్నలు వేస్తారు. తాలూకా లెవెల్ అసిస్టెంట్ డైరక్టర్ లెవెల్ నుండి, స్టేటు లెవల్ డైరక్టరు అఫ్ ఇండస్ట్రీస్ వరకు ఈవిధంగా పరిశ్రమలు పెడతామని ముందుకు వస్తున్న వారికి చేస్తున్న సహాయం ఏమీలేదు. వారు జిల్లాలనుండి హైదరాబాదు హైదరాబాదు నుండి జిల్లాలకు అతే పనిగా ప్రయాణం చేస్తూ-ఏమీ ప్రయోజనంలేక, విసుగు ఎత్తి, టెంపరేచర్ సబ్‌నార్మల్‌కు వచ్చి కూర్చుంటున్నారు. "నేను ఫలానా ఇండస్ట్రీ పెడతాను, నాకు మీరు సహాయం

చేయండి" అని ఎవరైనా వచ్చినప్పుడు ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ అటువంటివారికి అన్ని విధాలా సహాయం చేయాలని కోరుతున్నాను. అతడికి కావలసిన రామెటీరియల్ తప్పకుండా సహాయం చేయాలి. ఎలక్ట్రిసిటీ ఇవ్వాలి. వాటర్ ఇవ్వాలి. అతనికి అవసరమైన లైసెన్సు త్వరగా సమకూర్చేలాగా ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ శ్రద్ధ తీసుకొని ఆంధ్రరాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. భారీ పరిశ్రమలను ఒకేచోట కేంద్రీకరించకుండా, వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసి ప్రాంతీయంగా ఉన్న ఇంబాలెన్సెస్ తొలగింపజేసి - ప్రాంతీయవారీగా— రాయలసీమలో, కోస్తాజిల్లాలో, తెలంగాణా ప్రాంతంలో భారీ పరిశ్రమలు అభివృద్ధి చేసి చదువుకొన్న యువకులకు, టెక్నీషియన్స్‌కు, మేన్యువల్ లేబర్‌కు ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి కృషి చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. కుటీర పరిశ్రమల విషయంచూస్తే-అందులో మా చేనేత పరిశ్రమ వస్తుంది. చేనేత పరిశ్రమలో జరిగే అన్యాయాలు చెప్పటానికి వీలులేదు. అది చర్విత చరణం అవుతుంది. అవన్నీ చెబితే భారతమంత గ్రంథం అవుతుంది. దానిని గురించి రిపోర్టు మేము గవర్నమెంట్‌కు ఇచ్చినా—అవి వేస్ట్‌పేపర్ బుట్టలో పడిపోతున్నాయి. అవి వెలుతురులో పడటంలేదు. చీరాల కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు మేలురకం సూడాన్ ఇంపోర్టెడ్ కాటన్ వస్తే-అక్కడ యారన్ స్పిన్ చేయకుండా అమ్మివేశారు. మన ఇండియా గవర్నమెంట్ మన భారతదేశంలోని డబ్బు-బంగారం-ముడుపు పెట్టి, పణం పెట్టి దిగుమతి చేసుకొన్న సూడాన్ కాటన్ బేల్సు-59 బేల్సు అమ్మిపారేశారు. ఆవిధంగా అమ్మటానికి ముందు టెక్స్‌టయిల్ కమీషనర్ పర్మిషన్ తీసుకొని ఇంపోర్టెడ్ కాటన్ బేల్సు అమ్మాలి. కమీషనర్ పర్మిషన్ లేకుండా వీరు 10 వేల రూ.లకు అమ్మారు. ఈనాడు మార్కెట్ రేట్ షుమారు 16వేల రు.లు ఉంది. మార్కెట్ రేటు 16 వేలు ఉన్నప్పుడు-వీరు 10 వేల రు.లకు అమ్మితే 6 వేల రు.లు ఒక్కొక్క బేలుకు డిఫరెన్స్ వచ్చింది. 60 బేళ్ల మీద 3 లక్షల 60 వేల రు.లు తేడా వచ్చింది. ఈ 3 లక్షల 60 వేల రు.లు ఏమి అయినట్లు ? అమ్మినవారికి కొన్నవారికి మధ్య లాలోచీ—చిదంబర రహస్యం జరిగింది. ఈ 3 లక్షల 60 వేలు గుటకాయస్వాహా చేశారు. సూడాన్ కాటన్ రేట్ మార్కెట్ రేటు షుమారు 16 వేల రు.లు ఉండగా, 10 వేల రు.లకు అమ్మవలసిన కారణం ఏమిటి? దీనిమీద సమగ్రమైన రిపోర్టు ముఖ్యమంత్రిగారికి ఇచ్చాను. ఆ రిపోర్టు అందినట్లు ఎక్‌నాలెడ్జు చేస్తూ-దానిని పరిశ్రమల శాఖ సెక్రటరీగారికి పంపించినట్లు తెల్పారు. వారు దానిమీద ఏమీ యాక్షన్ తీసుకొంటారో గమనించ వలసిఉన్నది. ఇటువంటి అన్యాయాలు జరగకుండా గవర్నమెంటు సరైన శ్రద్ధ తీసుకొని పరిశ్రమలను ప్రోత్సహించాలని, యీ హేండ్‌లూమ్ పరిశ్రమలో ఉన్నటువంటి యీ తిమింగలాలను, మొసళ్లను విచారించాలని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

11.30 a.m. శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, దాదాపు రెండు సంవత్సరాలకు పూర్వం వెంగళరావుగారు పరిశ్రమలశాఖ మంత్రిగా ఉండేటప్పుడు గూడూరు వచ్చి గ్లాస్ ఫ్యాక్టరీని, సిరమిక్ ఫాక్టరీని సందర్శించడం జరిగింది. ఆ గ్లాస్ ఫాక్టరీ, సిరమిక్ ఫాక్టరీలలో 20 సంవత్సరాలకు పూర్వం ఏ మెషినరి పెట్టారో ఆ మెషినరీఅట్లాగే యున్నది. 20 సంవత్సరాలకు పూర్వం ఆ మెషినరి ఎలాంటి లాంతరులకు గ్లాసులు తయారు చేస్తున్నదో ఆ పాతకాలపు లాంతరులకు

మాత్రమే గ్లాసులు తయారు చేస్తున్నారు. అదే విధంగా సిరమిక్ ఫాక్టరీలలో అవే బుడ్లను తయారు చేస్తున్నారు. అక్కడున్న మెషినరిని ఆధునికంగా ఎందుకు తయారుచేయకూడదు? క్రొత్త ఎక్విప్‌మెంట్ అక్కడ ఎందుకు పెట్ట కూడదు? ఇప్పుడున్నటువంటి ఓపెన్ మార్కెట్ కంప్లీట్ చేయాలంటే నాజూకైన వస్తువులు మంచి వస్తువులు ఈ సిరమిక్ ఫాక్టరీలో గ్లాస్ ఫాక్టరీలో తయారు చేయకుండా ఎప్పుడో పాత కాలంపునాటి వస్తువులు అక్కడ తయారు చేస్తూ వీరు పట్టించుకోకుండా ఉంటే గ్లాస్ ఫాక్టరీ ఈ రోజు నష్టంలో పడింది. సిరామిక్ ఫాక్టరీ కొద్ది లాభంతోనో యున్నది. అదికూడ ఒకప్పుడు చాల నష్టంలో యుండినది. మరల నష్టంలో పడే అవకాశం త్వరితంగా కనిపిస్తున్నది. ఎందు వల్లనంటే ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థలు కాబట్టి ప్రభుత్వానికి దానిమీద యింట రెస్ట్ లేదు. అదే ప్రైవేటు సెక్టార్‌లో ఉంటే ఆ గ్లాస్ ఫాక్టరీ ఎంతో రాణించే దానికి అవకాశం ఉండేది. ఎంతో ప్రాఫిట్ సంపాదించుకొనే అవకాశం ఉండేది. ఇప్పటికైనా బసిరెడ్డిగారు ఒక ఎక్స్‌పర్ట్ కమిటిని పంపించాలి. ఇదివరకు వెంగళరావుగారు పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు రెండు సంవత్సరాల పూర్వం యిదే శాసనసభలో నా ప్రశ్నకు సమాధానం చెపుతూ కమిట్ అయి ఉన్నారు. ఇప్పటికి పంపించినట్లు లేదు. వెంటనే ఎక్స్‌పర్ట్ కమిటిని పంపించి అక్కడ ఎటువంటి ఆధునిక సౌకర్యాలు అవసరమో అవి సరఫరా చేసి గూడూరులో ఉన్నటువంటి గవర్నమెంట్ గ్లాస్ ఫాక్టరీ. గవర్నమెంట్ సిరమిక్ ఫాక్టరీ లాస్ లేకుండా నడిపించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. స్టెయిన్‌లెస్ స్టీల్ విషయం మార్చి 21 వ తేదీనాడు అన్ని జిల్లాలకు టెలిగ్రామ్స్ యిచ్చారు. ఇంత కన్న ఘోరమైన విషయం, అక్రమమైన విషయం అన్యాయమైన విషయం మరొకటి ఉండబోదు. రెండు రోజుల లోపల స్క్రూటిని చేసి 31 వ తేదీలోపల కలెక్టరలు, డైరెక్టర్ అఫ్ యిండస్ట్రీస్‌కు గాని ప్రభుత్వానికి గాని సిఫారసు చేస్తే తప్ప లేకుంటే అవి చెల్లవు అని నిరాకరించారు. 73-74 లెక్కలలో పడవని స్పష్టంగా తెలిపిచ్చారు. ఆ రెండు రోజుల లోపల అసిస్టెంట్ డైరెక్టర్స్ ఎవరిమీద అయితే వారి ప్రేమాభిమానం, ఆదరం యున్నదో అటువంటి బోగస్‌వి మాత్రం ప్రాసెస్ చేసి మిగిలినవన్నీ, ఎలిజిబిలిటి ఉన్నా, జెన్యూయన్ కేసెస్ ఉన్నాకూడ డినై చేయడం నెగ్‌లెక్ట్ చేయడం జరిగింది. విసిరి అక్కడ పారేయడం జరిగింది. ఒక జిల్లాలో 22 అప్లికేషన్స్ వస్తే అందులో 16 ఒకే కుటుంబానికి, ఒక కులానికి సంబంధించినవి వచ్చినాయి. మిగిలిన జెన్యూయన్ కేసెస్ త్రోసిపుచ్చడం జరిగింది అంటే ఘోరమైన విషయం. బసిరెడ్డిగారు దీనిమీద ఖచ్చితమైన విచారణ జరిపించి ఎక్కడ అన్యాయం అక్రమాలు జరిగినవో వారిని శిక్షించండి. జెన్యూయన్ కేసెస్ వదలి పెట్టడం జరిగిఉంటే వెంటనే వాటిని ప్రాసెస్ చేయండి. రికమెండ్ చేయండి. రిజిస్టర్ చేయించే ఏర్పాటు చేయమని కోరుతున్నాను. సూళ్లూరు పేటదగ్గర వైట్ సిమెంట్ ఫాక్టరి ఒకటి ప్రతిపాదన యున్నదని వింటున్నాము. మెటీరియల్ అయినది. అది తొందరగా ఏర్పాటు చేసేటట్లు చూడమని కోరుతున్నాను. గూడూరు సూళ్లూరుపేట ప్రాంతంలో పులికాట్ లేక్ ప్రక్కన సముద్ర తీరంలో కావలసినంత లైమ్‌షెల్ దొరుకుతూ యున్నది. ఆ లైమ్ షెల్‌ను దొంగతనంగా ఎత్తుకొని పోతున్నారు. ముఖ్యంగా

తమిళనాడుకు సాఫరా అయిపోతున్నది తమిళనాడు నుంచి వచ్చిన వ్యక్తులు గుత్తాధికారం స్వీకరించి, ఇంతకుముందు వారే లీజ్‌కు తీసుకుంటూ, అలైమ్‌షెల్ దోచుకుంటూ పోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న లైమ్‌షెల్ వృధాగా తమిళనాడుకు పోతున్నది లీజ్ లేనివారుకూడ దోచుకొని పోతున్నారు ఇప్పటికి రెండు సంవత్సరాలుగా లైసెన్స్ ఎవరికి యివ్వకుండా పెట్టి ఉన్నారు. పబ్లిక్ ఆక్షన్, టెండర్ ఎందుకు పెట్టకూడదు అని అడుగుతున్నాను. అనే ఫాక్టరీలకు రా మెటీరియల్‌గా పనికివచ్చే లైమ్‌షెల్ వృధాగా ధారపోసుకుంటూ ఉన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సిమెంట్ ఫాక్టరీస్ ఎన్నో యూనిట్స్ క్లోజ్ డౌన్ చేసుకున్నారు. పవర్ కట్, బొగ్గు కొరత, తయారుచేసిన సిమెంట్ బైటకు పోకుండా రైల్వే వాగన్స్ దొరకడం లేదని, లారీలు దొరకడంలేదని, డీసెల్ ట్రబుల్ యివన్నీ కారణాలతో అనేక యూనిట్స్ క్లోజ్ చేస్తున్నారు. మాచెర్లలో ఉన్న రామకృష్ణ సిమెంట్ తీసుకోండి యింకా ఎన్నో యూనిట్ క్లోజ్ డౌన్ చేసుకొని ఉన్నారు ఉత్పత్తి తగ్గిపోయింది. కంట్రోల్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌మీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ కోటా తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను. పవర్ కట్ పరిశ్రమల అభివృద్ధికి పెద్ద ప్రతిబంధకంగా తయారైంది ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు యిచ్చి ఎలక్ట్రిసిటి బోర్డ్ వారు పరిశ్రమలకు ఏ పరిస్థితిలోకూడ కట్ అనేది లేకుండా చేస్తే తప్ప లేకుంటే పారిశ్రామికంగా ఉత్పత్తి తగ్గిపోతుంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా ముందుకు పోవడానికి అవకాశం లేకుండా పోతుందని మనవి చేస్తున్నాను. స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ కార్పొరేషన్ అని యున్నది. డిమాండ్ నోట్‌లో దానికి ఎంతో లాభం చూపించారు. తక్కువ ధరకు రా మెటీరియల్ తీసుకొని ఎక్కువ ధరకు అమ్మినందువల్ల వచ్చిన లాభం తప్ప మరొక మంచిరూపంలో సంపాదించిన లాభం కాదు స్మాల్ స్కేల్ యిండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారుల దగ్గరకు ఏ యిండస్ట్రియలిస్టు పోయినా సరైన మర్యాద దొరకడం లేదనే ఆరోపణ యున్నది ఏ ఇండస్ట్రియలిస్టు పోయినా ప్రతి ఒక్కరిని అనుమానంగా చూస్తేమాత్రం పొరపాటైన విషయం. పారిశ్రామికవేత్తలు అందరు అవినీతిపరులని అనుకోవడం పొరపాటు. సస్పెన్షన్‌తో స్టార్టు కావడం పొరపాటు. ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నంత విలువ స్మాల్ స్కేల్ యిండస్ట్రియల్ కార్పొరేషన్‌కు ఈనాడు లేదు ఫైనాన్స్ కార్పొరేషన్ దగ్గరకుపోతే పారిశ్రామిక వేత్తలను చాల ఆదరంతో చూస్తూ పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రయత్నం చేస్తున్నారని పారిశ్రామిక వేత్తల నోటిగుండా వస్తున్నది. అటువంటి ఆదరణ అభిమానం స్మాల్ స్కేల్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ దగ్గరనుంచి రావడంలేదని ఖచ్చితంగా తెలుస్తున్నది. ప్రైవేటు సెక్టార్‌ను ఎంకరేజ్ చేస్తున్నారు. ప్రతిదానికి ప్రతిబంధకాలు ఒక లైసెన్స్ సంపాదించుకోవాలంటే కలక్టరేట్ చుట్టూ, డైరెక్టర్ ఆఫీస్ చుట్టూ సెక్రటేరియట్ చుట్టూ తిరగడం, అవసరంఅయితే ఢిల్లీ దాకా పరుగులెత్తుకుంటూ ఈ పారిశ్రామిక వేత్తలు లైసెన్స్ పొందాలంటే నానాబాధలు పడుతూ, వాళ్లు తయారుచేసుకొన్న పెట్టుబడి అంతా ఈ లైసెన్స్‌లు పొందడానికే సరిపోతోందంటే

ప్రైవేటు సెక్టార్‌ను ఎప్పుడు ప్రోత్సహిస్తారని అడుగుతున్నాను. ప్రైవేటు సెక్టార్‌ను ప్రోత్సహించినప్పుడే నిరుద్యోగ సమస్యను నివారణ చేయగలరుగాని లేకుంటే దేశం ముందుకుపోయే అవకాశం లేదు. ప్రభుత్వ రంగంలో పెట్టిన పరిశ్రమలు అనేకం నష్టంలో ఉంటున్నాయి. సరైన అజమాయిషీ లేక. కాబట్టి ప్రొసీజర్‌ను సింప్లిఫై చేస్తూ అతిత్వరలో అవలీలగా లైసెన్సులు పారిశ్రామిక వేత్తలకు అందేమార్గం చూడమని కోరుతున్నాను. వైజాగ్ స్టీల్ ప్లాంట్ వెనకబడిపోయింది. కర్ణాటక రాష్ట్రం, మద్రాసు రాష్ట్రం ముందంజ వేసి యున్నది. ఒకచోట లాండ్ ఎక్విజిషన్ జరిగిపోయింది ఒకచోట లాండ్ ఎక్విజిషన్ జరిగి కన్‌స్ట్రక్షన్ కూడ ప్రారంభం అయింది. మన లాండ్ ఎక్విజిషన్ ఎందుకు పూర్తికాలేదని అడుగుతున్నాను ఇంత జాప్యానికి కారణం ఏమి అని అడుగుతున్నాను. 1972 లో వెంగళరావుగారు నా ప్రశ్నకు సమాధానం చెపుతూ 1973 మార్చిలోపల లాండ్ ఎక్విజిషన్ కార్యక్రమం పూర్తి చేస్తామని అన్నారు 1974 మార్చి పోయింది. 1975 మార్చి కూడ వస్తున్నది లాండ్ ఎక్విజిషన్ మనం చేసుకోలేకపోతే కేంద్ర ప్రభుత్వం మన ప్రాంతంలో పెట్టె పరిశ్రమలకు మనం లాండ్ ఎక్వయిర్ చేసి యివ్వలేకపోతే మనం కేంద్రానికి ఏమి సహకరించినట్లు అవుతుంది? ఆ ప్లాంట్ క్లోజ్ డౌన్ చేసి డ్రాప్ చేస్తే ఆ ప్రపోజల్ పరిస్థితి ఏమి అని అడుగుతున్నాను.

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకాలో సిలికా అనే శాండ్ బ్రహ్మాండంగా దొరుకుతూయున్నది మోపిడి అనేచోట 600 ఎకరాలు ఈ సిలికా శాండ్ యున్నది. గంగన్నపాలెం, బూడిదలవాగు ప్రాంతంలో బ్రహ్మాండంగా ఈ సిలికా శాండ్ యున్నది. గ్లాస్ ఫాక్టరీకి ఈ సిలికా శాండ్ ముఖ్యంగా అవసరం. ఇంకా చాలా ఫాక్టరీలకు యిది రామెటీరియల్‌గా పనికి వస్తుంది. గూడూరు గ్లాస్ ఫాక్టరీకి యిక్కడ నుంచే తోలుతున్నారు. కాని మోపిడి అనే గ్రామంలో కొంతమంది భూస్వాములు ఈ సిలికా శాండ్ 600 ఎకరాలు మొత్తం లీజ్ తీసుకొని కొట్టేయాలనే ఉద్దేశ్యంతో నామినల్ రేట్స్‌కు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో కలెక్టరుకు అప్లయి చేశారు తాసిల్దారు రికమెండ్ చేశారు. అది ఫైనల్ స్టేజికి వచ్చినది. ఆ భూస్వాములు మొత్తం 600 ఎకరాలు తీసుకుంటే గవర్నమెంట్ ఫాక్టరీలకు కూడ ఆ భూస్వాముల దగ్గరనే మళ్ళీ ఖరీదుపెట్టి కొనుక్కోవలసిన దుర్గతి పడుతుంది. కనుక భూస్వాముల హస్తగతం చేయకుండా ప్రభుత్వపరంగానే ఆ సిలికా లాండ్‌ను పెట్టుకొని ప్రభుత్వమే గవర్నమెంట్ ఫాక్టరీలకుగాని, ప్రయివేటు సెక్టారులో ఉన్న పరిశ్రమలకు సరఫరా చేయండి అని కోరుతున్నాను. నెల్లూరు జిల్లా యిండస్ట్రియల్‌గా బాక్‌వర్డు ఏరియాగా చేయలేకపోయారు, ప్లానింగ్ కమిషన్‌ను ఒప్పించలేకపోయారు. ఇప్పటికయినా నెల్లూరు ప్రకాశం జిల్లాలలో కొన్ని బ్లాక్స్, కొన్ని సమితి ప్రాంతాలు అయినా బాక్‌వర్డు ప్రాంతాలుగా రికమెండ్ చేసి ప్లానింగ్ కమిషన్‌ను ఒప్పించి మెప్పించి నెల్లూరు ప్రకాశం జిల్లాలలో ఉండే ప్రాంతాలను యిండస్ట్రియల్లీగా బాక్‌వర్డు ఏరియాస్ చేర్పించండి అని కోరుతున్నాను

మినరల్స్ అండ్ మెటల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ అని ఏర్పాటు చేశారు. మైకా పరిశ్రమలలో ఉన్న వ్యక్తులంతా ఈ ఎమినిటీస్ ఏర్పాటు అయిన తరువాత

చిక్కు సమస్యలలో పడ్డారు ఇది ఒక ప్రతిబంధకంగా తయారయింది మైకా మైన్స్ అంటే నూటికి ఒకరు మాత్రమే బాగుపడతారు. గాంబ్లింగ్‌తో సమానమైనది సినిమా పరిశ్రమ ఎంతో మైకా మైన్స్ అంతే సినిమా పరిశ్రమలలో విజయనాగిరెడ్డి, రాజేంద్రప్రసాద్‌గారు యిటువంటి యిద్దరు ముగ్గురు ప్రొడ్యూసర్స్ సంపాదించుకొన్నారు. మిగిలిన సినిమా పీల్డు మొత్తం దెబ్బతిని పోయి దివాళా అయిపోయినారు. ఆ విధంగా మైకా పరిశ్రమలలో నూరుమంది మైన్ ఓనర్స్ ఉంటే ఒకరికి మాత్రమే లాభం వస్తుంది కాని ఆయన కోటీశ్వరుడు అయినాడనే ఉద్దేశ్యంతో అందరు ఎగబడతారు. నష్టపోతూఉంటారు.
11-40 a.m. ఆ మైకా పరిశ్రమకు సరియైన ప్రోత్సాహం ప్రభుత్వం యివ్వలేకపోతున్నది వారు నష్టపడి దివాళా అయిపోయి ఇళ్లకు వెళ్లిన సంగతి ప్రభుత్వ దృష్టికి రాలేదా? ఒకరిద్దరు సంపాదించుకుంటే కోడిగుడ్డంత బంగారం ప్రతి ఇంట్లోనూ వుండగా అన్నట్లు వుద్దేశం ప్రభుత్వానికి కలుగుతున్నది ఈ యం యం. టి సి. ద్వారా యిది చానలైజ్ చేయవలసిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వున్నది.

చివరి మైకావిషయం, గూడూరు, రాపూరు ఏరియాలో బ్రహ్మాండంగా దొరుకుతున్నది ఎక్కువ మంది నష్టపడినా, కొద్దిమంది లాభపడినా, మైకా మాత్రం కావలసినంత వున్నది. ఆ మైకాను రా మెటీరియల్‌గా ఉపయోగించుకుని మనకు అవసరమైన ఫ్యాక్టరీస్ అక్కడనే ఏర్పాటు చేసుకుంటే మైకా పరిశ్రమను ఎంతయినా ప్రోత్సహించినవారమవుతాము. ఇప్పుడు ఎక్కడికో యిక్కడ నుంచి సరఫరా చేయడం కాకుండా, ఏఏ ఫ్యాక్టరీస్ అక్కడ పెట్టి రా మెటీరియల్‌గా మైకాను వుపయోగించుకొనడానికి వీలువుందో ఒక కమిటీని పంపించి అయినా తెలుసుకుని, ఆ గూడూరు ప్రాంతంలో ఎన్ని పరిశ్రమలు పెట్టగలిగితే అంతా మైకా పరిశ్రమను మనం ప్రోత్సహించినవారమవుతాము. మైకాను రా మెటీరియల్‌గా వుపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు రావాలి. మైకా మైన్స్ ఓనర్సును ప్రోత్సహించాలి. తద్వారా మైకా మైన్స్‌లో పనిచేసే లేబర్‌కు మంచి ప్రోత్సాహం కలిగేటట్లుగా చేయవలసినదిగా కోరుతూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ కె. వి. కిషన్‌రావు (లక్సెట్టిపేట) :—అధ్యక్షా మహాశయా, ఇంతవరకు శ్రీనివాసుల్‌రెడ్డిగారు మనవిజేసినట్లుగా, ఆదిలాబాద్‌ను బాక్‌వర్డ్ ఏరియా క్రింద డిక్లేర్ చేయలేకపోయినారు ప్రభుత్వం వారు. కోల్ మైన్స్, సిరిపూరు సర్ సిల్క్, ఎ. సి. సి. ఫ్యాక్టరీ లాంటివి వున్నందువల్ల మా అదిలాబాదు జిల్లాను బాక్‌వర్డ్ ఏరియాగా డిక్లేర్ చేయలేదనుకుంటాను కాని, అదిలాబాద్ జిల్లాను వెంటనే బాక్‌వర్డ్ ఏరియాగా డిక్లేర్ చేయవలసినదిగా మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. ఈ వున్న నాలుగు ఫ్యాక్టరీస్‌కు, పరిశ్రమలకు, యాన్సిలరీ ఇండస్ట్రీస్‌ను ఏ మాత్రం కూడా ప్రభుత్వం ప్రారంభించడం లేదు. ఎక్కడ నుంచో, బొంబాయి నుంచో, మద్రాసు నుంచో తీసుకురావడం తప్ప ఇక్కడ యాన్సిలరీ ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేయడం లేదు. ఈ నాలుగు ఇండస్ట్రీస్‌కు

ప్రక్కన యాన్సిలరీ ఇండస్ట్రీస్ వెంటనే ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకో వలసినదిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానివలన, లోకల్‌గా వుండే ఇండస్ట్రియలిస్టులు లాభపడతారు కాబట్టి ఆ విధంగా ఏర్పాటు చేయ వలసినదిగా మనవి చేసుకుంటున్నాను.

పోతే, అతి ముఖ్యమైన మరొక విషయం—ఆదిలాబాదు జిల్లాలో చైనా క్లే, పోర్సిలిన్ ఎక్కువగా దొరుకుతుంది అక్కడ పోర్సిలిన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినట్లయితే చాలా వుపయోగకరంగా వుంటుందని, పోర్సిలిన్ రామెటీరియల్‌గా వుపయోగించుకుని, పోర్సిలిన్ ఫ్యాక్టరీ వెనువెంటనే ఏర్పాటు చేయడానికి పూనుకోవలసినదిగా కోరుతున్నాను.

నాలుగవ విషయం—ప్రభుత్వ రంగంలో పెద్ద పెద్ద ఫ్యాక్టరీస్ నిర్మించు కుంటున్నాం. చిన్న విషయం—సింగరేణి కాలరీస్ గురించి నేను చెప్పదలచు కున్నాను. మనకు ఇచ్చిన రిపోర్టులో 1971 వరకు లాసెస్ వచ్చాయని, 71 నుంచి లాభాలు వస్తున్నాయని అంటున్నారు. అది కాగితంపైనే వున్నదా, నిజంగా లాభాలు వస్తున్నాయా, అవి ప్రజల దృష్టికి వచ్చే విధంగా వున్నాయా అనేది నాకు అనుమానంగా వుంది. లాభాలు అంటున్నారు—మీరు ఆ ప్రదేశానికి వెడితే ఎంతో విలువైన వస్తువులు అకారణంగా, చెత్తా చెదారంగా పడేసి వుండడం గమనిస్తారు; మంత్రిగారు జోక్యం చేసుకుని ఆ మేనేజిమెంటును మంచిగా సర్దితే ఇంకా ఎక్కువ లాభాలు రావడానికి అవకాశం ఉంటుంది. ఇదేగాకుండా, మా కామారెడ్డిలో ఆల్కాహాల్ ఫ్యాక్టరీ వుంది. మొలాసెస్ నుంచి అక్కడ ఆల్కహాల్ తయారు చేస్తున్నారు. కాని, ఇప్పుడు మొలాసెస్ నుంచి ఆ విధంగా తయారుచేసే మెషినరీ చెడిపోయిందని వింటున్నాను. దానిని బాగు చేయించ వలసినదిగా కోరుతున్నాను.

మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. కాని, రైతులకు మనం ఎటువంటి సదుపాయాలు కల్పించడం లేదు. బావులు పడని ప్రదేశాలు చాలా ఉన్నాయి. నీళ్ల ఆచూకీ సరిగా తెలుసుకోవడానికి హైడ్రో సర్వే చేయించడం చాలా అవసరం. ఆ సర్వే జరిపి, రైతులకు బావులు త్రవ్వుకోవడానికి అవకాశం కల్పించవలసినదిగా కోరుతూ, నాకు యీ సదవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri C.V.K. Rao:—Mr. Deputy Speaker, Sir, these Demands are sick and old Demands We should make them healthy and revive. No doubt, Andhra Pradesh is neglected with regard to its industrial growth. It is due to its social structure and its economic base. Its social structure is mostly feudal: only the landed gentry who are in power are sati-fied with the profits that they get through land. Any further adventure of industrial growth would mean to introduce the working class, the working class who have been their serfs and it would not serve their purpose But, at the same time, we cannot lag behind the events as such. Having realised that, unless and until the entire social and economic structure is taken up and moved from this old and feudal set-up to industrial base, well, it is a danger signal to the entire democracy as such. Now, the Government is

trying to give so much of promises that it is going to advance the industrial development of this State. If that were so, well, is the grant that is put at the disposal of this Demand sufficient? That is an answer which you have got to give. Is the personnel that is at their disposal sufficient? After all, it is the Government that is getting the money of the people and it is the Government that canalizes the human resources. On these two questions, they have miserably failed. And if the grant that has been allowed at the disposal of this particular administrative unit is so meagre as Rs. 6 Crores and odd, well this is going to be a miserable failure. How is it that the Government is lacking in this perspective? Unless and until proper resources are canalized, it cannot do justice to this industrial development. Is it that the Government does not want to disturb the feudal structure and landlord set-up? If it wants to have greater resources, mobilie bank capital, mobilise idle money and mobilise the men who are quite content with money lending and exploitation of the agricultural population, well they have got to meet some resistance. As such, there is no proper making, proper effort to have enough resources at their disposal. And above all, I also feel there is another defects, that is incompetency. Incompetence arises out of the contentment with their own state of affairs. Unless dynamic effort is made on the part of the ruling men, well the industry would remain where it is. Wherever there may be certain elements which would like to put forth their best in his particular job at this particular stage of civilization. Well they will also be paralised under the presentconditions.So,whatever industrial developmentwehave done,the
11.50 a. m. industrial development is oriented from the stand point of canalising the rawmaterial. Conversion of raw materials into finished products is of much importance. Industrial development should take place in order to create employment potential.As a matterof fact, the capital is put at the disposal of such capitalistic element The capital is put at the disposal of those persons who would like to become industrialists. More or less they are trying to get more profit and trying to exploit it Whenever there is abuse of raw material, capital, etc. there is serious conflict. If the Government really mean that the policy of it is to advance the industry all hurdles and bottlenecks should be removed. Government lacks imaginations. It is not serious about it. It does not take into consideration the available resourses, raw material, man power. Our State is extremely rich and you know pretty well that our State is most important in that respect in the entire country. The Government is miserably failed and it is an apology of their existence. As I read the reports from Singareni Colleries, Hyderabad Allwyns, Republic Forge and other things, it is an apoligia for their existence Let us compare it with the private industries. Private sector is better than that of public sector. These democratic institutions are no way better than that of others. There is no exploration of resources except exploitation of workers. The Government's half hearted attitude is the reasonsfor the failure. There should be radical approach on the part of Government. In the note the Minister said several things The Minister who is responsible to the Legislature ought to know that a smaller body has been created. Even when the Chief Minister was the Minister for Industries a body like this—a consultative body of Legislature was formed but not even once it met.

How is it that the Government failed in convening such body even once: because lack of imagination. They are forming these bodies for a sort of show.

Now, with regard to Corporations, there are number of Corporations. Is the Government feels that the Corporation is better institution that the Governmental body. If that is so, better to liquidate the Government. If they say that the Corporation is more or less a division of the Government, what are these functions of the Departments and the Government? The Corporations are becoming tools in the hands of men in power They are created to become popular in the hands of men that are ruling from behind, i.e, landlords, vested interests. I fail to understand about a Corporation. It is an Institution parallel to the democretic Government Institution. It is managed by Landlords,Zamindar, Whether is it a feudal set up or industrial set up, I do not understand in regard to industries and Government should consider about these Corporations.

In regard to Fertilizer Factory at Kakinada, what are the Steps the Government are taking. It seems there was a Advisory Body. If you put necessary resources at their disposal, this venture would succeed. It is a private venture, whether it is a privete or public venture, unless and until you give necessary fillip, it becomes a failure. For the development of industries, water and coal development is most essential and what are the steps that the Government has taken in this regard? There should also be Port Development.

Sri S. Jaipal Reddy (Kalwakurthi) :—Sir, there is no quoram.

(Quorum Bell was runge)

Sri C.V.K Rao :—With regard to Steel Plant also there is no progress. As such I would like to say that the Government must be genuinely interested in this.

I am sorry the Minister for Industries is not well, This is a 12.00 noon
burdensome portfolio. He is to be given a lighter thing, I wish the Minister also the speedy recovery.

Thank you very much.

శ్రీ కె. నరసయ్య :— అధ్యక్షా, సభవారి యెదుట ఉన్న పరిశ్రమల డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు పదవి స్వీకరించినప్పటినుంచి రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడం సంతోషించవలసిన విషయం. వ్యవసాయానికి మాత్రమేకాక పరిశ్రమల విషయంలోను తక్కిన కార్యక్రమాలలోను ఎక్కువగా చేయవలసిన ఆవశ్యకతను గుర్తించి వారు అత్యధిక ధనాన్ని పంచవర్ష ప్రణాళికలో కేటాయించారు. స్టీలు ప్లాంటు ఇంకా మరికొన్ని కార్యక్రమాలు బాగానే అభివృద్ధి అవుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఒక్క వ్యవసాయం తప్ప పారిశ్రామికంగా అభివృద్ధి కాకపోవడం చాలా విచారకమైన విషయం. అక్కడ ఒక షుగర్ ఫాక్టరీ ఉంది. ప్రజలు సహకరించి పెట్టుకున్న పరిశ్రమ. ఐదవ ప్రణాళికలో కొన్ని చూపించారు. టైప్ రైటర్లు, కాలిక్యులేటర్లు, కాస్టిక్ సోడా, మినీ పేపరు మిల్లు ఇటువంటివి పెట్టారు. వీటిని సూచించడం జరిగింది. అమలు చేయవలసిన ఆవశ్యకత ఉంది. శ్రీకాకుళం జిల్లాలో రెండున్నర

లక్షల మంది ఫిషర్మెన్ ఉన్నారు. హెచ్చుగా శ్రీకాకుళం జిల్లాలోనే ఉన్నారు. అక్కడ ఒక ఫిషింగ్ స్కీము అమలు చేయవలసిన ఆవశ్యకత ఉంది. అమలుజరపక పోవడం చాలా విచారకరమైన విషయం. కాకినాడలో మాదిరిగా ఫిషింగ్ ఫాక్టరీ పెట్టవలసిన అవశ్యకత ఉంది. కళింగపట్నం నుంచి బారువా వరకు, సోంపేట తాలూకా డాకలూరు వరకు ఫిషింగ్ ఉంది. తప్పనిసరిగా అటువంటి అవకాశం కలుగచేయాలని కోరుతున్నాను. మైన్స్‌కు సంబంధించి గరిన్ డిలో ప్రవేటు సెక్టరులో వారి యిష్టంవచ్చినట్లు చేస్తున్నారు. సరైన ధర వారు ఇవ్వడంలేదు. శ్రీకాకుళం జిల్లాలోని మైన్ ఓనర్స్‌కు సరైన ధర గిట్టేటట్లు ప్రవేటు సెక్టరు వారికి ఇవ్వడమో లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఆలోచించి రేట్లు ఫిక్స్‌చేసి నష్టం లేకుండా రైతులను ఉత్సాహపరచవలసిన ఆవశ్యకత ఉంది. శ్రీకాకుళం జిల్లాలో సోంపేట, ఇచ్ఛాపురం, టెక్కలి ఈ మూడు తాలూకాల లోను కొబ్బరికాయలు బాగా ఉన్నాయి. వాటి తరువాత కోస్టల్ ఏరియాలో అమలాపురం ప్రాంతంలోనే ఎక్కువగా ఉన్నాయి. అక్కడినుంచి కొబ్బరికాయలు ఇతర రాష్ట్రాలకు పోతున్నాయి. అక్కడ జీడి మామిడి తోటలు బాగా ఉన్నాయి. జీడిమామిడి పండ్లకు పిక్కలకు చాలా విలువ ఉంది. పిక్కలనుంచి ప్రత్యేకమైన రసాయనికములు తీయడానికి అవకాశం ఉంది. అటువంటి పరిశ్రమ పెట్టడానికి ఇప్పటివరకు ఆలోచించడం లేదు. జీడిపండునుంచి ప్రత్యేకంగా రసం తీసి ఉపయోగకరంగా చేయవచ్చునని అంటున్నారు. ఆ విధమైన పరిశ్రమలు అక్కడ పెట్టాలని కోరుతున్నాను. కొబ్బరికాయలకు సంబంధించికూడా అక్కడ పరిశ్రమలు పెట్టవచ్చును. కేరళ రాష్ట్రం తరువాత కాయిల్ పరిశ్రమకు శ్రీకాకుళం జిల్లా ఎక్కువగా తగి ఉన్నది. అటువంటిది బారువాలో పెట్టి తరువాత అశ్రద్ధ చేయడం వల్ల అభివృద్ధి కాలేదు. బర్మా కాందిశీకులు వచ్చినప్పుడు కరువు పనిగా అది పెట్టారు. అది పూర్తిగా డెవలప్ కాలేదు. దానిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. సాలూరువద్ద గ్రాఫైట్ దొరుకుతుంది. దానిపై రిసెర్చి చేయడంలేదు. తూర్పుగోదావరి జిల్లాలలో గ్రాఫైట్ క్రూసిబిల్స్ పరిశ్రమలో చాలా లాభాలు ప్రైవేటు సెక్టరువారు పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ట్రైబల్ ఏరియాలలో కరక్కాయ, ఇప్ప, వెదురు మొదలైనవి దొరుకుతున్నాయి. కరక్కాయ, ఇప్పకు సంబంధించి పరిశ్రమ పెట్టడం అవసరమని మనవిచేస్తున్నాను. అక్కడ వెదురు బాగా దొరుకుతుంది. పేపరుమిల్లు పెట్టాలని కోరుతున్నాం. సాలూరునుంచి ఇచ్ఛాపురంవరకు. ఇంకా బోర్డర్సులోకూడా వెదురు ఉంది. అదంతా పేపరుమిల్లు పెడితే ఉపయోగపడుతుంది. పేపరుమిల్లు అక్కడ పెట్టాలని కోరుతున్నాను. పొందూరులో చేనేత పారిశ్రామికులు ఎక్కువగా ఉన్నారు. అక్కడ ఒక టెక్స్‌టైల్ మిల్లు లేదు. ఒక్క టెక్స్‌టైల్ మిల్లును ఆ జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ) جناب سب سے پہلے میں آپکی توجہ اس جانب مبذول کروانا چاہتا ہوں کہ اس ایوان کا قاعدہ اور روایت یہ رہی ہیکہ تعداد کے اعتبار سے لیڈروں کو تقریر کا موقع دیتے ہیں اور آپ جانتے ہیں کہ میں ذات سے خود ایک پارٹی ہوں ۔ انڈیپنڈنٹس کو بھی پہلے موقع دیا جاتا ہے اور میں بھی یہاں ایک اقلیت کی نمائندگی کر رہا ہوں اور میں نہیں

چاھتا کہ اقلیت کی بے عزتی ہو کیونکہ میں اس بات میں حساس واقع ہوا ہوں یہ نہ ہوکہ پہلے آئے ہیں یا بعد میں ۔ جب ایک قاعدہ چل رہا ہے تو میں چاہونگا کہ اسپر عمل پیرائی ہو ۔ اگر میرے ساتھ ایسا (عمل) ہو تو مجھے کافی محسوس ہوتا ہے ۔

۱۹۷۳ ع کی بات تھی جب پرائم منسٹر نے کہا تھا کہ کانگریس میں کرپٹ قسم کے لوگ ہیں تو انکو دور کرنے کیلئے انتخابی تبدیلی لانی پڑیگی ۔ ہم سوشلیزم لانا چاھتے ہیں ۔ اسکے بعد ملک میں ایک جوش و خروش پیدا ہوا اور عوام نے یہ سمجھا کہ روزگار ملے گا ۔ پھر غریبی ہٹاؤ کا نعرہ دیا گیا لیکن اسکا جو بھی حشر ہوا وہ آپکے سامنے ہے ۔ پھر کہا گیا کہ ہندوستانی اقلیتوں کو ترقی دیجائیگی ۔ اس نعرہ کا نتیجہ بھی آپکے سامنے ہے ۔ اسکے بعد سنٹرل گورنمنٹ کے بجٹ میں یہ بات کہی گئی کہ ہر اسٹیٹ میں پانچ لاکھ بیروز گاروں کو روزگار دیا جائیگا ۔ لیکن آندھرا پردیش نے اسپر توجہ نہیں دی اور وہ اسکیم ویسے ہی سرد خانہ میں پڑگئی ۔ منسٹر صاحب بیمار تھے تو انڈسٹریز بھی بیمار ہوگئیں اور شائد اب انکا ہارٹ اٹاک بھی ہو ۔ معلوم نہیں کہ اسکا کیا حشر ہونے والا ہے ۔ انڈسٹریز کی بنیادی طور پر پالیسی یہ ہے کہ کانگریس کے لوگوں کو کیسے اڈجسٹ کریں ۔ آپ دیکھئے کہ کتنے قسم کے کارپوریشنس قائم کئے گئے ہیں اور کن لوگوں کو انمیں لیا گیا ہے ۔ گویا کہ یہ سیاسی بیروز گاروں کا اسپلائمنٹ اکسچینج ہے ۔ آپ "بورڈس" بناتے ہیں کھادی بورڈ ہے ۔ اس بورڈ نے کیا کام کیا ۔ کتنے لوگوں کو قرضے دئے اور کتنا پیسہ کھادی سمیتی بنائی گئی ہے اگر کسی کو منسٹری نہیں دے رہے ہیں تو ایک بورڈ بنا کر اسکا چیرمن بنادیا جاتا ہے ۔ آخر یہ کیا ہو رہا ہے اور کبتک آپ ایسا کرتے رہینگے ۔ اب تو عام طور پر یہ کہا جا رہا ہے کہ تین سچیزیں ہیں ۔ کھادی گادی اور مادی ۔ مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ اگر ایسا چلتا رہے تو آخر اسکا کیا انجام ہونے والا ہے ۔ شہر حیدر آباد جو بیروزگاروں کا شہر ہے یہاں ہزاروں لاکھوں کی تعداد میں بیروزگار رہتے ہیں ۔ انکے تعلق سے کچھ نہیں کیا گیا ۔ مجھے چیف منسٹر صاحب کی ایک تقریر یاد آرہی ہے جسمیں انہوں نے کہاتھا کہ ہم صنعتوں کا ایک جال پھیلا دینگے ۔ وہ صنعتوں کا جال تو نہیں پھیلا سکے اب آپ خود محسوس کریں کہ کونسا جال پھیلا ہے ۔ امپلائمنٹ اسکیمس کا نام لیا گیا ۔ بنکوں کو قومیایا گیا ۔ اسوقت یہ کہا جا رہا تھا کہ سرمایہ دار ان سے زیادہ فائدہ اٹھارہے ہیں ۔ چھوٹے اور غریب لوگ اس سے فائدہ نہیں اٹھا رہے ہیں پہلے قرضہ دیا جاتا تھا آج اسکو بند کردیا گیا ہے ۔ لیکن ان سب باتوں کے باوجود آج نوجوان پکار رہے ہیں کہ ہمارا کیا حشر ہوگا ۔ جہاں ہم یہ کہتے تھے کہ سود خوار ہیں ۔ مارواڑی اور بنئے ہیں جو بہت زیادہ سود حاصل کر رہے ہیں ۔ خون چوس رہے ہیں تو آپ نام تبدیل کرکے ۱۷ تا ۲۰ فیصد سود لے رہے ہیں ایک شخص

نے مجھ سے کہا کہ اوس نے دیڑھ سال کے عرصہ میں سنڈیکیٹ بنک کو اصل رقم سے زائد سود ادا کرچکا ہے ۔ اب آپ بتائیے کہ آپ بیروزگاری کو دور کررہے ہیں یا اسکے پاس جو بھی ھانڈی برتن رہ گئے ہیں وہ بھی لے لینا چاہتے ہیں ۔ اب یہ حالت ہورہی ہے اور لوگ کافی سے زیادہ بے چین ہیں ۔ آپ اس بات سے بھی واقف ہیں کہ شہر حیدر آباد میں کوئی بڑی انڈسٹریز نہیں ہیں تا کہ وہاں لوگوں کو روزگار ملے ۔ لوگوں کے روزگار کا واحد ذریعہ رکشا رانی ہے اور حیدر آباد میں ہندوستان بھر کے مقابلہ میں سب سے زیادہ رکشا پائے جاتے ہیں ۔ لیکن یہ عجیب بات ہے کہ رکشا کا سامان پنجاب اور ہریانہ سے یہاں آتا ہے ۔ کیوں نہیں اس سامان کی تیاری کیلئے ایک انڈسٹری قائم کیجاتی ۔ آج ہمارے پاس رامچندرا پورم میں انڈسٹریز ہیں لیکن وہاں کون لوگ کام کر رہے ہیں ۔ وہ آندھرا کے نہیں ہیں بلکہ آندھرا کے باہر کے ہیں ۔ گورنمنٹ کا یہ کام تھا کہ کارخانہ والوں کو بلا کر بات چیت کرتے اور یہ دریافت کرتے کہ انہیں کس قسم کے لوگوں کی ضرورت ہے ۔ آپ اسبارے میں ایک اسکیم کے تحت کام کرتے تا کہ آندھرا کے لوگوں کو آندھرا میں کام مل سکے ۔ ایسا نہ کرنے کی وجہ سے یہاں کے لوگوں کو کوئی فائدہ نہیں ہو رہا ہے جسکی وجہ سے یہاں کے لوگ پریشان ہیں ۔ میں چاہونگا کہ ان تمام چیزوں پر عمل کیا جائے اور اسکا ایک حل نکالا جائے ۔ اس سے پہلے ایک سنٹرل اڈوائزری کمیٹی بنائی گئی تھی تا کہ بیروزگاری کو دور کرنے سے متعلق غور کیا جائے ۔ اسوقت چنا ریڈی صاحب فینانس منسٹر تھے ۔ لیکن بعد میں اس کمیٹی کا کیا ہوا ۔ آیا وہ ختم ہوگئی یا فضاء میں اڑگئی کچھ معلوم نہ ہوسکا ۔

ہمارے سامنے یہاں یہ بات آئی ہے جس طرح کہ ابھی ایشوری بائی صاحبہ اور دوسروں نے کہا کہ نظام آباد میں " نیفا " کے نام سے جو کنفکشنری ہے وہ کسی منسٹر کو راضی کرنے کیلئے فروخت کر رہے ہیں ۔ آخر اسے کیوں فروخت کرنا چاہتے ہیں ۔ پہلے یہ فیصلہ کیا گیا تھا اور چیف منسٹر نے لکھا تھا کہ اسکو نہ بیچا جائے ۔ دوبارہ فائل آئی کہ اسکی مشنری نہ لے جا جائے بلکہ حیدر آباد میں ہی لگایا جائے ۔ آخر یہ نیفا کی مشنری کے پیچھے کیوں پڑے ہوئے ہیں ۔ وہاں کے لوگوں کو کیوں بیروزگار کیا جا رہا ہے ۔ یہ لینے والے کس کے رشتہ دار ہیں اور ایک رشتہ دار کو فائدہ پہنچانے کیلئے آپ کتنے لوگوں کو بیروزگار کر رہے ہیں ۔ کیا یہی آپکا سوسلیزم ہے اور یوں آپ سوشلیزم کی دھجیاں بکھیر رہے ہیں ۔ اسکے علاوہ نظام شوگر فیکٹری میں کیا ہو رہا ہے ۔ آخر وہ کون عہدہ دار ہیں جو ۲۴ گھنٹے وہاں پڑے رہتے ہیں ۔ انکو رہنا کہاں چاہئیے اور وہ کہاں رہتے ہیں ۔ وہ صرف بھتہ بنانے کیلئے آتے ہیں اور فیکٹری کے ایر کنڈیشن روم میں ٹھیرے رہتے ہیں ۔ وہ دورہ پر آتے ہیں تو ایک دو دن کیلئے انہیں رہنا چاہئیے ۔

اسیطرح سنگارینی کالریز کی صورتحال ھے - شہر حیدر آباد کے لوگ کوئلہ کیلئے ترس رہے ھیں - ایک عہدہ دار کو سنگارینی کالریز میں افسر رابطہ بنا کر تین هزار روپیے تنخواہ - بنگلہ اور موٹر دیگئی ھے لیکن وہ صاحب حیدر آباد سٹی کے لوگوں کیلئے کوئلہ تک بھی نہیں دے رہے ھیں جسکی وجہ سے یہاں کے کوئلہ کے بیوپاری پریشان ھیں - اس چیز کو بھی دیکھنے کیضرورت ھے -

دوسرے ریت نکالنے کیلئے ( نمک کی کان سے ) ٹنڈر طلب کئے گئے اور فارم پر یہ لکھا ہوا تھا کہ جو سب سے کم ریٹ پر ٹنڈر دیگا اسکو دیا جائیگا - سب سے کم ٹنڈر خواجہ بہاو الدین کا تھا - چنانچہ خواجہ بہاو الدین کے نام سے سفارش کیگئی - لیکن دوسرے تیسرے بلکہ چوتھے نمبر پر نکریکل نام کی سو سائٹی کے نام کام منظور کیا گیا - اسکے خلاف هائیکورٹ میں رٹ کیگئی اور اسکا فیصلہ خواجہ بہاو الدین کے حق میں ہوا - لیکن اسکے باوجود گورنمنٹ نے خاموشی اختیار کر رکھی ھے -

انڈسٹریز ڈپارٹمنٹ ایک ایسا ڈپارٹمنٹ ھے کہ یہاں جتنا چاھے کھالو - آپ جانتے ھیں کہ جیسا راجہ ھوگا ویسی پرجا ھوگی - مجھے عہدہ داروں کے تعلق سے کیا کہنا ھے - آپ وھاں ایسے عہدہ داروں کو لاکر رکھینگے جو آپکو خوش رکھینگے - آج آپ دیکھ رہے ھیں کہ سمنٹ کا کیا حال ھے - شہر حیدر آباد میں ایک ایک تھیلہ سمنٹ کیلئے لوگ ترس رہے ھیں - گورنمنٹ تو اپنی عمارات بنارھی ھے - بعض لوگ عمارتیں اور بلڈنگیاں بنا رہے ھیں - وہ پیچھے کے دروازہ سے آتے ھیں تو انہیں ھزاروں تھیلے سمنٹ ملجاتی ھے - آپ اسکا ایک ریشو مقرر کیجئے - منسٹر صاحب میرے ساتھ چلیں میں انہیں بتلاونگا کہ کیا حال ھے - کبھی سمنٹ پر کنٹرول رھتا ھے اور کبھی بر خاست کردیا جاتا ھے - لوھے کے بارے میں بھی یہی حالت ھے - اسپر کیوں ایکشن نہیں لیا جاتا - معلوم نہیں کہ اس سسٹم سے کس کس کا فائدہ ھوتا ھے - میں چاھونگا کہ سمنٹ کے تعلق سے تحقیقات کیجائے اور خاطیوں کو سزا دیجائے -

*శ్రీ యస్. నారాయణరెడ్డి(పెనుకొండ):—అధ్యక్షా, మన దేశము వ్యావసాయక దేశముగానే వుంది పారిశ్రామిక దేశముగా తీర్చిదిద్దిననాడు దేశములో నిరుద్యోగము, పేదరికము తొలగిపోతుంది. పెద్దపెద్ద పరిశ్రమలు పట్టణ ప్రాంతాలలో ఏర్పడినవి. గ్రామ ప్రాంతాల ప్రజలు పట్టణాలవైపు చూస్తున్నారు. పట్టణాలవైపు ఆకర్షింపబడుతున్నారు. పట్టణాలకు వచ్చి నివసించడానికి ప్రయత్నం చేస్తారు. దానివల్ల పట్టణ జీవితము స్తంభించే ప్రమాదము వుంది. అందువల్ల యిక ముందు స్థాపించే పరిశ్రమలనయినా తాలూకా స్థాయిలోను, జిల్లా స్థాయిలోను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పరిశ్రమలకు కావలసినది ఖనిజాలు, ముడి పదార్థములు. ఇవి ఏ ప్రాంతాలలో వున్నది సర్వే చేయించవలసిన ఆవశ్యకత చాల వుంది. ఏ ప్రాంతాలలో ఏ ఖనిజాలు దొరుకుతాయో ఆ ప్రాంతాలలో 12.20 p.m.

దానికి సంబంధించిన పరిశ్రమలను స్థాపన చేస్తే బాగుంటుంది. ఆ విధంగా స్థాపన చేయవలసినదిగా మనవిచేస్తున్నాను. మల్బరీ రైతులకు చాల ముఖ్యమైన పరిశ్రమ. ఈ పరిశ్రమద్వారా రైతులకు మంచి ఆదాయము వస్తుంది. సంవత్సరంకు 8 పంటలు వస్తాయి. 2, 3 వేల రూపాయల ఆదాయము వస్తుంది. ఈ పరిశ్రమను ప్రోత్సహిస్తే కొంతవరకు నిరుద్యోగమును సాల్వ్ చేయవచ్చు. చిన్న రైతులకు మల్బరీ పెంచే దానికి లోన్స్ యిచ్చి పట్టుపరిశ్రమను డెవలప్ చేయడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రైతులకు ఎంతో ఉపయోగకరమైన పరిశ్రమ. సిరికల్చర్‌ని ఎక్కువ అభివృద్ధి చేసేదానికి ఎక్కువ డబ్బును కేటాయించి రైతులు బాగా ఉపయోగించుకొనేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. షుగర్ ఫ్యాక్టరీల విషయం. ఒక ఎకరములో చెరుకు వేయాలంటే 1000, 1500 రూ. లు ఖర్చు అవుతుంది. హిందూపూర్‌లో షుగర్ ఫ్యాక్టరీని కో-ఆపరేటివ్ బేసిస్‌లో పెడతామని మాజిల్లా కలెక్టరుగారు 4 నెలల క్రితము మూడున్నర లక్షలు వసూలు చేశారు. ఇంతవరకు ఏమీ కాలేదు. ఏమి చేస్తారో తెలియదు. పబ్లిక్ సెక్టారులో పెట్టడానికి తీర్మానమైనది అని ప్రచారము చేస్తున్నారు. ఏవిధంగాను ఇంతవరకు కాలేదు. రైతులకు చాల ముఖ్యమైనది. 20 సం. ల క్రితము ఈవిధంగా కలెక్ట్ చేసినపుడు రైతులకు తిరిగి వాపసుచేసే పరిస్థితి ఏర్పడినది. ప్రభుత్వము ఇప్పుడైనా చేస్తుందా లేదా అనే అనుమానముతో వున్నారు. పబ్లిక్ సెక్టారులోగాని, ప్రైవేటు సెక్టారులో గాని, కో-ఆపరేటివ్ బేసిస్‌పైనగాని వెంటనే నిర్ణయము తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండులో చిత్తూరు జిల్లా గురించి ఒక్క వాక్యము వ్రాయనందుకు చాల విచారిస్తున్నాను. చిత్తూరు జిల్లాలో కొంత సర్వే కాబడి, కొంత కాకుండా వుండుట వల్ల అక్కడున్న మైన్స్ అండ్ మినరల్స్ గురించి తెలియచేయలేదు. నా నియోజక వర్గములో డీపెన్డ్ గోల్డ్ మైన్స్ వున్నాయి. వాటిని గురించి ఇక్కడ అనేకసార్లు ప్రస్తావించినా ఏమీ చర్య తీసుకోనందున విచారపడుతున్నాను. బెంగుళూరులో జియోలజిస్టుల కాన్ఫరెన్స్ జరిగింది. ప్రపంచములోనికెల్ల అది పెద్ద మైన్స్ అని వారు చెప్పడము జరిగింది. దానిని గురించి ప్రభుత్వము యోచని చేయాలి. కాపర్ డిపాజిట్స్ కుప్పం తాలూకా మల్లకొండలో వున్నట్లు చెప్పారు. దానిని కూడ ప్రభుత్వము వెంటనే సర్వే చేయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. రెడ్ ఆక్సైడ్. రెడ్ ఆక్సైడ్‌ని తయారు చేయడానికి అది తగినది. వైట్ స్టోన్ సంగనపల్లి ఏరియాలో కావలసినంత డిపాజిట్స్ వున్నవి. వాటిని గురించి ప్రభుత్వము పట్టించుకొనడము లేదు. సింగనమడ ఏరియాలో లైమ్‌స్టోన్ డిపాజిట్స్ కావలసినంత వున్నవి. వాటిని సర్వే చేయించాలంటే ప్రభుత్వము పట్టించుకొనడము లేదు. దీనిని కూడ గమనించాలని కోరుతున్నాను. కరికంపాడు ఏరియాలో చైనా క్లే వుంది. అది కూడ సర్వే చేయాలి. సింగరేణి కాలరీస్‌లో కావలసినంత బొగ్గు వున్నా సకాలములో ఫ్యాక్టరీలకు సప్లయి చేయడము లేదు. ఫ్యాక్టరీలకు సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను. అగ్రో బేస్డ్ ఇండస్ట్రీ సిరికల్చర్ గురించి చెప్పారు. దీనికి కేటాయించిన 2 లక్షల రూ.లు చాలవు. మైసూరులో యిచ్చిన సౌకర్యములను మన రాష్ట్రములో కూడ యివ్వాలి. ఆరోమెటిక్ కెమికల్స్. Lakhs of

rupees worth of flowers are going to the foreign countries. Hence I request the Government to make a survey on it. మనకు కావలసినంత అడవి భూములున్నవి. అరోమెటిక్ కెమికల్స్ ప్లాంటు తయారు చేయడానికి లాండ్ ప్రొవైడ్ చేయాలని మనవి చేస్తున్నాను. గోవాలో కాజు అనే రసము తయారు చేస్తున్నారు. మనకు కూడ వుంది. It is fit to prepare khaju. Hence I request Government to make thorough survey on it. స్టెయిన్‌లెస్ స్టీల్ కోటాలు రిస్ట్రిక్షన్స్ లేకుండా యిస్తున్నారు. యిచ్చిన లైసెన్సులు తక్కువ. అందరికి వచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆల్కహాలు బేస్డ్ ఇండస్ట్రీస్ ఆల్కహాల్ మిస్‌యూజ్ అవుతున్నదని వెంగళరావుగారు పరిశ్రమల మంత్రిగా వుండగా లైసెన్సులు కాన్సిల్ చేశారు. ఆర్. యస్. అని, డి. యస్. అని లైసెన్సులు యిస్తున్నారు. డి. యస్. హ్యూమన్ కన్‌సమ్‌షన్‌కి పనికి రాకుండా వుండాలని కొన్ని కలిపి యిస్తున్నారు. టెక్నికల్ పేపర్ ఆర్. యస్. యివ్వాలని రికమెండ్ చేశారు. డి. యస్. అని చెప్పి బ్లాక్ మార్కెట్‌లో ప్రజలకు దొంగ సారాయి అమ్మకముతో ప్రజల ఆరోగ్యము దెబ్బతింటున్నది. ఆర్. యస్. ని మిస్‌యూజ్ చేస్తే పెనాల్టీలు వేయాలని మనవి చేస్తున్నాను. దానిని డి. యస్.గా మార్చి ప్రజలను చంపవద్దని కోరుతున్నాను. పల్ప్ కిఫ్ రెంటూనా ఎక్కువగా వుంది. దాన్ని గురించి ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చాను. సర్వే చేయించాలని కోరుతున్నాను. There is lot of scale for manufacture of turmeric, chillies etc. మిర్చి, పసుపు ఎక్కువగా పండిస్తాము. తగిన పరిశ్రమలను నెలకొల్పడానికి అవకాశాలు వున్నా ఇంతవరకు నెలకొల్పలేదు. మా ఏరియాలో గ్రానైట్ 12-30 p.m.
ఫ్యాక్టరీస్ వున్నాయి. అక్కడ దొరికే గ్రానైట్ మద్రాసుకు పోతున్నది. అక్కడ గ్రానైట్ దొరకక ఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదం కన్పిస్తున్నది. కనుక ప్రభుత్వం జియాలాజికల్ సర్వే జరిపించి ఎక్కడ గ్రానైట్ దొరుకుతుందో పరిశీలింపచేసి, గ్రానైట్‌ను ఆ ఫ్యాక్టరీలకు సప్లయి చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎన్. వెంకటయ్య :-- అధ్యక్షా, ఖనిజములకు సంబంధించి ప్రత్యేకమైన డైరెక్టరేట్ వున్నది. అది చేస్తున్న పని గనుల యజమానులకు రిప్రజెంటేటివ్‌గా వుండటంగా కన్పిస్తున్నది. కనుక ఆ డైరెక్టరేట్‌ను రద్దుచేసి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో మెర్జ్ చేయడం మంచిదని మనవిచేస్తున్నాను. ఒక ఉదాహరణ చెబుతాను. మయిన్స్ ఓపెన్ చేయడానికి పర్మిషన్ ఇచ్చే పవర్స్ కలెక్టరుకు వున్నాయి. మా తాలూకాలోని రైతులు అప్లికేషన్ ఒకటి పెట్టుకుంటే కలెక్టరు ఒప్పుకున్నారు. ఆ విషయం మయిన్స్ యజమానికి తెలిసి ఆయన డైరెక్టరు దగ్గరకు వచ్చారు. ఆయన ఆ అప్లికేషన్‌ను తెప్పించుకుని మొత్తం ఫయిల్‌ను చించేయడం జరిగింది. ఇంతకంటె ఘోరమైన విషయం ఏముంటుందని అడుగుతున్నాను. ఇటువంటి గండుగమారి డిపార్టుమెంటు వుండటంకంటె దానిని రద్దుచేసి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో మెర్జ్ చేయాలని కోరుతున్నాను.

ఇక, పరిశ్రమల శాఖలో పరిశ్రమలంటే ఏమిటో తెలియనివారు వున్నారు. అటువంటివారు ఆ డిపార్టుమెంటులో వున్నంతకాలం ఇండస్ట్రీస్ డెవలప్ కావు

అని మనవిచేస్తున్నాను. అందువల్ల నిరుద్యోగ సమస్య కూడా పరిష్కారం కాదు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో కనీసం ఐ. టి. ఐ. క్వాలిఫికేషన్ వున్నవారిని ఎప్పాయింట్ చేస్తే కొంత మేలు జరగడానికి అవకాశం వుంది కనుక ఈ విషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఇప్పుడున్న వారికి పర్మిట్స్ ఇవ్వడం, డబ్బు శాంక్షన్ చేయడం తప్ప మరొకటి చేతకాదు కనుక కనీసం ఐ. టి ఐ. అయిన వారిని ఎప్పాయింట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

పరిశ్రమ శాఖకు సంబంధించి పరిశోధన ఏదీలేదు. అదికూడా జరుగవలసిన అవసరం వుంది. పరిశ్రమల శాఖలో పరిశోధన శాఖను ప్రవేశపెట్టి కొత్త కొత్త కార్యక్రమాలు ఏమి చేపట్టాలో పరిశోధింపచేయాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా అటవీ సంపదకు సంబంధించిన పరిశ్రమలు ఎన్నో నెలకొల్పటానికి అవకాశాలు వున్నాయి. కనుక అటవీ శాఖను, వ్యవసాయ శాఖను, పరిశ్రమల శాఖను సంలీనంచేసి, దానితోపాటు ఖనిజశాఖనుకూడా సంలీనంచేసి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించుకోవలసిన అవసరం వుంది. అలా ఒక కార్యక్రమాన్ని రూపొందించుకొని దాని ప్రకారం పరిశ్రమలను అభివృద్ధి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ) :—అధ్యక్షా, ఈ డిమాండ్స్‌ను బలపరుస్తున్నాను. నిరుద్యోగ సమస్య తీవ్రంగా వున్న ఈరోజుల్లో మానవుని శ్రమ శక్తిని పూర్తిగా వినియోగించుకోవలసిన అవసరం వుంది. అప్పుడే దేశంలో అధికోత్పత్తి సాధించగలుగుతాము. అందుకు ముఖ్యమైనది సేద్యం తరువాత పరిశ్రమలు కనుక పరిశ్రమలను ఎక్కువ స్థాయిలో అభివృద్ధిచేయాలని మనవి చేస్తున్నాను. పరిశ్రమలు పెద్ద పెద్ద పట్టణాలలో స్థాపించబడుతున్నాయి కాని జిల్లా, గ్రామ స్థాయిలలో వుండటంలేదు. అక్కడకూడ వీటిని విస్తరింపచేయాలని కోరుతున్నాను. రాయలసీమలో ఖనిజ సంపద ఎక్కువగా వుంది. వాటిని పరిశోధన చేయించి అక్కడ వాటికి సంబంధించిన పరిశ్రమలు పెట్టించవలసిందిగా కోరుతున్నాను. మా ప్రాంతమయిన ఉరవకొండలో పత్తి, వేరుశనగ ఎక్కువగా పండుతుంది. అక్కడి చేనేత పారిశ్రామికులు నూలు మిల్లు కావాలని అనేకసార్లు కోరారు. మా జిల్లా ఎమ్. ఎల్. ఎ. లు అందరం ముఖ్యమంత్రిగారిని కలసినప్పుడు చెప్పాము. గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లుకు అదనంగా కొన్ని వేల కదుళ్లు ఇచ్చి, అదనంగా మిషనరీని తెప్పించడం కంటె మా ప్రాంతంలో ఎడిషనల్‌గా ఒక నూలు మిల్లు పెడితే అక్కడి చేనేత పారిశ్రామికులకు లాభం కలుగుతుంది. ఆ ప్రాంతంలో ఇంకా అధికంగా పత్తి పండించే అవకాశం కలుగుతుంది. కనుక ముఖ్యమంత్రిగారు దీనిగురించి ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :—అధ్యక్షా, ఇండస్ట్రీస్‌కు సంబంధించిన పాలసీలో ప్రధానమైన లోపం ఏమిటంటే రీజనల్ ఇంబాలెన్స్ అనే పేరుతో ఇప్పుడు అనుసరిస్తున్న విధానం. రెండవ లోపం ఎంప్లాయ్‌మెంటుకు సంబంధించింది. స్టేట్ మొత్తాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటే తప్పు. it is impossible to achieve this regional balance. On the other hand, this policy is leading to regional imbalance and not regional balance

and this is reflected in the problem of unemployment also- ఎక్కడ ఒక ఫ్యాక్టరి పెడతారో అక్కడ పెట్టడానికి ఒక ప్రాతిపదిక వుండాలి. రా మెటీరియల్స్ కాని, సహజ సంపదలు కాని వున్న చోటనే ఫ్యాక్టరీలు పెట్టిన దగ్గరే ఉద్యోగాలు ఆ దగ్గరవారికే ఇస్తామంటే దేశం మొత్తం తారుమారు అవుతుంది. రీజినల్ ఇంబాలెన్స్ తొలగాలంటే రాష్ట్రం మొత్తం మీద క్వాలిఫైడ్ పీపుల్‌ను తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఎంప్లాయ్‌మెంట్ ప్రాబ్లెమ్ తీరుస్తాం అని అంటున్నారు. ఇండస్ట్రీస్ ఎక్కువ పెట్టినందువల్ల ఉద్యోగాలు పెరగాలి కాని ఉద్యోగాలు ఇవ్వడానికి ఇండస్ట్రీస్ పెడతామనడం ఇట్ ఈజ్ పుటింగ్ ది కార్ట్ బిఫోర్ ది హార్స్. ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేస్తే యాటోమాటిక్‌గా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. వీటిని ఇంప్లిమెంట్ చేయడానికి రెండు సంస్థలు వున్నాయి. అధ్యక్షా, యిట్ ఈజ్ యాన్ యింటరెస్టింగ్ 12-40 p.m. ప్లేస్‌టుసీ. తమరు ఒకసారి డైరెక్టరేట్‌కు వెళ్ళి చూస్తే తెలుస్తుంది. It is an interesting place to see; it is working in crucibles. అక్కడికి ఎవరైనా రిజిస్ట్రేషన్ కొరకు వెళ్ళితే మాసాల తరబడి వుండవలసి వుంటుంది. స్టేటు యింటరెస్ట్ వున్నవారు యీ డైరక్టరేట్‌ను మేనేజ్ చేయడంలేదు, చిన్న వుదాహరణ చెటుతాను. స్టైన్‌లెస్ స్టీల్ అన్ని రాష్ట్రాలకు అధికంగా వస్తూ వుంటే మన రాష్ట్రానికి తక్కువ వస్తున్నది. సెంటరుతో పోరాడి ఎక్కువ భాగము తెచ్చుకోడానికి ఆదుర్దా కలిగిన మనుష్యులు ఎవరు ఆ డిపార్టుమెంటులో లేరు పైగా అక్కడ యిచ్చేది, అనేక రకాల బ్లాకులో అమ్ముకునేవారికి యిస్తున్నారు. హానెస్ట్‌గా వుండేవారికి దిక్కులేదు. ఒకసారి తమరు వెళ్ళిచూడండి. కుర్రవాళ్లు వుత్సాహముతో యిండస్ట్రీస్ పెడుతామని ముందుకు వస్తున్నారు. కాని అక్కడి వాతావరణం చూసి ప్రతివారు నిరాశతో వెళ్లిపోవడం తప్ప అక్కడ న్యాయం జరగడంలేదు. మనము కార్పొరేషన్స్‌ను పెంచుతున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అని ఒకదానిని అనవసరంగా తెచ్చిపెట్టుకున్నాము. వారు యిండస్ట్రియల్ ఏరియాస్‌ను డెవలప్ చేస్తామంటున్నారు. ఏరియా కావాలంటే, 8, 9 రూపాయలు గజము పడిన దానిని ఓవర్ హెడ్ చార్జెస్ కలిపి 40, 50 రూపాయలకు ఆఫర్ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు మనము వెళ్లినప్పుడు వారు ఎంకరేజ్ చేస్తున్నారు. కాని యిక్కడ మన ఎంటర్‌ప్రిన్యూర్స్ స్థితి అరణ్యరోదనగా వుంది. ఈ స్థితి మారాలి. స్వానుభవముతో చెబుతున్నాను. ఈ డిపార్టుమెంటుకు వెళ్లి చూశాను. దానిని థరోగా ఎగ్జామిన్ చేయవలసిన అవసరము వుంది. ఇండస్ట్రియల్ ఏరియాస్‌ను డిస్ట్రిక్ట్ లెవల్‌లో చేస్తున్నారు. అక్కడ డిస్ట్రిబ్యూషన్ విధానము అట్లాగేవుంది. శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పినట్లు రెండు రోజులనాడు ఒక మంత్రిగారు పర్యటన చేస్తూ స్టైన్‌లెస్ స్టీలు కోటా మళ్లీ తీసుకువచ్చాము అప్లికేషన్స్ పెట్టుకోండి అంటే కొన్ని వేల మంది అప్లికేషన్స్ రెండు రోజులలో రికమండుచేసి పంపించారు. డైరెక్టరేట్‌లో యిన్ఫర్మేషన్ ఏమంటే అవి అన్ని మూలపడవేశారు. కొంత మంది బీద వారు రెండు మూడు వందలు ఖర్చు పెట్టుకొని అప్లికేషన్స్ పెడితే చెత్తబుట్టలో పడవేస్తే మరి యిండస్ట్రీస్ ఎట్లా డెవలప్ అవుతాయి? మీరు అనవచ్చు, స్టైన్‌లెస్ స్టీలు బ్లాకులో అమ్ముతుంటే ఎట్లా అని. దానిని మీరు కంట్రోలు

చేయండి. ఈ విషయము యిదివరలో హౌస్‌లో వచ్చింది. అప్పుడు యిండస్ట్రీస్ మినిస్టరుగా వున్న వెంగళరావుగారు దానిని అదుపులో పెట్టారు. కొన్ని వందల యూనిట్లును పట్టుకున్నారు. కాని ఆ వేడి చల్లారిన తరువాత మళ్లీ ఎవరి యూనిట్సు వారికి యిచ్చారు. వెంగళరావుగారి హయాములో ఒక పేపరు టేబులు మీద పెట్టారు. చాలాకొద్దిమంది మిగిలారు, కాని తరువాత బ్లాకులో అమ్ముకునేవారికి మళ్లీ యూనిట్సు యివ్వడం జరిగింది. మార్చి రావటేసిన కోటా తీసుకురాండి. అడ్డులో పెట్టండి, ఎవరైనా బ్లాకు మార్కెటు చేస్తుంటే. దుర్వినియోగము చేస్తే లైసెన్సు క్యాన్సల్ చేయండి, పీనల్ యాక్షన్ తీసుకోండి, డబ్బును రాబట్టండి, అంతేగాని గుర్రాన్ని గాడిదను ఒకేచోట కలిపి చూస్తే యిండస్ట్రీస్‌ను డెవలప్ చేయలేము. బసిరెడ్డిగారి హయాములో యిది బాగు పడుతుందని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ చాలా ఖనిజసంపదవున్న ప్రదేశం. విశాలమైన కోస్టల్ ఏరియా వుంది. పోర్టులు వున్నవి సారవంతమైన డెల్టా వుంది. రాయలసీమలో మినరల్స్ వున్నవి, నదీలోయలు వున్నవి. ఆదిలాబాదునుండి శ్రీకాకుళం వరకు కావలసినంత ఫారెస్ట్ వుంది. మన రాష్ట్రములో అనేక రకాల పరిశ్రమలు ఏర్పాటుచేయడానికి కావలసినంత ఖనిజ సంపద వుంది. బ్రిటిష్ పాలకులు మన దేశాన్ని బానిసపద్ధతిలో వుంచి ముడి సరుకులను తీసుకుపోయి లాభాలు సంపాదించేవారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 27 సంవత్సరాలు కావస్తున్నా మన సంపదను ఏ రకంగా వినియోగించు కుంటున్నామనేది ఆలోచించినప్పుడు రెండు రకాలైన పరిశ్రమలు వున్నవి. ఒకటి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పెట్టే పరిశ్రమలు, రెండవది, ఆంధ్రదేశములో కేంద్రప్రభుత్వము పెట్టే భారీ పరిశ్రమలు. ఈ పరిశ్రమలు పెట్టేప్పుడు మన ప్రభుత్వము చేస్తున్న పని ఏమిటి ? వాటిని అభివృద్ధిచేయడానికి, కొత్త పరిశ్రమలను తెచ్చుకోడానికి మనము చేస్తున్న ప్రయత్నము ఏమిటి ? ఏ పరిశ్రమ రావాలన్నా, మొదటిది ఎలక్ట్రిక్ కరంటు, రెండవది వాటరు, మూడవది కావలసిన ప్రదేశం. ఈ మూడు మనము చేయగలుగుతున్నామా అనేది ఆలోచించినప్పుడు 7, 8 సంవత్సరాల క్రితము మనకు వస్తుందనుకున్న హెవీ ఎలక్ట్రికల్స్, కరంటు షార్టేజివల్ల, వాటరులేక భోపాల్‌కు పోయింది. కేంద్రం మనకు డీజిల్ యింజన్సు ఫ్యాక్టరీ యిస్తామన్నప్పుడు తిరిగి అదే సమస్య. నో కరంటు, నో వాటరు, మళ్లీ పోయింది. కేంద్రం పరిశ్రమలు యిస్తామన్నా, వాటరు కరంటు లేక అవి రావడం లేదు. నిన్నటివరకు వస్తుందనుకున్న జింక్ స్మెల్టింగ్ ప్లాంటు ఏమి అయింది ? వాటరు సప్లయి లేదు కరంటు షార్టేజ్. ఈ రెండు కారణాలవల్ల ఫౌండేషన్ స్టోన్ పడలేదు, స్టీలు ప్లాంటు వ్యవహారము యివాళ కాక పోయినా రేపు అయినా కేంద్ర ప్రభుత్వము నేరము మన మీద మోపే ప్రమాదం వుందని చెప్పక తప్పదు. అనుకున్న ప్రకారం జరగడానికి యింతవరకు వాటరు గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది ఇప్పుడే కరంటు షార్టేజి వుంటే రేపు స్టీలు ప్లాంటుకు ఎట్లా సప్లయి చేయగలుగుతారు ? పంచవర్ష ప్రణాళికలో చేస్తామని చెబుతున్నారు. ఇవి అన్ని జాగ్రత్తగా ఆలోచించినప్పుడు మన ప్రభుత్వం భూస్వామ్య తత్వములో ఆలోచించే ప్రభుత్వం కాబట్టి—అంటే

భూస్వామ్యతత్వం అంటే ఏమిటి అని అనవచ్చు, ఏదో హోటలు పెట్టుకుని డబ్బు సంపాదిస్తాం లేక ఏదో లాడ్జి పెట్టుకొని డబ్బు సంపాదిస్తామనే ఆలోచనా విధానం, సర్వం ముఖ్యంగా ఆంధ్ర దేశములో వున్న ఖనిజ సంపదను వుపయోగించి పరిశ్రమలను డెవలప్ చేయలేకపోవడం వచ్చే పరిశ్రమలలో చాలా భాగము పోగొట్టుకోవడం, వాటికి కారణం ఆ సర్వేలుతోపాటు, కిరంటు, వాటరు, లైట్ లేకపోవడం. పోతే రాష్ట్ర ప్రభుత్వము కొన్ని పరిశ్రమలను పెట్టి నడుపుతున్నది. డబ్బు నష్టం వస్తుందనే పేరుతో వున్నవి కూడా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్నది. రాజమండ్రి కాగజ్‌నగర్ పేపరు మిల్స్ లక్షలు లక్షలు లాభాలు సంపాదిస్తూ వుంటే మన హయాములో నష్టము చూపించడములో అర్థము ఏమిటి? అక్కడ వున్న మేనేజర్సు సరిగా చేయకపోతే కారణాలు ఏమిటో కనుగొని సరైన పద్ధతులు కనిపెట్టి చేస్తే లాభాలు వచ్చి వాటితో మరో మిల్లు పెట్టే పరిస్థితి వుండేది. ప్రభుత్వానికి పెట్టుబడిదారీ విధానము కాపాడే వుద్దేశముతప్ప మరొకటి లేదు. నష్టం వస్తుందని వాటిని బిర్లా, సోమానియాకు అప్పజెప్పిన తరువాత, 90 రూపాయలవరకు బాంబూ ధర వుంటే 35 రూపాయలకు యిస్తున్నారంటే మన సంపదను వారు దోచుకోడానికి ప్రభుత్వం ఒక రకంగా అవకాశం యిస్తున్నది. శ్రీకాకుళం నుండి అదిలాబాదు వరకు పేపరు మిల్సు పెట్టడానికి అవకాశాలు వున్నాయి. ఆ అవకాశాలను మనము సద్వినియోగము చేసుకోవడం లేదు. ప్రభుత్వమువద్ద డబ్బు లేకపోతే జాయింటు పెట్టుబడితో పెట్టి అజ్మాయిషీని ప్రభుత్వము తన చేతిలో పెట్టుకొని దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవచ్చు సోషలిస్టు వ్యవస్థను స్థాపిస్తామని ప్రభుత్వం చెప్పింది. కాని కొందరికే పరిశ్రమల లైసెన్సెస్ యిచ్చే పద్ధతి కొనసాగుతుందనే విషయం మీ దృష్టికి తీసుకురాక తప్పదు. ఆంధ్ర దేశములో ఒక బిర్లాను తయారు చేస్తున్నది మన ప్రభుత్వం. యం.జి. బ్రదర్స్‌ను, వారికి ఎన్నో వున్నవి, బస్ సర్వీసులు, లారీ సర్వీసులు, బాడీబిల్డింగు కంపెనీలు, (బెంజ్). రాయలసీమ స్పిన్నింగు మిల్స్, ఇట్లా 9 రకాలైనవి వుంటున్నవి. ఇంకా కొత్తవి స్టార్టుచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అనేకమందికి లైసెన్సులు ఇవ్వడం లేదు. కొంతమందికి లైసెన్సులు ఇచ్చి ప్రోత్స 12-50p.m.
హిస్తే మన ఆంధ్ర దేశములో గుత్తాధిపత్యం లేకుండా ప్రతివారు భాగస్వాములుగా ఉండే అవకాశం ఉంటుంది. ఆ రకంగా చేయడం లేదు. తరువాత పాణ్యం దగ్గర కాల్షియం కార్బొనేటు, వైట్ సిమెంటుకు ఇచ్చారు. మైసూరు రాష్ట్రంలో హాగ్రి దగ్గర పెట్టారు. ఇక్కడకు ట్రాన్స్ఫరు చేసుకోవాలి. ఇక్కడ పెడితే లైసెన్సు లేదు. అక్కడ పెడతాం అన్నవారికి లైసెన్సు ఇవ్వడంలేదు. ఇచ్చిన తరువాతయినా కొంతమంది పెట్టుబడిదారులు అజమాయిషీకి జేస్తారు. మనకు ఉన్న ఖనిజసంపద ఉపయోగించడానికి మన ఆంధ్ర ప్రభుత్వము ప్రయత్నము చేయాలి. తరువాత గురజాల దగ్గర సుగరు ఫాక్టరికి డబ్బుకూడా వసూలు చేశారన్నారు. మనకు సిమెంటుకు కావలసిన రాయి ఉంది. మన ఆంధ్ర రాష్ట్రములో రెండుమూడు చోట్ల పెట్టవచ్చు యీ కార్యక్రమం చేయడానికి అవకాశం లేదంటున్నారు. తెలంగాణాలో ఆముదాలు పండుతాయి దేవరకొండ తాలూకాలో 1,84,000 ఎకరాలలో అముదాలు పండుతాయి. అక్కడ అయిల్ ఫాక్టరి పెట్టవచ్చు. అదికూడా ఆలోచించడం లేదు. యీ తాలూకాలో గ్లాస్ ఫాక్టరీ పెట్టడానికి అవకాశాలున్నాయి. అది కూడా ఆలోచించడం లేదు.

ప్రభుత్వం వారు మనకు పరిశ్రమలు స్థాపించాలంటె కరంటు కావాలి కాబట్టి ఒక ప్లాను ప్రకారంగా మన ప్రాజక్టులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి. నీరు సప్లయి లేనప్పుడు ఇక స్టీలు ప్లాంటుకు నీరు ఎక్కడనుంచి ఇస్తారు? ఇక్కడకు గోదావరి కాలవ వేస్తారంటె ఎప్పటికి అది ప్రారంభిస్తారు? కేంద్ర ప్రభుత్వం వారు ఆంధ్ర ప్రభుత్వమును ఇవాళ కాకపోయినా రేపయినా నిందిస్తారు ఆంధ్ర దేశములో పరిశ్రమలు కావాలన్నప్పుడు మూడు చర్యలు తీసుకొనడం చాలా అవసరం. మనకు స్టీలు ప్లాంటు వస్తుంది అందుకని భూమిని అక్వయిరు చేయాలి అటువంటప్పుడు వారికి నష్టపరిహారం మనం ఇవ్వాలి. పెట్టుబడిదారులకు తక్కువ ధరకు ఎల్లాగ అయితె ఇస్తారో అలాగె మన ఆంధ్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంటుకు ఎక్వయిరు చేసిన భూమికి తక్కువ ధర ఇస్తున్నారు. 1972 లో అక్వయిరు చేశారు. 1966 లో ఉన్న రేటు నిర్ణయించారు. మానవతా దృష్టితో ఏరోజునయితె అక్వయిరు చేశారో ఆరోజున ఉన్న రేటు వారికి ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు క్రిందటి సమావేశములో రయితులకు న్యాయం జరిగేట్లుగా చూస్తామన్నారు. హామీకూడా ఇచ్చారు. ఏదో మేము ఇచ్చిన డబ్బు తీసుకుని తొందరగా బయట పడమన్నట్లుగా ఉంది. మంత్రిగారు ఒక హామీ ఇచ్చినప్పుడు ప్రజలకు న్యాయం కలిగేట్లుగా ఖచ్చితంగా అమలుచేయాలి. ఇక పోర్టు ఉంది. కమర్షియల్ మెటీరియలు పుగాకు ముడిసరుకులు గుంటూరు నుంచి వైజాగ్ రాకుండా మద్రాసు పంపిస్తున్నారు. మనకురావలసిన రాబడి పోతున్నది. యీ రకంగా మనకురావలసిన లక్షల రూపాయల ఆదాయము పోగొట్టుకుంటున్నాము. యీ విషయంపైన ప్రభుత్వం శ్రద్ధవహించాలి. ఇక ట్రాన్సుపోర్టు యిండస్ట్రీ ఉంది. డబ్బు ఖర్చు చేస్తున్నారు. లాభాలు వస్తున్నాయి. కాని కావలసిన పార్ట్సు విషయం చూస్తే పెద్ద పెద్ద వర్కుషాప్సు పెద్దవారినుంచి కొంటున్నారు. వారు బాగా లాభాలు గడిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశలో ఒక యిండస్ట్రీ పెట్టి చిన్న చిన్న స్పేరు పార్టులు తయారు చేయాలి. యీ రకంగా చేస్తే చాలా మందికి పనులు దొరుకుతాయి. హెచ్చుగా పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగము సమస్య పరిష్కరిస్తామంటున్నారు. మనకు ఉన్న శక్తి యుక్తులు ఉపయోగించి ఉన్న పరిశ్రమలను పెట్టుబడిదారుల చేతులలోకి పోకుండా స్వంతంగా మానేజిమెంటు చేసుకోడానికి ప్రయత్నం చేస్తే ఒక పరిశ్రమల అభివృద్ధికే కాకుండా మన ప్రజలు నిజమైన ప్రజలుగా బ్రతకడానికి అవకాశము కల్పించినవారౌతారు. యిప్పుడు ఏ తప్పు జరిగినా అది ఆంధ్ర ప్రభుత్వము తప్పు అంటున్నారు. అధికారులు అందరూ దొంగలంటారు. కాని అలాగ అనడానికి వీలులేదు. కొంతమంది మంచి వారు ఉన్నారు. మంచి వారిని పనికి రానిచోట్ల వేస్తారు. అట్లాగ కాకుండా సిన్సియరు ఆఫీసర్సును బాగా ఉపయోగించుకోవాలి. యం. వెంకటరత్నంగారు యిండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషనులో ఏ పరిశ్రమలు పెట్టడానికి అవకాశాలున్నాయి అనేది చూచి పరిశ్రమలు స్థాపించడానికి కృషి చేస్తున్నారు. అలాంటి ఆఫీసరులు మనకు కావాలి. అటువంటివారిని ఉపయోగించుకోవడానికి మనం ప్రయత్నం చేయాలి. యీనాడు మనం ఏ పొరపాటు చేసినా ఆంధ్ర ప్రదేశ ప్రజలకు బాగా నష్టం కలుగుతుంది ఇప్పుడు మూడు విషయాలు మనం గుర్తించాలి. పరిశ్రమలు మనకు కేంద్రం నుంచి

రావాలన్నా, మన ప్రభుత్వం పరిశ్రమలు పెట్టలేక జాయింటుగా పరిశ్రమలు స్థాపించాలన్నా మనకు కరెంటు ఎక్కువగా ఉత్పత్తి కావాలి. రెండవది ఎక్కడైయితే పరిశ్రమలు స్థాపిస్తామో అక్కడ నీరు సప్లయి కావాలి. మూడవది ప్రదేశము సెలక్టు చేయాలి. ఒక వేళ మనం జాయింటుగా పరిశ్రమలు స్థాపించినప్పుడు పెట్టుబడిదారుల చేతిలో అజమాయిషి ఉండకుండా మన చేతిలో అజమాయిషి ఉండాలి మనకు పూర్తి కంట్రోలు ఉండాలి లేకపోతే చరిత్ర క్షమించదని మనవి చేస్తున్నాను. తరువాత బసిరెడ్డిగారు సుస్తీగా ఉన్నప్పటికి వారు ఇప్పుడు మన కార్యకలాపాలలో పాల్గొన్నారు. వారి ఆరోగ్యం బాగుండాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ సాగిసూర్యనారాయణ రాజు :— అధ్యక్షా, శ్రీ వి. శ్రీకృష్ణగారు 1-00 p. m.
భూగర్భ పరిశోధన ఖనిజాభివృద్ధికి సంబధించిన ప్రణాళికను రూపొందించుటకు సమగ్రమైన అన్వేషణ జరిపించుటకు ప్రత్యేకమైన సంస్థ, వాటిపై సలహా ఇచ్చుటకు ఒక సంఘము నియమించవలెనని సెలవిచ్చారు. భారత భూగర్భ శాఖ సమగ్రమైన సర్వేలను జరుపుచున్నది. రాష్ట్ర గనులు మరియు ఖనిజములశాఖ కూడ కొన్ని ఖనిజ నిక్షేపములను ముఖ్యముగా రాష్ట్రప్రభుత్వమునకు ఆసక్తిగల ఖనిజములకు సంబంధించిన సమగ్ర పరిశోధనలను జరుపుచునే యున్నది. ఉదాహరణకు బయ్యారం ఇనుప ఖనిజము, విశాఖపట్టణం జిల్లాయందలి అల్యూమినియం ఖనిజము మరియు కర్నూలు సమీపమునందు గల రాతినార మొదలగునవి. పై అన్వేషణలను ఆధారముగా తీసుకొని విశాఖపట్టణమునందు అల్యూమినా లేక అల్యూమినియం కర్మాగారమును స్థాపించుటకు ప్రభుత్వము తగు చర్యలు తీసుకొనుచున్నది. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వమునకు మైన్సు మరియు మినరల్సు సలహా సంఘము స్టేటు ప్రోగ్రామింగు బోర్డులు కలవు. ఖనిజాన్వేషణ చాల కాలయాపనతోనూ, ఖర్చుతోనూ కూడుకున్న కార్యక్రమము. ఆర్థిక వనరులు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వము వారు స్టేటు ప్రోగ్రామింగు బోర్డు అను పేర ఖనిజాన్వేషణ కార్యక్రమములో పాల్గొనుచున్న వివిధ సంస్థల కార్యక్రమములను సమన్వయ పరచుటకు ఒక సంఘమును ఏర్పాటు చేసిరి. ఈ సంఘము వివిధ శాఖల కార్యక్రమములను పరీక్షించి సమన్వయ పరచుచున్నది, గనులకు సంబంధించిన చట్టములు మరియు నిబంధనల విషయంలో సలహా నిచ్చుచున్నది. స్టేటు ప్రోగ్రామింగు బోర్డు రాష్ట్రములో పనిచేయు కేంద్ర రాష్ట్ర సంస్థలయొక్క అన్వేషణా కార్యక్రమములను సమన్వయించుచూ కార్యక్రమముల పట్టికను తీర్చిదిద్దును. ప్రభుత్వము వారు ప్రభుత్వ రంగములోని సంస్థల అధినేతలతో ఒక సంఘమును నవంబరు 1973 లో ఏర్పాటు చేసిరి.

ఈ సంఘము ప్రభుత్వ రంగములోనే సమస్యలను చర్చించుటకు, ప్రభుత్వ రంగ సంస్థల పాలనా యంత్రాంగమును మెరుగుపరచుటకై తీసుకోవలసిన చర్యలను వివిధప్రభుత్వ రంగ సంస్థలు తమలో తాము సహకరించుకొని, ఉద్యోగుల ఎన్నిక, శిక్షణవంటి విషయములను చర్చించి ప్రభుత్వమునకు సూచనలిచ్చుటకై ఉద్దేశించబడినది.

కొంతమంది సభ్యులు ప్రస్తుత ఎగుమతి విధానం గురించి చెప్పారు. ఖనిజముల ఎగుమతి ముఖ్యముగా ఎమ్.ఎమ్.టి.సి. ద్వారా జరుగుచున్నది. ఎగుమతి చేయుటకు ముందు మనదేశమునందలి ఖనిజ నిధి నిక్షేపములను వినియోగ అవసరముల గురించే ఆలోచించిన పిమ్మటనే నిర్ణయము తీసుకొనబడును. కేంద్ర ప్రభుత్వము దీనికనుగుణముగా కొన్ని రకముల అభ్రకం ఎగుమతిని నిషేధించినది. ఈ రకములు మనదేశమందే వినియోగించుటకు వీలు కలుగజేయుటయు జరిగినది. అభ్రకమును పొడిచేయు కర్మాగారమును స్థాపించు విషయములో రాష్ట్ర ప్రభుత్వము పరిశోధనలు జరుపుచున్నది. ముగ్గురాయి ఎగుమతికూడ మన జాతీయ అవసరములను దృష్టిలోనుంచుకొని చేయుచున్నారు. కేంద్ర ప్రభుత్వము ఈ ముగ్గురాయిని జాతీయసంస్థల ద్వారా ఎగుమతి చేయుటనుగూర్చి ఆలోచించుచున్నది. మనదేశ అవసరములు తీరిన పిమ్మటనే మిగిలిన ఖనిజములను మాత్రమే విదేశములకు ఎగుమతిచేయుట జరుగును. ఖమ్మం జిల్లాయందలి బయ్యారం, ఇనుప ఖనిజమును ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను స్థాపింపబోవు స్పాంజ ఇనుము కర్మాగారములో వినియోగింప నిశ్చయింపబడినది.

ఆదిలాబాదు జిల్లాకి సంబంధించిన సున్నపురాయి నిధులను, సిమెంటు కార్పొరేషను ఆఫ్ ఇండియా ఇదివరకే ఒక సిమెంటు కర్మాగారము త్వరలోనే స్థాపించబడగలదు. రాష్ట్ర గనులశాఖ జరిపిన అన్వేషణల ఫలితముగా మేలురకపు సున్నపురాయి నిక్షేపములు బెల్లంపల్లి సమీపంలో కనుగొనబడినవి. వీటియొక్క విస్తీర్ణము గురించి దర్యాప్తు జరుపబడుచున్నది. ఈ రాయిని ఉపయోగించుచు కొన్ని పరిశ్రమలు ఈ ప్రాంతములో ఏర్పాటు చేయుటకు సాధ్యపడగలదు.

గౌరవనీయులైన శ్రీ పద్మనాభరాజుగారు సూచనను అనుసరించి అల్యూమినియం ఖనిజ అన్వేషణ త్వరితముగా ముగించుటకు కార్యక్రమములు చురుకుగా సాగుచున్నవి. ఈ ఖనిజమును ఉపయోగించి అనంతగిరి ప్రాంతంలో ఒక అల్యూమినా లేక అల్యూమినం కర్మాగారము స్థాపించుటకు తగిన చర్యలు తీసుకొనబడుచున్నది. దీనివలన ఈ గిరిజన ప్రాంతానికి చాల లాభము చేకూరగలదు. శ్రీమతి ప్రభావతమ్మగారు మాట్లాడుతూ రాజంపేటలో బెరైటు పరిశ్రమ గాదెలలో దొరికే చైనాక్లే, కడప జిల్లాలో ఇతరత్రా దొరికే కాపరు డిపాజిట్లు డ్రిల్లింగు చేపట్టాలని అన్నారు. మంగంపేట ప్రాంతం రిజర్వుచేయబడింది. బెరైటు త్రవ్వించి ఎ.డి.ఎమ్.సి ద్వారా పరిశ్రమలు నెలకొల్పే ప్రతిపాదన పరిశీలనలోనున్నది. చైనాక్లే. కాపరు డిపాజిట్లు విషయం పరిశీలన జరుగుచున్నది. శ్రీనల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డిగారు మాట్లాడుతూ సూళ్లూరుపేటలో వైట్ సిమెంటు ఫాక్టరీ స్థాపించాలని అన్నారు. తెల్ల సిమెంటు ఫాక్టరీ ఆ ప్రాంతంలో త్వరలోనే స్థాపించనున్నాము. తమిళనాడు గుత్తదారుల ఆధీనములో పులికట్ సరస్సు నత్తగుల్లల త్రవ్వకం తమిళనాడుకు అక్రమంగా చేరవేయుట జరుగుగుచున్నదని అన్నారు. ఈ విషయంలో తమిళనాడు రాష్ట్రంతో సంప్రదించి తగు చర్యలు తీసుకొనుచున్నాము. మైకా ఎగుమతులు మినరల్స్ అండ్ మెటల్స్ ట్రేడింగు కార్పొరేషనుద్వారా జరుపుటచే వీకర్ సెక్షన్సుకు

ఎక్కువ నిదుపాయముగానున్నట్లు మైకా యజమానులలోనే కొంతమంది అభిప్రాయం. అయినను ఈఅంశములు త్వరలోనే నెలకొల్పు మైకా బోర్డు చూచుకొనగలదు.

శ్రీ సి.వి.కె.రావు :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. కాగితాల మీద వ్రాసినటువంటిది చదువకూడదు సాగి సూర్యనారాయణరాజుగారు మెయిడెన్స్ స్పీచ్ చేయవలసిన అవసరం లేదు. కనుక తమరు రూలింగు ఇవ్వవలసి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ఆయన మాత్రం మెయిడెన్ కాదు.

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—మైకా పౌడర్ (వెట్ గ్రైడింగ్ పద్ధతిలో) కర్మాగారము గూడూరులో నెలకొల్పే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో నున్నది. శ్రీ కేశవులుగారు మాట్లాడుతూ ఆదిలాబాదు జిల్లాలోని సుద్ద నిల్వలను పింగాణీ పరిశ్రమ స్థాపించుటకై ప్రయత్నం చేయవలెనని అన్నారు. ఆదిలాబాదులోని సుద్ద ఫైర్ క్లేగా పరిగణించబడినది. అందునిమిత్తమై పరిశోధనలు సాగించదలచి రెబనా రాళ్ల వేట సమీపమున రెండు సంవత్సరములుగా భూగర్భ సర్వే జరుపుట జరిగింది. ఇప్పుడు శాంపిల్సు పెద్దఎత్తున సేకరించదలచాము. దేవరకొండ నియోజక వర్గానికి చెందిన సభ్యులు ఒకవిషయం చెప్పారు. ఆదిలాబాదు జిల్లాలో వలెనే నల్లగొండ జిల్లా, మిర్యాలగూడెం తాలూకాలో దామర్లచర్ల-వీరప్పగూడెం ప్రాంతమందు రాష్ట్ర గనులు-ఖనిజ సంపదల శాఖవారు అన్వేషణలను చేసిన ఫలితముగా సుమారు 200 కోట్ల సున్నపురాతి నిల్వలను రుజువు చేయుట జరిగింది. నడికూడి - భువనగిరి రైలు మార్గము నిర్మాణమైనంతనే ఈ ప్రాంతమున భారి సిమెంటు కర్మాగారమును ఇచ్చట నెలకొల్పే అవకాశములు ఎంతైనా ఉన్నది. దేవరకొండ పలుగురాయి గనులు సర్వేచేసి గాజుపరిశ్రమను నెలకొల్పవలెనన్నారు. ఈ సర్వే వివరములు తిరిగి పరిశీలించే ఏర్పాట్లు రాష్ట్రగనులు ఖనిజ సంపదల శాఖ ద్వారా జరుపగలము. ఇదివరలో హైదరాబాదు జియలాజికల్ సర్వేవారు జరిపిన పరిశోధనలలో ఈ అంశముపై తిరిగి డిటెయిల్డుగా పరిశోధనలను చేయగలము. ఈ సూచనను రాష్ట్ర ఇండస్ట్రీసు శాఖవారు పరిశీలిస్తున్నారు. శ్రీ పరశురామ నాయుడు గారు మాట్లాడుతూ అరణ్య ప్రాంతములో ఖనిజ సర్వే చేయించి గుమ్మలక్ష్మీపురం ప్రాంతం పరిశోధన చేయించాలని అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో ఖనిజ పరిశోధనలు చేసే ఏర్పాటు త్వరలోనే రాష్ట్ర ఖనిజ శాఖద్వారా జరిపించగలము. ఎగుమతులు జాతీయం చేసే విషయం, ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. మళ్ళీ ప్రభావతమ్మ గారి ప్రశ్నకు సంబంధించి, హస్తవరములోని సుద్ద ఫ్యాక్టరీ 1-10 p.m.
యాజమాన్యముపై జాడీ పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థములు సద్వినియోగము జరుగుతూనే ఉన్నది. ఇంకా ఎక్కువ నిలువలు అక్కడ ఉన్నట్లు లేదు. తరువాత గాదెల ప్రాంతములో సుద్దగనులు సర్వే జరిపించుట రాష్ట్ర గనుల శాఖవారి ద్వారా ఏర్పాటయినది. ఈ ఏర్పాటు ప్రిలిమినరి స్థాయిలో జరిగింది. ఇకముందు ఉధృతముచేసే ఆలోచన ఉన్నది. బల్క్ శాంపుల్సు సేకరించే కార్యక్రమము కూడ ఆలోచనలో ఉన్నది. రాగి గనులు సర్వే రాష్ట్ర గనుల శాఖ చేసే

ఏర్పాటు చేయించగలిగాము. ఈ సర్వే జరిగినట్లు మా దృష్టికి రాలేదు. ఇక నరసయ్యగారు చెప్పిన దానిని గురించి, ఇందుకై ఈ సంవత్సరం తగు చర్యలు తీసుకొంటున్నాము వెంకటయ్యగారు చెప్పినదాన్ని గురించి, వీలయినంతవరకు ఖనిజ సర్వేను రాయలసీమలో ఇకముందు, 74-75 ప్రోగ్రాము పెద్ద ఎత్తున ఈ సర్వేలు చేపట్టదలిచాము ముఖ్యంగా రాతినార, బెరైటీస్, సుద్ద గనులు, కురువిందము, సోప్ స్టోన్ వీటికి ఎక్కువ ప్రయత్నాలు జరుగుతున్నవి. ఇక నారాయణరెడ్డి గారు చెప్పినదాన్ని గురించి, ఈ ప్రాంతీయ అభివృద్ధి దృష్ట్యా ఖనిజ సంపదల సర్వేలను వివిధ పరిశ్రమలకు నెలకొల్పే ప్రయత్నం చేయించాము. తరువాత మైనింగ్ అండ్ మినరల్స్ డైరెక్టరేట్ అధికారి లంచాలు తీసుకొనే విషయం గురించి చెప్పారు. మైనింగ్ అండ్ జియలాజికల్ డిపార్టుమెంటులో పనిచేసే పేరు, దానికి సంబంధించిన డిమాండుపై ఒక నోటు ఇవ్వబడింది. ప్రస్తుత డైరెక్టరుపై ఇదివరక నిర్దిష్టమైన అవినీతి ఆరోపణలు ఏమిఉండలేదు. అటువంటివి ఏవైనా ఉన్నట్లయితే తప్పక పరిశీలిస్తాము.

శ్రీ డి వెంకటేశం :—నిర్దుష్టమైన ఆరోపణలు రాలేదన్నారు పోనీ వేరే అలిగేషన్సు ఏవైనా వచ్చాయా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—మీరు అనేది తప్ప నేను కొందమలి ఏమీ వినలేదు.

* శ్రీ పి బసిరెడ్డి :—అధ్యక్షా, ఈ పరిశ్రమలకు సంబంధించిన చర్చలో 24 మంది గౌరవ సభ్యులు పాల్గొని అమూల్యమైన సలహాలు ఇచ్చినారు. మరి ఎక్కువ శ్రద్ధ కూడ చూపినారు ఈ పరిశ్రమాభివృద్ధిపట్ల. గతంలో మన రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేయలేదు, అది దెబ్బ తినింది. మరి వి కె. రావుగారు అన్నట్లు అన్నీ వున్నాయిగాని అల్లుడి నోట్లో శని వున్నట్లు మనకు అన్నీ వున్నాయి అన్ని రకాల సహజ సంపత్తి మన రాష్ట్రంలో ఉన్నది ఖనిజ సంపద బహుళంగా ఉన్నది అటవీ సంపద, అగ్రికల్చర్ బేసెడ్ ఇండస్ట్రీస్‌కు అవకాశం ఉన్నది తరువాత లాంగ్ కోస్ట్ లైను కూడ వున్నది మత్స్య పరిశ్రమకు ఇన్ని ఉండికూడ మనం పారిశ్రామికరంగంలో సాధించిన అభివృద్ధి తగినంత లేకపోవడం ఎక్కువ విచారకరమైన విషయం. దానికి కారణాలు అనేకం ఉన్నాయి. మరి రాజకీయ కారణాలవల్లనైతేనేమి, మరి గతంలో ప్రభుత్వం ఈ పరిశ్రమల పట్ల తగు శ్రద్ధ చూపెట్టకపోవడంవల్లనైతేనేమి ఈ పారిశ్రామిక రంగం అభివృద్ధి మనం సాధించడం చాలా తక్కువ అయిపోయింది. ఇప్పుడు అదృష్టవశమున ఈ కారణాలన్ని తొలగిపోయినాయి. రాజకీయ వాతావరణంకూడ అనుకూలంగా వున్నది ప్రభుత్వంకూడా అన్ని రంగాలలోకంటె పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చేసేందుకు చాలా దీక్షతో ఉన్నది. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చాలా శ్రద్ధ తీసుకొంటున్నారు. ఢిల్లీకి వెళ్ళినప్పుడల్లా వారు మన పరిశ్రమలకు సంబంధించిన దరఖాస్తుల విషయం అక్కడ మంత్రులను కలుసుకోవడం వీలైనంత త్వరలో వాటిని ఏర్పాటు చేయించటం, అనేక పరిశ్రమలకు సంబంధించి కూడ వారు తీవ్రమైన కృషి

చేస్తున్నారు. నేనుకూడ నా శక్త్యానుసారం ఈ పారిశ్రామిక రంగంలో సత్వరంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నాను. మరి గౌరవసభ్యులందరు కూడ ఈ విషయంలో సహకరించడం ఎక్కువ అవసరం. ఎందుకంటే, మనం ఎన్నో వనరులు వుండికూడ ఇతర రాష్ట్రాలకంటె చాలా వెనుకబడివున్నాం ఈ రంగంలో. ఆర్థికంగా కూడా మనం దెబ్బ తిన్నాం. తరువాత ఈ నిరుద్యోగ సమస్యకూడా చాలా తీవ్రరూపం దాల్చించి ఈ పారిశ్రామికాభివృద్ధి తగ్గిపోవడం వల్ల. కాబట్టి ముఖ్యంగా మనం ఆర్థికంగా అభివృద్ధి పొందేందుకు, దానికంటే ముఖ్యంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు సత్వరంగా ఈ పారిశ్రామిక రంగంలో మనం అభివృద్ధి సాధిస్తేతప్ప మనం ఈ రెండు సమస్యలు పరిష్కరించేందుకు చాలా కష్టంగా వుంటుంది, ఇందుకుగాను కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యంగా ఆర్థిక వనరులు ప్రభుత్వానికి చాలినంత లేవు ఈ అయిదవ పంచ వర్ష ప్రణాళికలో అయితేనేమి, ఈ సంవత్సరం ప్లానులో అయితేనేమి చాలినంత డబ్బు పరిశ్రమలకు కేటాయింపు జరగడంలేదు. అందుకనే ఈ కార్పొరేషన్సు కొన్ని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్పొరేషన్సు ఉపయోగం అంత ఎక్కువగా లేదని కొంత విమర్శ జరిగింది. కాని ప్రస్తుత పరిస్థితులలో అవి తప్పనిసరి అయినాయి. ప్రస్తుతం మన ప్రభుత్వం యొక్క ఆర్థిక వనరులు తక్కువగా వున్న కారణంగా ఈ కార్పొరేషన్సు అవసరమైనాయి, ఈ కార్పొరేషన్సు ఉన్నట్లయితే, మనం కొంత పెట్టుకోగలిగినా కొంత బ్యాంకులనుంచి అప్పు తీసుకోవచ్చు. అందుకని ఇవి ప్రస్తుతం అవసరమైనాయి. ప్రభుత్వ వనరులు ఎక్కువయ్యే కొద్దీ ఈ కార్పొరేషన్సను ఒకటొకటి తగ్గించవచ్చు. ఈ ఓవర్-హెడ్సు ఎక్కువ అవుతాయి కాబట్టి ఇవి లేకుండా అవసరాన్నిబట్టి వీటిని తగ్గించుకొంటూ రావచ్చును. తరువాత మరొక ప్రతిబంధకము ఏమిటంటే మనకు పవర్ లోపము చాలా ఉన్నది. ఇది మనకు చాలినంత ఉంటే తప్ప ఈ పారిశ్రామికాభివృద్ధి సత్వరంగా సాధించడానికి చాలా కష్టము. అందుకని ప్రభుత్వము ఈ పవర్ సప్లయి సత్వరంగా ఎక్కువ చేసేందుకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతున్నది. అందుకని శ్రీశైలం ప్రాజెక్టు మొదలగు దీనికి సంబంధించిన ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. మరి సిక్సు పాయింట్ ఫార్ములాలో వచ్చేటటువంటి స్పెషల్ అసిస్టెన్సులో నుంచి అయితేనేమి, తరువాత ఈ ప్లానులో బ్యాక్‌వర్డు ఏరియాసుకు ఇచ్చేటటువంటి 10 పర్సెంటులో నుంచి అయితే నేమి ముఖ్యంగా ఈ పవరుకు, పరిశ్రమలకు ఎక్కువగా డబ్బులు కేటాయించుకొనేందుకు అవకాశము ఉన్నది. మనకు బడ్జెటులో తక్కువ ఉండినా కూడ ఈ కొరతను ఈ స్పెషల్ అసిస్టెన్సు నుంచి, తరువాత ప్లానులో బ్యాక్‌వర్డు ఏరియాసుకు 10 పర్సెంటు ప్రకారం 12.7 కోట్లు కేటాయించడం కూడ జరుగుతున్నది, కాబట్టి ఆ విధంగా కూడ మరి పవరుకు, పరిశ్రమలకు ఎక్కువ కేటాయించుకొనే దానికి అవకాశము ఉంటుంది. కాబట్టి మేము ఏదో పరిశ్రమలకు సత్వరంగా అభివృద్ధి చేస్తామని ఊరికే చెప్పుతున్నామనే టటువంటి విమర్శ ఏదైతే ఉన్నదో అది ఆ విధంగా అనడం న్యాయం కాదని, ఎందుకంటే ఈ స్పెషల్ అసిస్టెన్సు ద్వారాను, ప్లానింగులో వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించిన డబ్బు ద్వారాను వీటిని అభివృద్ధి చేయదలచుకొన్నాము.

1.20 p m. నిజాం ఇండస్ట్రియల్ ట్రస్ట్ ఫండ్ ఒకటి ఉంది అక్కడ ఐదారు కోట్ల రూ. లు నిధి ఉంది అది కొన్ని ఇండస్ట్రీస్‌కు రుణరూపంగా ఇచ్చినారు ఆ రుణాలన్నీ ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా వసూలు చేయటానికి ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొంటున్నది. ఈ సంవత్సరం 85 లక్షలు ట్రస్ట్ ఫండ్ నుండి ఇండస్ట్రీస్‌కు కేటాయించడం జరిగింది ఆ 85 లక్షలు తెలంగాణా ప్రాంతంలో ఖర్చు పెట్టబడుతుంది; ఆ డబ్బు ఆంధ్ర ప్రాంతానికి పోదు అని ఈశ్వరీబాయిగారికి మనవిచేస్తున్నాను. నిజామ్ ట్రస్ట్ ఐదారు కోట్ల రూ.లు ఐదవ ప్రణాళికలో తెలంగాణా ప్రాంతంలోనే ఖర్చు పెట్టబడుతుంది. ఈ రకంగా సత్వర అభివృద్ధి సాధించేటందుకు అవకాశం లేకపోలేదు అని మీకు మనవిచేస్తున్నాను

ఈ ప్రాంతీయ అసమానతలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకుగాను వెనుకబడిన ప్రాంతాలకు పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించినంత వరకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతుంది మన స్టేటులో సుమారు 12 జిల్లాల లోని ప్రాంతాలు వెనుకబడిన ఏరియాస్‌గా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది అక్కడ 15 పర్సెంట్ సబ్సిడీ కూడ ఇస్తున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన పరిశ్రమలకు అది వస్తుంది. బాక్‌వర్డ్ జిల్లాలు 14 ఉన్నవి వాటికి రుణ సంబంధమైన ఇన్‌సెంటివ్స్ కూడ ఉన్నవి. ఈ విధంగా బాక్‌వర్డ్ ఏరియాస్‌కు ఎక్కువ అవకాశాలు ఇవ్వబడుతున్నాయి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌వారి 5 ఇయర్స్ ప్రోగ్రామ్‌లో 327 కోట్లు ఇన్‌వెస్ట్‌మెంట్ జరుగుతుంది అందులో 81 పర్సెంట్ బాక్‌వర్డ్ ఏరియాస్‌కు కేటాయించబడింది. అందులో తెలంగాణాకు 133 కోట్లు, రాయలసీమకు 97 కోట్లు, ఆంధ్ర ప్రాంతానికి 100 కోట్లు, ఈ రకంగా వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వటం జరిగింది. ఈ వెనుకబడిన ప్రాంతాలు యీ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ అభివృద్ధి సాధిస్తారని మనం అనుకోవచ్చును. ప్రాంతీయ అసమానతలు కూడ చాలావరకు తగ్గుతాయని చెప్పవచ్చును. ఆ రకంగా ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ కూడ చాలావరకు పెరుగుతుంది ముఖ్యంగా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీముకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నది. దీనిలో కొంత ధనము లాప్స్ అయినదని కొంత అపోహలు ఉండినవి. అది వాస్తవమైన విషయం కాదు. మిత్రులు వెంకటరావుగారు ఇదివరకే దానిని గురించి సభ్యులకు మనవిచేసినారు. మనం సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీముకు టాప్ ప్రెయారిటీ ఇస్తున్నాము. టెక్నోక్రాట్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. ఇపుడు వాతావరణం బాగా అనుకూలంగా ఉన్నది; సత్వరంగా పారిశ్రామికాభివృద్ధి జరిగేటందుకు. ముఖ్యంగా టెక్నోక్రాట్స్ చాలామంది ముందుకు వస్తున్నారు; యీ పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీము క్రిందవారికి అనేక సదుపాయాలు ఉన్నవి. వారు ముందుకు వస్తున్నారు. కొంత మంది ఇంజనీర్సు ఉద్యోగంలో ఉండేవారు రాజీనామాలిచ్చి పరిశ్రమలు స్థాపిస్తు న్నారు. రాజమండ్రి పేపరు మిల్లు నుండి నలుగురు ఇటీవల రాజీనామా ఇచ్చి, ఒక పేపర్ ప్లాంట్ ఏర్పాటుచేయడానికి ఆ నలుగురు దరఖాస్తులు పెట్టుకొన్నారు. దానిని గురించి ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకొని వారికి ఎంత ఎంకరేజ్‌మెంట్ ఇవ్వాలో అంతా ఇవ్వటం జరుగుతుంది. రాజస్థాన్ నుండి మనవాళ్లు రాజీనామా

ఇచ్చి- ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుచేయటానికి వచ్చినారు, అన్ని వసతులుఉండి కూడా ఉద్యోగాలకు పోవటం అనే—సాంప్రదాయసిద్ధంగా వస్తున్న అలవాటు చాలామటుకు ఇపుడు తగ్గిపోతున్నది. ఇది కొంతమటుకు ఎంక రేజింగ్ విషయమని భావించవచ్చును ఈ రకంగా మనరాష్ట్రంలో యీ పారిశ్రామికాభివృద్ధి ఎక్కువగా జరిగేదానికి అవకాశం ఉన్నది. ప్రభుత్వం సాధ్యమైనంతవరకు ప్రయివేటు ఎంటర్ ప్రినర్స్‌ను ఎంకరేజ్ చేయటంలేదుగాని— ప్రభుత్వానికి ఆర్థికవనరులులేని కారణంగా- ప్రయివేట్ రంగంలో పరిశ్రమలు సర్వతోభివృద్ధి సాధించాలి. ప్రస్తుత పరిస్థితులలో కొంతవరకు ప్రయివేట్ సెక్టార్‌కు అవకాశం ఇవ్వకుండా పోయేదానికి అవకాశంలేదు. స్థానికులకు ప్రిఫరెన్స్ కూడ ఇవ్వటం జరుగుతున్నది. మైల్స్ అండ్ టూల్స్ ఫ్యాక్టరీకి చాలామంది అవుట్‌సైడర్స్ వచ్చినా స్థానికంగా ఉండిన కాంపిటెంట్ ఇంజనీర్‌కు ఇవ్వటం జరిగింది. ఆయనకు కావలసిన డబ్బు వుంది. కాని కొంత ఆలస్యం అయింది ఆయన కొంత వెనుకకుపోయే పరిస్థితి ఏర్పడినపుడు మరొక కోప్రమోటర్‌ను ఏర్పాటుచేయటానికి అప్పుడే చర్యలు తీసుకోబడినవి. కర్నూలు పేపర్ ఫ్యాక్టరీకిగాను బిర్లా, సోమానీ-మరికొంతమంది అవుట్‌సైడర్స్ ప్రయత్నం చేసినారు. కాని మేము స్థానికులకు ఇచ్చాము. అదోని టి. జి. ఎల్ తిమ్మయ్యచెట్టి- ఎక్స్ ఎం. ఎల్. ఎ. గారికి ఇచ్చినాము, వారిని చాలా హెచ్చరిక చేశాము. మీరు రెండు మాసాలలో తగిన ప్రోగ్రెస్ చూపిస్తే తప్ప- లేకపోతే వేరేవారికి ఇవ్వవలసిన అవసరం ఉంటుందని చెప్పినాము. వీలయినంతవరకు పబ్లిక్ సెక్టార్‌లోనే ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటుచేస్తుంది. సెకండ్ ప్రిఫరెన్స్ జాయింట్ సెక్టార్. లాస్టు ప్రిఫరెన్స్ ప్రయివేటు సెక్టార్. ప్రయివేటు సెక్టార్‌ను మనం పూర్తిగా ఎవాయిడ్ చేయటానికి వీలులేదు. ఇపుడు చాలామంది పరిశ్రమలు పెడతామని ముందుకు వస్తున్నారు. ధనము మిగిలించుకొన్నవారు రైతులు ముందుకు వస్తున్నారు. కంట్రాక్టర్లు వస్తున్నారు. ఇంకా వివిధ సెక్షన్స్‌లోవున్న వుద్యోగస్తులు వస్తున్నారు. వివిధ సెక్షన్స్‌లో వున్నవారు ముందుకు వస్తున్నారు. ఇపుడు మంచి వాతావరణం వున్నది; మనం పరిశ్రమలు అభివృద్ధి చెందించటానికి. ఈ డిపార్టుమెంటు గురించి కొంత విమర్శ జరిగింది. అది కొంతవరకు నేను ఒప్పుకోకతప్పదు. ఇదివరకు యీ డిపార్టుమెంటులో అవకతవకలు జరిగినవి, ఆలస్యాలు జరిగినవి. ఈ ఐదారు మాసాలుగా మేము యీ డిపార్టుమెంటును చక్కపరచేటందుకు తగినచర్యలు తీసుకొంటున్నాము. జాయింట్ డైరెక్టర్స్ అందరూ డైరెక్టరేట్‌లో అక్కడే కూర్చుంటున్నారు. ఎంత చిన్న పని ఉండినా, ఈ పరిశ్రమలు పెట్టుకోదలచుకొన్నవారు, పెట్టుకొన్నవారు బయటి ప్రాంతాల నుండి దూర ప్రాంతాల నుండి ఇక్కడకు రావలసిఉంటుంది. వారికి అనుకూలంగా ఉండేందుకు యీ జోనును ఐదుజోనులుగా విభజిస్తున్నాము. ఆంధ్ర ప్రాంతాన్ని మూడు జోనులుగా, తెలంగాణా ప్రాంతాన్ని రెండు జోనులుగా విభజించి, ప్రతి జోనుకు రీజినల్ డెవలప్‌మెంట్ కమీషనర్‌ను వేస్తున్నాము. ప్రతి జిల్లాకు ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను ఏర్పాటు చేస్తున్నాము. రా మెటీరియల్ పంపకం గురించి అవకతవకలు చాలా జరిగినవి. ఒప్పుకోక తప్పదు. దానిని గురించి కూడ మన ప్రభుత్వం తీవ్రమైన చర్య తీసుకొన్నది. స్టెయిన్‌లెస్ 1-30 p. m. స్టీల్ బోగస్ యూనిట్స్ అని చాలవరకు కాన్సిల్ చేసినది. ఇంకా చాల వాటికి

నోటీసుకూడ యివ్వడం జరిగింది అదేవిధంగా బోగస్ ఆల్కహాల్ యూనిట్స్ కాన్సిల్ చేయడం జరిగింది. ఇంకా కొన్నిటికి నోటీసులు కూడ జారీచేయడం జరిగింది. ఐరన్‌కు సంబంధించిన పరిశ్రమలు, 900 పరిశ్రమల వరకు బోగస్ యూనిట్స్ కాన్సిల్ చేయడం జరిగింది తగిన చర్యలు తీసుకోవడంలేద నేదానికి ఆధారం లేదు. తగిన చర్యలు తీసుకుంటున్నాము. బోగస్ పర్మిట్స్ యిచ్చిన వారు ఎవరైతే ఉన్నారో ఎవరెవరైతే కారకులో వారిపై కఠినచర్య తీసుకోవాలని నేను డైరక్టర్‌గారిని సెక్రటరిని యిద్దరిని పిలిచి యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి ఆ విషయంలో కూడ చర్యలు తీసుకుంటున్నాము. డిపార్ట్‌మెంట్ కూడ ఈ వాతావరణానికి అనుకూలంగా చేస్తున్నది. ఇంతకుముందు పరిశ్రమలు పెట్టదలచినవారు ఈ ఉద్యోగస్థుల దగ్గరకు పోయి నానా అవస్థలు పడవలసిన అవసరం ఉండినది చాల కష్టాలు పడుతూ వచ్చినారు. ఇప్పుడు ఈ రిజిస్ట్రేషన్‌కుగాను ప్రతిజిల్లాలో కలెక్టరుగారి అధ్వర్యాన దానికి సంబంధించిన అథారిటీస్‌తో కమిటి వేశాము. ఎలక్ట్రిసిటి బోర్డ్, ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, మునిసిపాలిటీలు, పబ్లిక్ హెల్త్ ఈ రిప్రజంటేటివ్స్‌తో ప్రతి జిల్లాలో ఒక కమిటి ఏర్పాటు చేశాము. ఈ స్మాల్ స్కేల్ పరిశ్రమలకు సంబంధించిన దరఖాస్తులన్నీ ఒక నెలలోపల ఆ కమిటి పరిష్కారం చేయవలసిందని కూడ ఏర్పాటు చేశాము. ఆ కమిటికూడ కొన్ని అధికారాలు యివ్వడం జరిగింది. ఇప్పుడు పరిశ్రమలు పెట్టదలచుకొన్నవారు ఈ 5, 6 ఆఫీసులకు పోవలసిన అవసరం లేదు. దానివల్ల ఖర్చులుకూడ ఎక్కువ అవుతాయి, ఆ ఖర్చులు లేకుండా చేసేటందుకు గాను త్వరగా ఆలస్యంలేకుండా చేసేటందుకు ఈ కమిటీలు వేశాము. స్టేట్ లెవెల్‌లో కూడ మీడియమ్ యిండస్ట్రిస్, మేజర్ యిండస్ట్రిస్‌కు సంబంధించినంతవరకు ఒక ప్రాజెక్ట్ క్లియరెన్స్ కమిటి అని కూడ త్వరలో ఏర్పాటు చేస్తున్నాము. మీడియమ్ పరిశ్రమలు, మేజర్ పరిశ్రమలు పెట్టే వారు ఆ కమిటి అన్ని రకాల సహాయం చేస్తుంది. బ్యాంకుల వారి సహాయం, పవర్, పబ్లిక్ హెల్త్ వీటికి కూడ క్లియరెన్స్ త్వరగా వచ్చేటందుకు ఈ కమిటి కృషి చేస్తుంది. స్టేట్ లెవెల్‌లో ఈ రకంగా మా డిపార్ట్‌మెంట్‌లో కూడ తగిన చర్య తీసుకోబడింది. అన్ని రకాల అనుకూల పరిస్థితులు ఉన్నాయి. డబ్బు కూడ ఏదో రకంగా సమకూర్చుకోగలరు అనే ఆశ యున్నది. ముఖ్యమంత్రిగారు పట్టుదలతో ఉన్నారు. కాబట్టి ఈ విషయంలో గౌరవ సభ్యులు ఎలాటి అనుమాన పడవలసిన పని లేదు. చాల నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. వాటన్నిటిని గురించి చెప్పేదానికి వ్యవధి లేదు. అవన్నీ సమగ్రంగా పరిశీలించి తగిన చర్య తీసుకోబడుతుంది. కొన్ని ముఖ్యమైన విషయాలు మాత్రం చెపుతాను.

స్టీల్ ప్లాంట్‌కు సంబంధించినంతవరకు రాష్ట్రప్రభుత్వం చేయవలసినదంతా చేసినది. వారు ముందు 5 కోట్లు డబ్బు యిస్తామన్నారు. రెండుకోట్ల రూపాయలే కేటాయించినారు. ఇంతవరకు సుమారు రు. 150 లక్షల రూపాయలకు పైగా మనకు రిలీజ్ చేసినారు. రూ. 49 లక్షలు కూడ రిలీజ్ చేసినారని విన్నాము. ఇంకా ఆర్డర్స్ కమ్యూనికేట్ కాలేదు. ఇంతవరకు యిచ్చిన

డబ్బంతా లాండ్ ఎక్విజిషన్‌కు ఖర్చు పెట్టేశాము. ఈ అయిదారు నెలలుగా లాండ్ ఎక్విజిషన్ చురుకుగా సాగిపోయింది. యూనిట్స్ శాంక్షన్ చేసినాము. వారు యిచ్చిన డబ్బు పైసా కూడ మిగులకుండా లాండ్ ఎక్విజిషన్ యిచ్చి వేయడం జరిగింది. ఈ ప్లాంటుకు 5,700 ఎకరాలు కావాలి. 4,300 ఎకరాల దాకా ఎక్వయిర్ చేయడం జరిగింది, 4,300 ఎకరాలకు కంపెన్‌సేషన్ యివ్వడం జరిగింది. దానికి సంబంధించిన రిహాబిలిటేషన్ స్కీమ్‌కు రు. 50 లక్షలు అవుతుంది. వారే దానిని భరించవలెనని కోరినాము. అడ్‌హాక్ గ్రాంట్ ఫామిలికి రు. 500 వంతున యిస్తామంటున్నారు. ఇది చాలదు. రు. 1000లు ఇవ్వాలి అంటున్నాము. హౌస్ సైట్స్ ఫ్రీగా యివ్వాలని ఆలోచిస్తున్నాము. గోదావరి డైవర్షన్ స్కీమ్‌కూడ త్వరగా కేంద్రప్రభుత్వం అమోదించి దానికి తగిన రుణ సహాయం చేయవలసిందిగా మేము కోరుతున్నాము. ఇటీవల కేంద్ర ప్రభుత్వంనుంచి సెక్రటరి మొదలగు అధికారులు వచ్చినారు. మేమంతా చర్చలు జరిపినాము. చర్చలన్నీ బాగానే ఉన్నాయి. ఇంతవరకు డబ్బు మాత్రం మేము కోరినంత రాలేదు, మన ముఖ్యమంత్రిగారు పట్టుదలతో డబ్బు సాధించేటందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వమే ఈ విషయంలో ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంత శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇటీవల పరిశ్రమల అధ్వర్యాన స్టీల్ ఫాక్టరీకి సంబంధించి హైలెవెల్ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది, కాకినాడ ఫర్టిలైజర్స్ ప్లాంట్‌కూడా సావాలెస్ వారికి యివ్వడజరిగింది. వారు త్వరగానే చర్యలు తీసుకొనే అవకాశాలు ఉన్నాయి. స్టీల్ ప్లాంట్ మాదిరిగా కాకుండా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి, లాండ్ ఎక్విజిషన్ జరగడం ప్రారంభం అయింది. వాటర్ సప్లయి స్కీమ్‌కుకూడ తగిన చర్యలు మన ప్రభుత్వం తీసుకుంటుంది. పోర్టు డెవలప్‌మెంట్ విషయంలో కూడ కేంద్రప్రభుత్వాన్ని చాల ఒత్తిడి తెస్తున్నాము. అక్కడ పోర్టు డెవలప్‌మెంటు కావాలని. వారు విశాఖపట్టణంలో ఆ ఎక్స్‌పోర్ట్ కెపాసిటి అంతా యుటిలైజ్ కావడం లేదు. అది ఎందుకు ఉపయోగించరు అనే ఆలోచనలో ఉన్నారు. ఉన్నాకూడ మేము వదలలేదు. కాకినాడు పోర్ట్ డెవలప్‌మెంటు కావాలని కోరుతున్నాము. రు. 27 కోట్లు అంచనా వేశాము. కనీసం రు. 13 కోట్లు అయినా యిస్తే మేము సరిచేసుకోవచ్చునని వారికి చెప్పడం జరిగింది. కాబట్టి యిది త్వరగానే వస్తుంది. దీనికి ఎలాటి అనుమానంలేదు. ఆగ్రో బేస్‌డ్ యిండస్ట్రీస్ గురించి పలువురు సభ్యులు సూచనలు చేశారు. మేము దానికి ప్రాధాన్యత యిస్తున్నాము. షుగర్ ఫాక్టరీస్ ఎన్నో సిఫార్సు చేసినాము కేంద్ర ప్రభుత్వానికి. ఇప్పుడు 8 కో ఆపరేటివ్ షుగర్ ఫాక్టరీస్ ఉన్నాయి. ఇంకా 4 కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరీస్ 5 వ ప్లాన్‌లో వస్తున్నాయి. ఇంకా ప్రైవేట్ సెక్టార్‌లో రికమెండ్ చేస్తున్నాము. గోవర్ధన రెడ్డిగారు నల్లగొండలో పెద్ద ప్రాజెక్టు లేదు అన్నారు. కాస్టర్ సీడ్, కాటన్ సీడ్స్ ఆయిల్ ఈ రెండు వస్తున్నాయి. రెండు కోట్ల రూపాయల ప్రాజెక్టు. కాటన్ కాంప్లెక్సు, బ్రిటిష్ ఆక్సిజన్ కంపెనీ వారు అప్లయి చేసినారు. త్వరగా లెటర్ అఫ్ యింటెంట్ వస్తున్నది. అది కూడ నల్లగొండలో త్వరగా ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి.''

1.40 p. m. తరువాత కొయెర్ ఇండస్ట్రీ గురించి కూడ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

ఇంక, పేపరు గురించి కొంత చెప్పవలసివుంది. ఇప్పుడు మనకు రెండు వున్నాయి, సిర్పూర్ అండ్ రాజమండ్రి. దురదృష్టవశాత్తూ వారితో ఏర్పాటు చేసుకున్న ఎగ్రిమెంట్సులో, మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు, సప్లయ్‌కు సంబంధించినంతవరకు క్లాజు ఏదీ లేదు. ఇటీవలనే వారు ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాం సందర్భంగా వచ్చినప్పుడు-మీకు అది కావాలంటే, మా రాష్ట్రం రిక్వయిర్ మెంటు మీట్ అయితే తప్ప మీకు యీ సహాయం లభించదు అని నేనుస్పష్టంగా చెప్పాను. ఇంకా కొద్దిగా, ఇంతకంటే ఎక్కువ కఠినమైన చర్యలు తీసుకున్నాము. ఇవి ఇక్కడ ఇప్పుడు చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. కాబట్టి, మన రాష్ట్రానికి కావలసిన పేపర్ సప్లయ్ గురించి ప్రభుత్వం చాల కఠినమైన చర్యలు తీసుకుంటున్నది. తప్పకుండ మనకు కావలసిన పేపర్ సప్లయ్....

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్:— పిల్లలు పుస్తకాలు లేక బాధపడు తున్నారు.

శ్రీ పి. బసిరెడ్డి:—డైరెక్టరుగారు, సెక్రటరీగారిని పిలిపించి నేను కూడ హెచ్చరిక చేశాను. వారు, కొంత భయపడినారని కూడా చెప్పవచ్చు. కాబట్టి, ఆ కోరిక నెరవేరుతుందని, దానిలో ఎలాంటి అనుమానానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను.

ఇంక, కొన్ని మిని పేపర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడానికి కూడ మన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. నేను మనవిజేశాను— నలుగురు టెక్నొక్రాట్స్ రాజమండ్రిలో, సుమారు 80 లక్షల రూ. లతో మిని పేపర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. దానికి వెదురుబొంగు కావలసిన పని లేదు. ఏదో గడ్డి ఆధారంతో పేపర్ తయారు జేస్తారు. ఇదే విధంగా, వివిధ ప్రాంతాలలో యీ మిని పేపర్ ప్లాంట్స్ పెట్టడానికి ప్రభుత్వం తగిన కృషి చేస్తున్నది. అలాగే మిని స్టీల్ ప్లాంట్స్ విషయం కూడా వున్నది. మేము రికమెండ్ చేయడం జరిగింది. ఈ విధంగా, అగ్రో-బేస్డ్-ఇండస్ట్రీస్ కూడా కొన్ని అప్లికేషన్స్ మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సిఫార్సు చేశాము. అలాగే ఫారెస్ట్-బేస్డ్ కర్నూలులో వస్తుంది. భద్రాచలంలో న్యూస్ ప్రింట్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రపోజల్ వుంది. అది కేంద్ర ప్రభుత్వం చేస్తుందనుకుంటే జరగలేదు. కడకు మన ప్రభుత్వమే ఆ పని నెరవేర్చవలసి వుంటుంది. అది కూడా సత్వరమే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ యం. ఓంకార్:— నిజాంసుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి, నీఫా కన్ఫెక్షనరి యూనిట్ పబ్లిక్ రంగంలోకి తీసుకోవడం గురించి....

శ్రీ పి. బసిరెడ్డి:—పబ్లిక్ సెక్టార్ మేనేజిమెంటుసరిగా లేదని విమర్శచేయడం జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఆ విమర్శ సరికాదని నేను హృదయ పూర్వకంగా మనవిజేస్తున్నాను. మనవన్నీ లాభం పొందుతున్నవి. నిజాంషుగర్ ఫ్యాక్టరీ కూడ యీ మూడేళ్ళూ లాభం సంపాదించింది. యీ సంవత్సరం For reasons beyond their control, they had to incur a loss of about Rs. 160 lakhs or Rs. 170 lakhs.

శ్రీ యం. ఓంకార్ :—ఈ కన్ఫెక్షనరీ యూనిట్...

Sri P. Basi Reddy :—It is not being sold to anybody.

శ్రీ యం. ఓంకార్ :—అది హోమియే గదా ?

శ్రీ పి. బసిరెడ్డి :— ఓ యస్. It is not being sold to anybody.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మంత్రిగారిని బాధపెట్టదలచుకోలేదు. కొన్ని కొన్ని విషయాలు వారు రిప్లయ్‌లో చెప్పకపోయినా యిన్‌రైటింగ్ యివ్వ వచ్చును. ముఖ్యమైన విషయమేమంటే యీ ఫైవ్ లాక్ ఎంప్లాయ్‌మెంటు స్కీము సెంట్రల్ గవర్నమెంటు విత్‌డ్రా చేసుకున్నట్లుగా తెలుస్తున్నది. వారు బడ్జెటులో కూడా ఏమీ డబ్బు కేటాయించలేదు....

శ్రీ పి. బసిరెడ్డి :—సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు గురించి మేము అన్నిటికంటే ఎక్కువ ప్రయారిటీ యిస్తున్నాము. ఈ హాఫ్ మిలియన్ జాబ్స్ విషయం కేంద్రప్రభుత్వం వదిలేసిందని ఈశ్వరీబాయి గారన్నారు. కాని, అది మరొక పేరుతో కంటిన్యూ చేస్తున్నారు. మన స్టేట్‌కు 1.4 క్రోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. హాఫ్ మిలియన్ జాబ్స్ స్కీము విషయంలో అన్నిరాష్ట్రాలకూ ఏవిధంగా జరిగిందో మన రాష్ట్రానికి కూడా అదేవిధంగా జరిగింది.

Mr. Speaker:—I will now put the cut motions to vote.

DEMAND NO. XLI—INDUSTRIES—4,35,86,000.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs 100

రాష్ట్రంలోనున్న సిమెంటు కొరత దృష్ట్యా నూతనంగా సిమెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పుటకు తగు చర్యలు తీసుకోనందులకు, ప్రస్తుతమున్న సిమెంటు ఫ్యాక్టరీలలో కొన్ని వాటి శక్తికి తగిన ఉత్పత్తికి చేరకపోయినప్పటికి తగు చర్యలు తీసుకోనందులకు.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

విశాఖపట్టణం పరిసరములలో నూతనంగా స్థాపించుచున్న పరిశ్రమలకు అవసరమైన స్థలాలను రైతులవద్దనుండి సేకరించిన ఫలితంగా భూములు కోల్పోయి నిరుద్యోగులైన రైతాంగానికి ఆయా పరిశ్రమల్లో ఉద్యోగాలిచ్చు సందర్భంలో ప్రాధాన్యం యివ్వనందుకు, లేదా యితర జీవనోపాధి సౌకర్యాలు కల్పించనందులకు.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

పొగాకు ఉత్పత్తికి పొగాకు పరిశ్రమకు కేంద్రమైన గుంటూరులో సిగరెట్ ఫ్యాక్టరీ [illegible] ప్రభుత్వం [illegible]నందులకు;

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

ఖాదీ బోర్డువంటి శుద్ధ దండుగ సంస్థలను రద్దుచేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా తగుచర్యలు తీసుకోనందులకు, దుర్వినియోగం జరిగినట్లు రుజువుకాబడిన వారిపై తగు చర్యలు తీసుకొనుట కాని నష్టాన్ని వారినుండి రాబట్టుటకు ఎన్నో సంవత్సరాలు గడిచినా తగు చర్యలు తీసుకోనందులకు.

The cut motions were nagatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

మంది ముందుకు వస్తున్నప్పటికి, వారికి సకాలంలో చిన్న తరహా పరిశ్రమలను స్థాపించుటకు అనేక లైసెన్సులు మంజూరు చేయుటకు, అవసరమైన విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు, ప్రభుత్వ నిధులనుండి, బ్యాంకులనుండి రుణ సౌకర్యములు కల్గించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.

Sri M. Nagi Reddy pressed for a division and the House then divided.

Ayes, 16; Noes 49.

Neutrals:—Nil.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

రాష్ట్రంలోని ప్రయివేటు పంచదార ఫ్యాక్టరీలన్నింటిని జాతీయం చేయనందులకు రాష్ట్రంలో పంచదార కొరత దృష్ట్యా నూతనంగా మరిన్ని పంచదార ఫ్యాక్టరీలు త్వరితగతిని నిర్మాణానికి పూనుకోనందులకు, చెరకు ఉత్పత్తిదార్లకు గిట్టుబాటు రేటు నిర్ణయించి అమలు పర్చేందుకు, ప్రవేటు పంచదార ఫ్యాక్టరీల యజమానులు సాగిస్తున్న బ్లాకు మార్కెటును అరికట్టుటకు పూనుకోనందులకు గుంటూరు జిల్లా గురజాలలో పంచదార ఫ్యాక్టరీ నిర్మాణానికి షేరు ధనం వసూలు అయినప్పటికి యింతవరకు నిర్మాణం ప్రారంభించనందులకు.

The cut motion was negatived.

Mr. Speaker :— The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

ప్రభుత్వ అధీనంలోనున్న పరిశ్రమలను సమర్థవంతంగా నడిపించుటకు పూనుకోనందులకు, పారిశ్రామికంగా వెనుకబడివున్న మన రాష్ట్రంలో నూతన పరిశ్రమలను స్థాపించుటద్వారా పారిశ్రామిక అభివృద్ధికి పూనుకోనందులకు.

The cut motion was negatived.

Mr. Speaker:— The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

పారిశ్రామికంగా వెనుకబడిన దేవరకొండ తాలూకాలో క్యాప్టర్ ప్లాంటు నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

To protest against the policies of the Government in not developing industries in Industrial Backward areas.

The cut motion was negatived

Mr· Speaker :—The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 6000

For failure to encourage industries in Costal area.

The cut motion was negatived.

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

విశాఖపట్టణంలో స్టీల్ ప్లాంటు కోసం భూములు ఎక్వయిర్ చేసి ఎక్వయిర్ నాటికున్న భూమి ధరను నిర్ణయించకుండా 1966 సంవత్సరం రేటు యిచ్చినందున.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 4,35,86,000 for Industries by Rs. 100

Establishment of Industries.

## DEMAND No. XLII - VILLAGE AND SMALL INDUSTRIES- Rs. 2,00,79,000.

To reduce the allotment of Rs. 2,00,79,000 for Village and Small Industries by Rs. 500

For failure to check misuse of permits of imported commodities.

To reduce the allotment of Rs. 2,00,79,000 for Village and Small Industries by Rs. 100

Working of Small Scale Industrial Development Corporation.

DEMAND NO. XLIII-MINES AND MINERALS - Rs. 1,62,18,000.

To reduce the allotment of Rs. 1,62,18,000 for Mines and Minerals by Rs. 100

To discuss the working of the Mines and Minerals Directorate, in the light of large scale Corruption of its present Director.

To reduce the allotment of 1,62,18,000 for Mines and Minerals by Rs. 100

Working of Mining Corporation.

The cut motion were negatived.

Mr. Speaker :—The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1,62,18,000 under Demand No.XLIII— Mines and Minerals".

"That the Government be granted a sum not exceeding Rs. 4,35,86,000 under demand No.XLI — Industries".

and

"That the Government be granted a sum not exceeding Rs. 2,00,79,000 -- under demand No.XLII — Village and Small Industries."

The Motions were adopted, and the demand granted.

In the Agenda for tomorrow you got it as 8-30 A.M. but instead we will be meeting on Monday at 9-30 A.M.

The House now stands adjourned till at 9-30 A.M. on monday.

1-48 p. m. The House then adjourned to meet against at 9-30 A.M. on Monday, the 22nd July 1974.